# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 45 | శనివారం 15-02-2025 | పేజీలు : 12 | వెల-6




# కుళ్లిన ప్రేగులు,
# కోళ్ల కాళ్ళు ఎక్కడికి పయనం



2లో



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 14 . పల్లె వెలుగు**

నంద్యాల జిల్లాల్లో రాక్షస చేపలు క్యాట్ ఫిష్ చేపల పెంపకం జోరుగా సాగుతోంది.ప్రభుత్వం నిషేధించిన కొందరు అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ చేపల్ చెరువు పై కన్నెత్తి చూసిన పాపాన పోలేదు.క్యాట్ ఫిష్ పెంపకం ను సుప్రీం కోర్టు నిషేదం విధించిన సంగతి తెలిసిందే.మనుషులు తినడానికి జల పుష్పాలు అంటూ నదుల్లో,చెరువుల్లో ,రిజర్వాయర్ లలో ఉండే చేపలను ఇష్టంగా తింటారు.చికెన్,మటన్ ధరలు పెరిగిపోవడంతో మాంసాహారులు తక్కువ ధరకు లభిస్తాయని చేపలను కొనుగోలు చేస్తున్నారు.ప్రజలు చేపలను ఎక్కువగా తింటున్నారని కొందరు తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు అర్జించాలని ప్రభుత్వం నిషేధించిన క్యాట్ ఫిష్ పెంపకాన్ని బహిరంగంగా విక్రయిస్తున్నారు.మనుషులు కొన్ని చేపలనే ఇష్టంగా తింటారు.చేపల్లో ఎన్నో రకాల చేపలు ఉన్న తక్కువ ధరకు దొరికే చేపలు కొనుగోలు చేయడం అలవాటైంది.తక్కువ ధరకు దొరుకుతున్నాయని రాక్షస చేపలైన క్యాట్ ఫిష్ చేపలను తిని అనారోగ్యాల పాలవుతున్నారు.క్యాట్ ఫిష్ చేపలు నల్లగా,భీతి గొలిపే విధంగా ఉంటాయి.క్యాట్ ఫిష్ చేపలు తింటే ప్రాణాలకే ప్రమాదం.పెద్ద తల,నోరు పెద్దగా ఉండి పెద్ద సైజ్ లో కనిపించే ఈ చేపలను క్యాట్ ఫిష్ అని కొందరు ఫంగస్ చేపలు అని పిలుస్తారు.క్యాట్ ఫిష్ చెరువుల్లో ప్రమాదవశాత్తు మనుషులు పడితే క్షణాల్లో తినివేసే రాక్షస చేపలు అంటున్నారు.

**-రాణి,మహారాణి టూ గడిగరేవుల.**

**-వందల కేజీల కోళ్ల వ్యర్థాల కేరాఫ్ అడ్రస్ గడిగరేవుల చేపల చెరువుకా**

**-ప్రజలు తినే చేపల పెంపకమా....**

**క్యాట్ ఫిష్ పెంపకమా**

**1నంద్యాల రైల్వే స్టేషన్ నుంచి కలకత్తా బెంగుళూరుకు తరలింపు**

**-ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం అదే క్యాట్ ఫిష్ జోరుగా వ్యాపారం.**


**-మత్య శాఖ,కాలుష్య నివారణ ,భూగర్భ,జల వనరులు,రెవెన్యూ,పోలీస్ శాఖ చోద్యం చూస్తున్నారా?**

**-రాక్షస చేపల చెరువుపై తనిఖీలు నిల్.**

**-టన్నుల కొద్దీ రవాణా మామూళ్ల మత్తులో అధికారులు**

**-చేపల చెరువుల పై అధికారులు దాడులు ఎందుకు చేయలేకపోతున్నారు?**

## -టన్నుల కొద్దీ రవాణా






## మామూళ్ల మత్తులో అధికారులు

### తిరుపతి కేంద్రంగా
# కొత్తగా రాయలసీమ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలి

2లో

**-నంద్యాల జిల్లా రైల్వే సమస్యలు పరిష్కరించండి**

**-కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష?వ్ కు వినతి పత్రం అందించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 14 .పల్లె వెలుగు

విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు కానున్న కొత్త రైల్వే జోన్ లో రాయలసీమ రైల్వే ప్రాంతాలు బైఫర్ గేషన్ చేసి , తిరుపతి కేంద్రంగా కొత్తగా రాయలసీమ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని, నంద్యాల జిల్లా లోని రైల్వే సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష?వ్ ను ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కలిసి వినతి పత్రం అందించారు.




## తెలంగాణ ఆర్టీసీకి ప్రకటనల పేరుతో రూ.21 కోట్లకు పైగా టోకరా

**ప్రకటనల ప్రదర్శనకు**
**టీజీఎస్ఆర్టీసీతో 'గో రూరల్ ఇండియా' సంస్థ ఒప్పందం**
**డబ్బులు సొంత ఖాతాల్లోకి మళ్లించినట్లు గుర్తించిన ఈడీ**
**రూ.6.47 కోట్ల స్థిరాస్తులను జప్తు చేసిన ఈడీ**

2లో



# తప్పుచేస్తే ఎదురు దాడి !




గత ఐదేళ్లూ జంగిల్‌రాజ్ నడిచింది. గంజా యి, డ్రగ్స్, దోపిడీలు, భూదందాలు యథేచ్ఛగా సాగాయి. ఆ కారణంగా రాష్ట్రం ఎంత వెనుకబడిందో మనందరికీ తెలుసు. ఇకపై అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉంది.

వివరాలు 2లో

**వైసీపీ నేర మనస్తత్వానికి నిదర్శనం**
**రాజకీయాల ముసుగులో నేరగాళ్లు ప్రాణాలు తీయడానికి వెనుకాడరు**
**ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం**
**రాష్ట్రాభివృద్ధికీ విఘాతం కలిగిస్తుంది ఆటవిక పాలన పునరావృతం కారాదు**
**తప్పు చేస్తే చట్టం కఠినంగా వ్యవహరిస్తుందనే సంకేతాలు పంపాలి లేదంటే మరింత బరితెగిస్తారు**
**టీడీపీ నేతలతో సీఎం చంద్రబాబు**

## తిరుపరకుండ్రం మురుగన్, మధుర మీనాక్షి సేవలో పవన్ కల్యాణ్..



**దక్షిణ భారతదేశ ఆలయాలను సందర్శిస్తున్న పవన్**
**నేడు మధురైన సమీపంలోని తిరుపరకుండ్రం క్షేత్ర సందర్శన**
**ఆలయంలో జనసేనాని ప్రత్యేక పూజలు**
**మధుర మీనాక్షి అమ్మవారికి**
**సారె, చీర సమర్పణ**

-మిగతా2లో

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దక్షిణ భారతదేశ దేవాలయాల పర్యటనలో భాగంగా షష్ట షణ్ముఖ క్షేత్రాల సందర్శనకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఇవాళ సాయంత్రం మధురై సమీపంలోని తిరుపరంకుండ్రం శ్రీ మురుగన్ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు పవన్ కళ్యాణ్ కు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి స్వామివారి దర్శనానికి తీసుకువెళ్లారు. ఆలయంలో పవన్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు స్వామివారి విశిష్టతను ఆయనకు వివరించారు. ఈ సందరరేగా శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి మొకరిల్లి పవన్ కళ్యాణ్ మొక్కులు చెల్లించుకున్నారు.

# కుళ్లిన ప్రేగులు, కోళ్ల కాళ్ళు ఎక్కడికి పయనం

పొరపాటున ఈ క్యాట్ ఫిష్ చేపలకు చేతి వ్రేళ్ళు కొరికి పడేస్తాయి.నంద్యాల రైల్వే స్టేషన్ నుంచి బెంగళూర్,కలకత్తా ప్రాంతాలకు భారీగా రవాణా జరుగుతున్న మాములు చేపలా,క్యాట్ ఫిష్ చేపలా అని అధికారులు తనిఖీలు చేస్తే ఒట్టు. చేపల చెరువుల యజమానులు లక్షలు సంపాదిస్తూ వివిధ శాఖల అధికారులతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకోవడంతో తనిఖీలు నిల్. చేపల చెరువు యజమానికి కొందరు రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో యదేచ్ఛగా రవాణా సాగిస్తున్నారు.వివరాల్లోకి వెళితే నంద్యాల జిల్లా పరిధిలో నీ గడిగరేవుల గ్రామంలో కొన్నేళ్ల క్రితం గోరుకల్లు రిజర్వాయర్ నిర్మాణానికి మట్టి అవసరం పడింది.కొందరు రైతులు అప్పట్లో తమ పొలాల్లో మట్టిని గోరుకల్లు రిజర్వాయర్ కు ఇచ్చారు.భారీగా మట్టి తీయడంతో పెద్ద,పెద్ద గుంతలు ఏర్పడ్డాయి.కుందూ సమీపంలో ఉండడంతో భీమవరం కు చెందిన ఒక చేపల చెరువు యజమానికి తెలిసింది.కుందూ పక్కన ఉండడం,చేపలు పెంచేదానికి నీటి వసతి ఉందని గ్రహించాడు.గ్రంలోని ఆ భూముల రైతులతో మాట్లాడుకొని చేపల చెరువులు పెట్టేందుకు అంగీకారం తీసుకున్నారు.ఖాళీ గంటలకు పెద్ద మొత్తంలో డబ్బులు వస్తుండడంతో చేపల చెరువు ఉంటే పలువురికి ఉపాధి అవకాశాలు వస్తాయని రైతులు ఒప్పుకున్నారు.భీమవరం కు చెందిన వ్యాపారి మొదట్లో ఒకరుగా వచ్చి తోటి వ్యాపారులను అక్కడినుంచి తెప్పించి పలు చెరువుల్లో చేపల పెంపకం చేపట్టారు.మనుషులు తినే మాములు చేపలు పెంచి వ్యాపారం చేస్తున్నారని మొదట్లో గ్రామ ప్రజలు అనుకున్నారు.ప్రతినిత్యం నంద్యాల నుంచి కుళ్లిన ప్రేగులు,కోళ్ల వ్యర్థాల,చెడిపోయిన మాంసం వ్యర్థాలు ఆటోల్లో భారీగా వస్తుండడంతో గ్రామ ప్రజలు ఎక్కడికి పోతున్నాయి అని వాకబు చేశారు. చేపల చెరువుకు వెళుతున్నాయని గ్రహించారు.నిత్యం నంద్యాల నుంచి చికెన్ సెంటర్ దుకాణాల్లో కొందరు తక్కువ ధరకు వ్యర్థాలను కిలో ఐదు,ఎనిమిది రూపాయలకు కొనుగోలు చేసి గడిగరేవుల చేపల చెరువు కు తరలిస్తున్నట్లు సమాచారం.వ్యాపారం అధికం కావడంతో కుళ్లిన వ్యర్థాల వ్యాపారుల మధ్య పోటీ పెరిగింది.దీంతో నంద్యాలలో ఈ వ్యాపారాలు చేసే వారి మధ్య ఇటీవల పంచాయితీలు జరిగి ఏరియాలు పంచుకొని చికెన్ దుకాణాల యజమానులకు అడ్వాన్సులు సైతం ఇచ్చినట్టు తెలుస్తోంది.నంద్యాల నుంచి రోజు నూరు నుంచి రెండు వందల కేజీల వ్యర్థాలు వెళుతున్నట్టు సమాచారం .ప్రాణాంతకమైన ఈ పదార్థాలు ప్రాణాలకే ప్రమాదం.రోడ్డు వెంట దుర్గంధం వెదజల్లుతూ ,ప్రేగులు,కోళ్ల కాళ్ళు,విషపదార్థాలు ఉన్న ఈ వ్యర్థాలు చేపలకు మంచి ఆహారం.మాములు చేపలు ఇలాంటివి తినవని కేవలం క్యాట్ ఫిష్ చేపలు మాత్రమే తింటాయి అని తెలుస్తోంది. చేపల చెరువులో క్యాట్ ఫిష్ పెంచడం వల్ల పర్యావరణానికి హాని,భూగర్భజలాలు కలుషితం కావడం, అంటు రోగాలు,చర్మ వ్యాధులు,క్యాన్సర్ వచ్చే ప్రమాదం అధికంగా ఉంది.రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో క్యాట్ ఫిష్ తినడం వల్ల ఎందరో క్యాన్సర్ భారిన పడటాన్ని గుర్తించి సుప్రీం కోర్టు నిషేదం విధించింది.కుళ్లిన వ్యర్థాలు,కోళ్ల కాళ్ళు,కుళ్లిన కళేబరాలు చేపలకు వేయడం వల్ల తక్కువ సమయంలో చేపలు పెద్దగా కావడంతో యజమానులకు లక్షల వర్షం కురుస్తుంది. చేపల చెరువులకు సాధారణంగా నీళ్ళు అవసరం.ఒక్కరూపాయి ఖర్చు లేకుండా,ప్రభుత్వ అనుమతులు లేకుండా కుందూ లో ప్రవహించే నీటిని మోటార్లు పెట్టి చెరువులు నింపుకుంటున్నా అధికారులకు కనిపించదు. చేపల చెరువుల్లో నీటిని కొద్ది రోజులకు మార్చాల్సి ఉంది.కానీ కుళ్లిన,వాసన వస్తున్న ఆ నీటిని తిరిగి కుందూ లోనే కలుపుతున్నట్టు సమాచారం. చేపల చెరువు ఏర్పాటు వల్ల సమీపంలోని భూగర్భజలాల పరిస్థి తలుచుకుంటేనే ఒళ్ళు జలదరిస్తుంది.ప్రాణాలకే ప్రమాదం అయిన దుర్గంధం తో వాతావరణ కాలుష్యం,భూగర్భజలాలు,పర్యావరణ కాలుష్యము, అంటు రోగాలు ప్రబిలే అవకాశం కనిపిస్తుంది. చేపలు ఈ వ్యర్థాలు తింటూ ఒంటి నిండా రోగాలతో పెరుగుతాయి.వీటిని ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న చెక్ పోస్టులు ఉంటే అక్కడి సిబ్బందిని మ్యానేజ్ చేస్తున్నట్టు సమాచారం.నిత్యం ప్రాణాలు హరించే క్యాట్ ఫిష్,రాక్షస చేపలు తరలి వెళుతున్నా పర్యావరణ,భూగర్భ మత్య శాఖ,రెవెన్యూ,పోలీస్ శాఖ తనిఖీలు చేయక పోవడం విశేషం.మరో వైపు విద్యుత్ శాఖ వారు కమర్షియల్ కనెక్షన్ ఇచ్చారో,రైతుల పేర్లు పెట్టి విద్యుత్ కనెక్షన్ తీసుకున్నారో అధికారులే చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నంద్యాల ప్రాంతంలో మరో చోట సైతం క్యాట్ ఫిష్ పెంపకం సాగిస్తున్నట్లు సమాచారం.ప్రజల ప్రాణాలు ముఖ్యమా... కొందరు వ్యాపారులు ఇచ్చే కాసులు ముఖ్యమో అధికారులు తేల్చుకోవాలి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## తిరుపతి కేంద్రంగా

# కొత్తగా రాయలసీమ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలి

ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం కావున ప్రాంతీయ అసమానతలు రాబోయే కాలంలో జరిగే అవకాశం వుందని, ముందుగా అన్యాయం, నష్టం జరిగే అవకాశం రాయలసీమ వాసులకు వుందని కావున రాయలసీమ ప్రాంతం పరిది లో వున్న రైల్వే స్టేషన్ లు రాయలసీమలో హెడ్ క్వార్టర్ పరిదిలో వుండవలసిన అవసరం ఎంతైనా వుందని, తిరుపతి కేంద్రంగా కొత్తగా రాయలసీమ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు. 1)కర్నూలు రైల్వే స్టేషన్ రాయలసీమ లోని ప్రాంతం,

ఇక్కడ వున్న రైల్వే స్టేషన్ తెలంగాణ రాష్ట్రం హైదరబాద్ డివిజన్ పరిదిలో వుందని,ఈ కర్నూలు రైల్వే స్టేషన్ ను గుంతకల్లు డివిజన్లో కలపాలని,

2)నంద్యాల రైల్వే స్టేషన్ రాయలసీమలోని ఒక ముఖ్య ప్రాంతమని, నంద్యాల రైల్వే స్టేషన్ కోస్తాంధ్ర గుంటూరు డివిజన్ పరిదిలో వుందని , ఈ నంద్యాల రైల్వే స్టేషన్ ను గుంతకల్లు డివిజన్ లో కలపాలని, 3) తిరుపతి, కడప రైల్వే స్టేషన్లు గుంతకల్లు డివిజన్ లో ఉన్నాయని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర రైల్వే శాఖ మంత్రికి వివరించి ఈ మూడు రైల్వే స్టేషన్ లను కలిపి కొత్త డివిజన్ తిరుపతి కేంద్రంగా రాయలసీమ రైల్వే డివిజన్ ఏర్పాటు చేసి కొత్తగా ఏర్పాటు కాబోయే విశాఖపట్నం రైల్వే జోన్ లో కలిపి రాయలసీమ ప్రాంత వాసుల న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని కోరారు. అలాగే విశాఖపట్నం – తిరుపతి ఎక్స్ ప్రెస్ ట్రైన్ ను నంద్యాల వరకు పొడిగించాలని, (ట్రైన్ నెంబరు 17477/17488) ప్రస్తుత రూట్:విశాఖపట్టణం – విజయవాడ – తిరుపతి – కడప వరకు నడుస్తున్న ఈ రైలును గుంతకల్లు వరకు నడిపేందుకు ఇటీవల రైల్వే అధికారులు ప్రతిపాధనలు చేశారని, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, కడప, నంద్యాల మీదుగా ఈ రైలు గుంతకల్లు వరకు నడపాలని, దీంతో నంద్యాల నుంచి తిరుపతి కి కనెక్టివిటీ పెరిగి రైలు ప్రయాణికులకు మేలు జరుగుతుందని కేంద్ర మంత్రి కి ఎంపీ శబరి వివరించారు.అలాగే నంద్యాల జిల్లా బేతంచెర్ల రైల్వే స్టేషన్ లో కరోనా కు ముందు అమరావతి 17225/17226, ప్రశాంతి 18463/18464, కొండవీడు 17211/17212 రైళ్లకు స్టాఫ్ ఉండేదని, కరోనా తర్వాత బేతంచెర్ల రైల్వే స్టేషన్ లో రైళ్లు ఆగడం లేదని, దీంతో తూర్పు వైపు గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, అన్నవరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, హౌరా వరకు, పరమడ వైపు అనంతపురం, పుట్టపర్తి, హిందూపూర్, గుంతకల్లు, బళ్లారి, హుబ్లీ, బెంగళూరు, ప్రాంతాలకు వెళ్లే రైలు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని, గత నెల మొదటి వారంలో దక్షిణ మధ్య రైల్వే అధికారులు కొత్తగా, ప్రయోగాత్మకంగా 57 రైళ్ల ను 6 నెలల పాటు వేరువేరు ప్రాంతాలలో స్టాఫ్ లు ఇచ్చారని, 17216 ధర్మవరం – మచిలీపట్టణం రైలుకు మార్కాపురం, గిద్దలూరులలో స్టాఫ్ లు ఇచ్చారని, 17216 కొండవీడు ఎక్స్ ప్రెస్ కు కంభం లో స్టాఫ్ ఇచ్చారని ఈ ప్రతిపాధనలో బేతంచెర్ల లేదని ఈ సమస్య పరిష్కరించాలని, నంద్యాల పట్టణం, సమీపంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం అండర్ రైల్వే బ్రిడ్జిలు మంజూరు చేయాలని తదితర రైల్వే సమస్యలపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష?వ్ కు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి పత్రం రూపంలో అందజేశారు. తమ వినతి కి కేంద్ర రైల్వే శాఖ మంత్రి సానుకూలంగా స్పందించడం పట్ల ఆమె ధన్యవాదములు తెలిపారు.

# తెలంగాణ ఆర్టీసీకి ప్రకటనల పేరుతో రూ.21 కోట్లకు పైగా టోకరా

తెలంగాణ ఆర్టీసీకి ప్రకటనల పేరుతో ‘గో రూరల్ ఇండియా’ అనే సంస్థ కోట్లాది రూపాయల మేర టోకరా వేసినట్టు వెల్లడైంది. దీంతో రంగంలోకి దిగిన ఈడీ ‘గో రూరల్ ఇండియా’కు చెందిన రూ. 6.47 కోట్ల విలువైన స్థిరాస్తులను తాత్కాలికంగా జప్తు చేసింది. బస్సులపై ప్రకటనల ప్రదర్శనకు టీజీఎస్ఆర్టీసీతో ‘గో రూరల్ ఇండియా’ ఒప్పందం కుదుర్చుకుంది. కానీ ప్రకటనల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆర్టీసీకి ఇవ్వలేదని ఆరోపణలు ఎదుర్కొంటోంది. ప్రకటనల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆర్టీసీకి ఇవ్వకుండా వివిధ అనుబంధ కంపెనీల ద్వారా వ్యాపారం నిర్వహించినట్లు ఈడీ గుర్తించింది. ప్రకటనల పేరుతో ఎంతోమంది కస్టమర్ల నుండి వచ్చిన డబ్బులను సొంత ఖాతాల్లోకి మళ్లించినట్లుగా ఈడీ విచారణలో వెల్లడైంది. టీజీఎస్ఆర్టీసీకి ఇవ్వాల్సిన రూ. 21.72 కోట్ల బకాయిలను చెల్లించకుండా తమ అనుబంద సంస్థల్లో పెట్టుబడులుగా పెట్టినట్లు ఈడీ తేల్చింది.

# వెంకన్న స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



**మల్కాజ్గిరి పల్లె వెలుగు ఫిబ్రవరి 14:** మల్కాజ్ గిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్వామి వారికి భక్తులు హుండీలోసమర్పించిన కానుకలను ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి కర్క మోహన్ రెడ్డి సమక్షం లో లెక్కించగా 6,22 787(ఆరు లక్షల ఇరవై రెండువేల ఏడు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) 76రోజుల ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి , , ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, కొండ పాక వేణుగోపాలా చార్యులు ,క్లర్క్ సంద్రా సుధాకర్, ఆలయ మాజీ చైర్మన్లు ఉమేష్ సింగ్, రామదాసు సంతోష్ ముదిరాజ్, మాజీ ధర్మ కర్తలు , ,గణేష్(కన్న) రవీందర్, దేవాలయ అభివ ృద్ధి కమిటీ సభ్యులు సానాధి శంకర్ ,హేమంత్ కుమార్ ,శ్రీకాంత్ ఇంజపురం శోభన్ బాబు, భక్తులు, , , రత్న మాణిక్యం, సూర్యకుమారి, రాధ , సుబ్బారావు, బుచ్చిబాబు, , పద్మజ, రామక ృష?, కె వి ఎస్ ప్రసాద్ , గిరిధర్ రావ్ , ప్రతిభ, పద్మ , సువర? రాణి, ఉషారాణి, ఉమారాణి, శ్రీవల్లి, శ్రీనివాస్ గుప్తా, శారద, బ ృందా రాణి , మీనాబాయి , సత్యవాణి,, కె దుర్గ, జ్యోతి, రేణుకా, వసంత,పద్మావతి, నాగలక్ష్మి, ,ధనలక్ష్మి మంజుల, తనూజ , క ృష? రెడ్డి, అనుసుర్య, గాంధీ, ప్రతిభ, తదితర భక్తులు పాల్గొన్నారు.



# తప్పుచేసి ఎదురుదాడి!

‘తప్పు చేసి దానిని కప్పిపుచ్చుకునేందుకు ఓ దళిత యువకుడిని కిడ్నాప్ చేసి మరో తప్పు చేశారు. పక్కా ఆధారాలతో దొరికిపోయినా తిరిగి మనపైనే ఎదురుదాడి చేస్తున్నారంటే వారు ఎలాంటి నేరమనస్తత్వం ఉన్నవారో అర్థమవుతోంది. ఇలాంటి నేరగాళ్లు రాజకీయ నాయకుల ముసుగులో ఉండడం ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదం’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు శుక్రవారమిక్కడి టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన ఆయన.. అందుబాటులో ఉన్న నేతలతో సమావేశమయ్యారు. ఈ సందరరేగా వంశీ అంశాన్ని నాయకులు ప్రస్తావించగా.. ఆయన పైవిధంగా స్పందించారు. ‘అధికారంలో ఉన్నప్పుడు కిడ్నాపులు, దారుణాలు చేశారు. లా అండ్ ఆర్డర్‌ను పక్కనపెట్టేసి పోలీసులును ప్రతిపక్ష నాయకులపై దాడులకు ఉపయోగించారు. ఇప్పుడూ అదే కొనసాగిద్దామనుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితి రాష్ట్రాభివ ృద్ధికి తీవ్ర విఘాతం కలిగిస్తుంది. తప్పు చేసిన వారి విషయంలో చట్టం కఠినంగా వ్యవహరిస్తుందనే సంకేతాలు పంపకపోతే నాయకుల ముసుగులో ఉన్న నేరగాళ్లు మరింత బరితెగిస్తారు’ అని చంద్రబాబు స్పష్టం చేశారు. జంగిల్‌రాజ్ పోయి జనరాజ్యం వచ్చిందన్న స్పష్టమైన సంకేతాలు పంపాలన్న ఆయన అభిప్రాయంతో నేతలూ ఏకీభవించారు. ఓట్ల కోసం నా దళితులని ప్రచారం చేసుకున్న జగన్, ఆయన అనుచరులకు అప్పుడు, ఇప్పుడు ఆ దళితులే టార్గెట్‌గా మారారని వారు వ్యాఖ్యానించారు.

**ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికపై కమిటీ** ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికపై చర్చ జరిగింది. ఎవరికి మద్దతివ్వాలి.. బహిరంగంగా ఇవ్వాలా లేదా.. ఇలాంటి అంశాలపై క్షేత్రస్థాయి పరిస్థితులను నివేదించడానికి ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామక ృష?, ఎంపీ భరత్‌తో ఓ కమిటీ వేశారు. ఈ కమిటీ శనివారం నివేదిక ఇస్తుంది. అలాగే కొత్తగా సభ్యత్వ నమోదు చేసుకున్న వారిలో కొందరు చనిపోయారని, సాంకేతక కారణాల వల్ల వారిలో కొందరికి బీమా వచ్చే అవకాశం లేదని, అలాంటి వారికి పార్టీయేడబ్బులు చెల్లించాలని నిర?యించారు. భేటీలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, షరీఫ్ అహ్మద్ పాల్గొన్నారు.

# ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాంలో భాగంగా నూతన ఎంబిబిఎస్ విద్యార్థులు సర్వే




**ములుగు జిల్లా బ్యూరో : ఫిబ్రవరి 14పల్లె వెలుగు** ఈరోజు ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదివే వైద్య విద్యార్థుల పాఠ్యాంశములలో భాగంగా ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాం అనగా కుటుంబ దత్తత కార్యక్రమం ను జాకారం గ్రామంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ లాల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఇంటింటికి తిరిగి వారి కుటుంబ ఆరోగ్య, తాగునీటి వసతి,మరియు గ ృహపరిసరాల పరిశుభ్రత, మొదలగు విషయాలను సేకరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లక్పతి , ఎస్ పి ఎం డిపార్ట్మెంట్ డాక్టర్ శివాని డాక్టర్ భవాని ఆరోగ్య విద్యా బోధకులు, బి. తిరుపతయ్య, సిహెచ్ .భాస్కర్ వైద్య విద్య మొదటి సంవత్సరంవిద్యార్థులు , మరియు స్థానిక ఆరోగ్య సిబ్బంది స్థానిక గ్రామపంచాయతీ సిబ్బందిపాల్గొన్నారు

# మేడారంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు .. డిపిఓ.ఒంటేరు దేవరాజ్

**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 14 పల్లె వెలుగు** తాడ్వాయి మినీ మేడారం జాతర సందరరేగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి వనదేవతలను దర్శించుకుని విడిది ప్రదేశాల్లో చెత్తాచెదారాన్ని ప్లాస్టిక్ కవర్లు కళేబరాలను వదిలేసి వెళుతున్నారు. ములుగు జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ), ఓంటేరు దేవరాజ్, శ్రీధర్ రావు లు దగ్గరుండి పారిశుధ్యం పనులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం నాడు పంచాయతీ అధికారి దేవరాజ్, ఎంపీ ఓ శ్రీధర్ రావు లు మేడారంలోని రద్దీగా ఉండే పలు ప్రాంతాలను తిరిగి పరిశీలించి దగ్గరుండి చెత్తాచెదారం కళేబరాలను తొలగించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నారు. ఈగలు దోమలు వ ృద్ధి చెందకుండా రసాయనాలను పిచికారి చేస్తున్నారు. గత జాతరలో కంటే ఈసారి మినీ జాతరకు పారిశుద్ధ్య పనులను కలెక్టర్ ఆదేశాల మేరకు క్లీన్ అండ్ గ్రీన్ గా నిర్వహిస్తున్నారు. తాత్కాలిక కూలీల ద్వారా మేడారంలో ప్రత్యేక పారిశుధ్య పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. మేడారం, రెడ్డిగూడెం, జంపన్న వాగు, ఆర్టీసీ బస్టాండ్ చిలకలగుట్ట, కొంగల మడుగు, గద్దెల ప్రాంగణం, శివరాం సాగర్ ఏరియా, ప్రాంతాలలో రోడ్ల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, సైడ్ కాలువలు క్లీన్ చేస్తున్నారు. అంతే కాకుండా ప్రభుత్వ కార్యాలయాలు, గుడి చుట్టు ప్రక్కల, తాడ్వాయి రోడ్డు మార్గం, కాటేజిలలో కూడా పరిసరాలు పరిశుభ్రం చేయిస్తున్నారు.




# మహా కుంభమేళాకు 50 కోట్లు దాటిన భక్తులు... ఆ ఒక్కరోజే 8 కోట్ల భక్తుల పుణ్యస్నానాలు

ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు ఇప్పటి వరకు వచ్చిన భక్తుల సంఖ్య 50 కోట్లు దాటిందని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. భారత్, చైనా మినహా మిగిలిన ప్రపంచ దేశాల జనాభాను దాటేసినట్లు తెలిపింది. కుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించిన వారి సంఖ్య అమెరికా, రష్యా, ఇండోనేషియా, బ్రెజిల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాల జనాభా కంటే ఎక్కువ అని తెలిపింది. శుక్రవారం సాయంత్రానికి ప్రయాగ్‌రాజ్ వచ్చిన భక్తుల సంఖ్య 50 కోట్లు దాటిందని ప్రభుత్వం తెలిపింది. మానవ చరిత్రలో ఏ మతపరమైన, సాంస్కృతిక లేదా సామాజిక కార్యక్రమంలో కూడా ఈ స్థాయిలో జనం పాల్గొనలేదని తెలిపింది. ఈరోజు ఉదయం నుంచి సాయంత్రం 6 గంటల వరకు 92 లక్షల మంది భక్తులు తరలి వచ్చినట్లు తెలిపింది. జనవరి 29న మౌని అమావాస్య రోజు దాదాపు 8 కోట్ల మంది భక్తులు వచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. 144 ఏళ్లకు ఓసారి వచ్చే మహా కుంభమేళా జనవరి 13న ప్రారంభమై ఫిబ్రవరి 26న ముగియనుంది. కుంభమేళాకు 45 కోట్ల మంది వరకు భక్తులు వస్తారని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. కానీ మరో పన్నెండు రోజులు ఉండగానే భక్తుల సంఖ్య 50 కోట్లను దాటింది. ఇదిలా ఉండగా, కుంభమేళా విషయమై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై ఉత్తర ప్రదేశ్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. అసత్య సమాచారం, తప్పుదోవ పట్టించే వీడియోలు వ్యాప్తి చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటున్నారు.



# తిరుపరకుండ్రం మురుగన్, మధుర మీనాక్షి సేవలో పవన్ కల్యాణ్..



ఆలయంలో ఉన్న శివ, వైష?వ ఆలయాలను దర్శించుకుని పూజలు చేసి దైవాశీస్సులు అందుకున్నారు. అనంతరం ఆలయం లోపలే ఉన్న వేద పాఠశాలను సందర్శించారు. పవన్ కు చిన్నారులు వేదపఠనం చేసి స్వాగతం పలికారు. అనంతరం సంప్రదాయ రీతిలో ఆయనను వేద పండితులు ఆశీర్వదించి సత్కరించారు. తిరుపరకుండ్రం మురుగన్ ఆలయ సందర్శన అనంతరం పవన్ మధుర మీనాక్షి అమ్మవారిని దర్శించుకున్నారు. పవన్ మొక్కులో భాగంగా అమ్మవారికి సారె, చీరను, పుష్పాలు, ఫలాలను సమర్పించారు. అనంతరం పవన్ కళ్యాణ్ తో ఆలయ రుత్విక్కులు ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయంలోనే కూర్చుని పవన్ పరాశక్తి పారాయణం చేశారు. అనంతరం శ్రీ సోమ సుందరేశ్వర స్వామి వారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీ సోమ సుందరేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పర్యటనలో పవన్ వెంట ఆయన తనయుడు అకీరా నందన్, సన్నిహితుడు, టీటీడీ బోర్డు సభ్యుడు ఆనంద సాయి ఉన్నారు.



# చంద్రబాబు చట్టం తనపని తాను చేసుకునే స్వేచ్ఛనిస్తారు : సోమిశెట్టి వెల్లడి

కర్నూలు పల్లె వెలుగు ..రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జగన్లా స్వార్థ ప్రయోజనాల కోసం వ్యవస్థలను నిర్వీర్యం చేసే వ్యక్తికాదనీ, వ్యవస్థలకు పూర్తి స్థాయి స్వేచ్ఛనిస్తారనీ, చట్టం తనపని తాను చేసుకునేందుకు అవకాశం ఇచ్చారనీ, తప్పుచేస్తే సొంత పార్టీవారినైనా ఉపేక్షించబోననీ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కూడా హెచ్చరికచేశారనీ తెలుగుదేశంపార్టీ ప్రధానకార్యదర్శి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు వెల్లడించారు. నిన్న వై.సి.పి.కి చేందిన ఒక దుర్మార్గుడైన మాజీ యం.యల్. ఎ. వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టు చేయడాన్ని గంట, అరగంట అంటూ మహిళలను వేదించిన అంబోతు అంబటి రాంబాబు చంద్రబాబు ని కక్షసాదింపులకు పూనుకున్నారనడాన్ని ఖండించారు. మీలాంటి ప్రజాస్వామ్య ద్రోహులు గతంలో అధికార మదంతో చేసిన పాపాలు, నేరాలు అన్నీ ప్రజలు గమనించే మీకు బుద్ధి చెప్పి సాగనంపి, తెలుగుదేశంపార్టీకి పట్టం కట్టారు. టిడిపి అధికారంలోకి రాగానే అనాడు పార్టీ కార్యకర్తలు నాయకులు కూడా అనుకున్నారు. వై.సి.పి. వారు తెలుగుదేశంపార్టీకి చెందిన వారిని హింసించాడానికి తగిన మూల్యం చెల్లించుకుంటారనీ ఆశించారు. అయితే మా నాయకులు చంద్రబామునాయుడు మీలాగా కక్షపూరిత రాజకీయాలను ప్రోత్సాసించేలేదనీ, ఈ కారణంగానే చట్టానికి మీపై చర్యలు తీసుకునేందుకు 8 నెలల కాలం పట్టిందన్న సంగతి గుర్తుంచుకోండి. మీ నాయకుడు వై.యస్. జగన్ ఒక 420 మీరు వారి చంచాలు. ఎన్నో కేసులలో ముద్దాయిలుగా ఉన్న వంశీ పవిత్రమైన దేవాలయంలాంటి పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయించడం, తగులబెట్టించడం, మహిలలపై హత్యాచారాలకు పాల్పడటం, భూ కబ్జాలు, దౌర్జన్యాలు, దమనకాండలు, వంటి వాటివేకాకుండా సాక్షులుగా ఉన్న సత్యవర్ధన్ అనే వ్యక్తిని కిడ్నాప్ చేయించి చిత్రహింసలకు గురిచేసిన నీచుడు వంశీ అలాంటి వారిని వెనకేసుకొస్తున్న వై.సి.పి. వారికి నీతి, సిగ్గు, లజ్జా అనేవి లేవనీ వివరించారు. ప్రజలు దయ తలచి ఒక్క అవకాశం ఇచ్చినందుకు రాష్ట్రాన్ని '0' చేశారు. దేశంలో ఏ పార్టీ నాయకులు చేయని విధంగా వై.సి.పి. వారు అరాచకాలు కొనసాంగించారనీ, ఇప్పుడు పోలీసులు చర్యలకు పూనుకుంటే నీతులు వల్లిస్తున్నారు. మీలాంటి 420 గాళ్లు చేసిన నేరాల చిట్టా ఒకటి, రెండుకాదు కనుక మీరు ఏరోజైనా చేసిన పాపానికి పరిహారం చెల్లించుకోక తప్పదనీ, అధికారం చేతిలో ఉందనీ చేయకూడని ఘోరాలన్నీ చేశారనీ ఇక మీకందరికి జైలు జీవితం తప్పదనీ ఇప్పుడు నీతులు వల్లించేందుకు ప్రయిత్నిస్తే నమ్మేందుకు ప్రజలు మీలాంటి వారు కదన్నసంగతి గుర్తుంచుకోవాలనీ తెలియజేస్తున్నా. నారా లోకేష్ రెడ్బుక్ గురించి మాట్లాడే వై.సి.పి. నాయకులకు రెడ్బుక్ అంటే ఎందుకంత ఉలుకు, అందులో ప్రజలకు అన్యాయం చేసిన వారి గురించి మాత్రమే



పొందుపర్చారు. లోకేష్ మీలాగా పనిపాటాలేని, అక్షర జ్ఞానం లేని వారు కాదు. ఎంతో రాటుతేలిన నాయకులు, విధ్యావంతుడు. వారింకా రెడ్బుక్ తెరువలేదన్న విషయాన్ని గుర్తుంచుకొని మసలుకుంటే మీకే మంచిది, లేదనీ మరోసారి చంద్రబాబు పైన సంభందంలేని అంశాలు గురించి మాట్లాడితే కబద్దార్ జాగ్రత్తా.

# విద్యార్థులలో ఆచరణాత్మక ధోరణి నెట్‌వర్క్ మెరుగుపడుతుంది



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 14. పల్లె వెలుగు :నంద్యాలలోని శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాలలో (అటానమస్), మొదటి సంవత్సరం ఎంబీఏ విభాగం విద్యార్థులు, ఎమ్మిగనూరులోని సెయింట్ జాన్స్ ఇంజనీరింగ్ కళాశాల నిర్వహించిన మన్‌మీట్‌లో పాల్గొన్నారు. ఎస్. ముబీనా బెస్ట్ మేనేజర్ ఈవెంట్‌లో మొదటి బహుమతిని కైవసం చేసుకోగా, ఎ.జాహ్నవి, బి.హర్షిణి, సి.జయ సంకీర్తన ఈవెంట్‌లో మొదటి బహుమతిని మరియు ఎ.తేజేశ్వర రెడ్డి, సి.మోహన్, ఎన్.రామ్ మోహన్ సాయి మార్కెటింగ్ ఈవెంట్‌లో మూడవ బహుమతిని గెలుచుకున్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రమణ్యం మాట్లాడుతూ ఈ రకమైన ఈవెంట్‌లలో పాల్గొనడం వల్ల ఆచరణాత్మక ధోరణి మరియు నెట్‌వర్క్‌ను మెరుగుపడుతుందని, మా కళాశాలలో విద్యార్థులను విద్యా విషయాలలో ప్రోత్సహించడమే కాకుండా వివిధ కళాశాలల్లో జరిగే సహ-పాఠ్య మరియు పాఠ్యేతర కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నామని వివరించారు. గెలిచిన విద్యార్థినీ, విద్యార్థులను ప్రోత్సహించినందుకు విభాగాధిపతి డాక్టర్ ఎ.కె.నీరజా రాణిని, మరియు ఇతర విభాగ అధ్యాపకుల కృషిని ప్రిన్సిపాల్ అభినందించారు.



# తన భర్త రోజూ స్నానం చేయకపోవడంతో దుర్వాసన భరించలేక ఓ మహిళ డైవర్స్‌కు సిద్ధమైంది. పెళ్లైన 40 రోజులకే ఆమెకు విసుగొచ్చి విడాకులు కోరుతూ ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌ను ఆశ్రయించింది.

మహిళ చెప్పిన కారణం విని అక్కడి సిబ్బంది కూడా షాకైపోయారు. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో ఈ ఘటన వెలుగు చూసింది. మహిళ ఫిర్యాదు ప్రకారం, ఆమె భర్త నెలకు ఒకసారో రెండు సార్లో మాత్రమే స్నానం చేస్తాడట. దీంతో, అతడి శరీర దుర్గంధం భరించలేకపోతున్నానని ఆమె వాపోయింది. ఇంత అపరిశుభ్రంగా ఉండే వ్యక్తితో కలిసి ఉండలేనని స్పష్టం చేసింది. అసలేం జరిగిందని యువతి భర్తను ప్రశ్నించగా అతడి సమాధానం అధికారులను ఆశ్చర్యపరిచింది. తాను నెలకు ఒకటో రెండో మార్లు మాత్రమే స్నానం చేస్తానని అతడు ఎటువంటి సంకోచం లేకుండా అంగీకరించాడు. వారానికి ఒకసారి ఒంటిపై గంగాజలం జల్లుకుని అక్కడితో సరిపెడతానని అన్నాడు. అయితే, తమకు పెళ్లైన తరువాత భార్య పోరు పడలేక 40 రోజుల్లో ఆరు సార్లు స్నానం చేశానని మాత్రం చెప్పాడు. పెళ్లైన కొన్ని రోజులకే నవ దంపతుల మధ్య ఈ విషయంలో తగాదాలు మొదలయ్యాయని కన్సెలర్ మీడియాకు తెలిపారు. ఈ గొడవలు భరించలేక యువతి తన పుట్టింటికి వెళ్లిపోయిందని చెప్పారు. ఆ తరువాత భర్త కుటుంబంపై వారు కట్నం వేధింపుల కేసు కూడా పెట్టారని అన్నారు. డైవర్స్ కావాలని డిమాండ్ చేసినట్టు వెల్లడించారు.

అయితే, ఈ విషయంలో పోలీసులు కూడా జోక్యం చేసుకోవడంతో ఆ భర్త రోజూ స్నానం చేసేందుకు ఓకే చెప్పాడు. అయితే, భార్య మాత్రం అతడితో కలిసుండేది లేదని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో ఈ నెల 22న మరోసారి కౌన్సెలింగ్‌కు రావాలని కౌన్సెలింగ్ సెంటర్ వారు ఆ దంపతులకు సూచించారు.

# వైఎస్ఆర్ జిల్లాకు "నీతీ ఆయోగ్" అత్యుత్తమ పురష్కారం





## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

## ఆకాంక్షిత జిల్లా అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 3 కోట్ల కేటాయింపు

కడప చీఫ్ బ్యూరో, జనవరి 14 : పల్లె వెలుగు ఆకాంక్షిత జిల్లాలలో అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకు వైఎస్ఆర్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం "నీతీ ఆయోగ్" ద్వారా అత్యుత్తమ పురస్కారంతో రూ. 3 కోట్లను కేటాయించిందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి శుక్రవారం తెలిపారు. ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సాధనలో భాగంగా.. ఆర్థిక పరిపుష్టి, నైపుణ్య అభివృద్ధి అనే అంశాల్లో.. ఫిబ్రవరి 2024 వరకు ఉత్తమ పనితీరు కనబరిచినందుకు గాను.. శుక్రవారం జిల్లాకు రూ. 3 కోట్ల నగదు పురస్కారాన్ని నీతీ ఆయోగ్ ప్రకటించింది. దేశవ్యాప్తంగా 112 ఆకాంక్షిత జిల్లాల్లోని 36 జిల్లాలకు ఈ అత్యుత్తమ పురస్కారాన్ని నీతీ ఆయోగ్ ప్రకటించగా... అందులో వైఎస్ఆర్ జిల్లా కూడా ఒకటిగా పురస్కారాన్ని అందుకోవడం గర్వించదగ్గ విషయం. జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం, బ్యాంకింగ్ యాక్సెస్‌ను విస్తరించడం, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడంతో పాటు విస్తృతంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం వల్ల ఈ పురస్కారం జిల్లాను వరించింది. కాగా.. ప్రజలను ఆర్థికంగా చైతన్యవంతం చేయడం, సామాజికంగా శక్తివంతం చేయడంలో కలెక్టర్ ప్రత్యేక చొరవ, జిల్లా పరిపాలన యంత్రాంగం నిబద్ధత.. ఈ ప్రతిభా పురస్కారానికి ప్రధాన తార్కాణంగా చెప్పవచ్చు. అంతేకాకుండా జిల్లాలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే లక్ష్యంగా వినూత్న వ్యూహాలతో చురుకైన పాలన సాగించడం వంటి ఫలితాల కారణంగానే ఈ విజయం సాధ్యమైంది. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి నాయకత్వంలో జిల్లా ఆర్థిక రాబడులను పెంచే లక్ష్యాలను నిర్దేశించుకుని, అన్ని రంగాల్లో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి.. మెరుగైన ఉపాధి అవకాశాలను సృష్టించడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. కేంద్ర ప్రభుత్వం నీతీ ఆయోగ్ ద్వారా ప్రకటించిన రూ. 3 కోట్ల కేటాయింపును జిల్లాలోని యువతకు ఉపాధి కల్పన, యువ పారిశ్రామిక వేత్తల (స్టార్టప్) లను, వినూత్న ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, స్థిరమైన జీవనోపాధి అవకాశాలను సృష్టించడానికి సద్వినియోగం చేయడం జరుగుతుంది. జిల్లా ఆర్థిక ప్రగతిలో.. నీతీఆయోగ్ అవార్డు ఒక మైలురాయిగా, ప్రేరణగా గుర్తింపు నిచ్చింది. రానున్న రోజుల్లో జిల్లాలో సామాజిక, ఆర్థిక పురోభివృద్ధిని సాధించడానికి జిల్లా యంత్రాంగం అంకితభావంతో పనిచేసేందుకు జిల్లాను సమ్మిళిత, స్థిరమైన అభివృద్ధి వైపు పురోగమనంలో ముందుకెళ్లడానికి తోడ్పడనుంది.

# పార్టీ సమష్టి సమిష్టి కృషితో పేరాబత్తులను గెలిపించాలి

## ఆత్రేయపురం మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు




కొత్తపేట చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 14 పల్లె వెలుగు తెలుగుదేశం పార్టీ నాయకుల, కార్యకర్తల సమష్టి కృషితో ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు అన్నారు.ఆత్రేయపురం గ్రామంలో జరిగిన మండల తెలుగుదేశం పార్టీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందరరేగా సత్యానందరావు మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు భారీ మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.మండలంలో ఉన్న ప్రతి ఒక్క ఓటరు వద్దకు వెళ్లి వారి ఓటును ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యతగా వేసేలా చూడాలని ఎమ్మెల్యే సత్యానందరావు కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానాలు పాల్గొన్నారు.

# బుల్లెట్ నడిపాడని చేతులు నరికారు..!

## తమిళనాడులో దళిత యువకుడిపై అగ్రవరా?ల దాష్టీకం.. బాధితుడు కాలేజీకి వెళ్తుండగా ఘటన రెండు చేతులు అతికించే ప్రయత్నం చేస్తున్నవైద్యులు

చెన్నై చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 14 పల్లె వెలుగు ఓ దళిత యువకుడు తనకు ఇష్టమైన బుల్లెట్ బండి నడపడమే తప్పిదమైపోయింది! 'జాతి తక్కువవాడివి!! మా ముందు బండి నడ పడమేంట'ంటూ కొంతమంది అగ్రవరా?ల వారు ఆ యువకుడి రెండు చేతులూ నరికేశారు. తమిళనాడులోని శివగంగ జిల్లాలో ఈ దారుణం చోటుచేసుకుంది. అంటరాని తనం నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసు కున్న పోలీసులు. ముగ్గురిని అరెస్టు చేశారు. శివ గంగ జిల్లా మేల్పిడవూరు గ్రామానికి చెందిన దళితవర్గానికి చెందిన అయ్యాసామి, శివగంగలోని ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల అతడు తనకిష్టమైన బుల్లెట్ బండి కొన్నాడు. రోజూ దానిపై కాలేజీకి వెళ్తుండడం పట్ల గ్రామంలోని కొందరు అగ్రవ రా?లు ఆగ్రహంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో అయ్యాసామి బుధవారం కళాశాలకు బుల్లెట్పై వెళ్తుండగా అతడిని ముగ్గురు అగ్రవరా?ల యువకులు అడ్డుకున్నారు. 'కులం తక్కువోడివి..! నువ్వు మా ముందే బండెక్కుతావా?.. నీకు బుల్లెట్ కావా ల్సివచ్చిందా?' అంటూ దాడి చేశారు. కత్తులతో ఆ యువకుడి రెండు చేతులూ నరికేశారు. చుట్టుప క్కల వారు అయ్యాస్వామిని మదురై రాజాజీ ఆస్పత్రికి తరలించారు. అతడి చేతులు అతికించేందుకు వైద్యులు శస్త్రచికిత్స చేపట్టారు. అయ్యాసావి కుటుంబ సభ్యులు ఆస్పత్రికి వెళ్లిన సమయంలో దాడిచేసిన దుండగులు అతడి ఇంట్లోకి వెళ్లి వస్తు వులను ధ్వంసం చేశారు.

# 50 ఏళ్ల మహిళకు అరుదైన గుర్రపునాడా కిడ్నీ సమస్య

**విపరీతంగా వాచిపోయి,**

**మెత్తబడిన ఒక మూత్రపిండం**

**రెండు కిడ్నీలు కలిసిపోవడంతో సమస్య తీవ్రతరం**

**అత్యాధునిక లాప్రోస్కాపిక్ సర్జరీతో తీసిన కర్నూలు కిమ్స్ వైద్యుల**

కర్నూలు, పల్లె వెలుగు....సాధారణంగా మనందరికీ రెండు కిడ్నీలు వేర్వేరుగా ఉంటాయి. కానీ, అత్యంత అరుదుగా కొందరికి మాత్రం గుర్రపునాడా ఆకారంలో ఉండి, కింది భాగంలో ఆ రెండూ కలిసిపోయి ఉంటాయి. ప్రతి 400-600 మందిలో ఒకరికి మాత్రమే ఇలా ఉంటుంది. అలాంటి కిడ్నీలు బాగా పనిచేసినంత వరకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ, వాటిలో ఒకటి పాడైతేనే తీవ్ర సమస్య. అలాంటి అత్యంత అరుదైన కేసులో కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి చెందిన యూరాలజీ విభాగాధిపతి, సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ వై. మనోజ్‌కుమార్ సంక్లిష్టమైన శస్త్రచికిత్సను లాప్రోస్కాపిక్ పద్ధతిలో చేసి, బాధితురాలికి ఊరట కల్పించారు. అందుకు సంబంధించిన వివరాలను ఆయన మీడియాకు తెలిపారు. కర్నూలు నగరానికి చెందిన 50 ఏళ్ల లక్ష్మీదేవికి పుట్టుకతోనే కిడ్నీలు గుర్రపునాడా ఆకారంలో ఏర్పడ్డాయి. ఇంతకాలం వాటితో ఎలాంటి ఇబ్బంది రాలేదు. కానీ కొంతకాలంగా ఆమె తీవ్రమైన కడుపునొప్పి, మధ్యమధ్యలో జ్వరం లాంటి లక్షణాలతో బాధపడుతున్నారు. అప్పుడప్పుడు మూత్రవిసర్జన సమయంలో మంట కూడా పుడుతోంది. ఈ సమస్యలతో ఆమె కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి వచ్చారు. తగిన వైద్య పరీక్షలు చేసి చూడగా.. ఆమెకు ఉన్న గుర్రపునాడా కిడ్నీలలో కుడివైపుది బాగా వాచిపోయి, మెత్తబడిపోయి, పాడైపోయింది. కిడ్నీ సైజు బాగా పెరిగిపోవడం, దాంతోపాటు అది ఎడమవైపు దాంతో




కలిసిపోవడం వల్ల శస్త్రచికిత్స బాగా కష్టంగా మారింది. మామూలుగా వేర్వేరు కిడ్నీల్లా ఉంటే.. రక్తసరఫరాను నిలిపివేసేందుకు క్లిప్ చేసి, అప్పుడు తీసేస్తాం. కానీ, ఇలాంటి కేసుల్లో రక్తనాళాలు కూడా కలిసిపోయి ఉంటాయి. ఏవి ఎందులోకి వెళ్తున్నాయో తెలియదు. అంతేకాక.. పాడైన కిడ్నీ తీసేటప్పుడు బాగున్న కిడ్నీకి గాయం కాకుండా చూసుకోవాలి.ఇలాంటి కేసులకు ఓపెన్ శస్త్రచికిత్సలే కష్టం. కానీ, రోగి వయసు దృష్ట్యా, లోపల ఉన్న పరిస్థితుల దృష్ట్యా లాప్రోస్కాపిక్ పద్ధతిలో చేయాలని నిర?యించాం. అత్యంత జాగ్రత్తగా చూసి.. రక్తసరఫరా నిలిపివేశాం. అలాంటప్పుడు బాగున్న ఎడమ కిడ్నీకి సరఫరా నిలిచిపోతే అదీ పాడైపోతుంది. అలా జరగకుండా చూసుకుంటూ, అత్యాధునిక లాప్రోస్కాపిక్ పరికరాలతో పాడైన కిడ్నీని జాగ్రత్తగా తొలగించాం. దీనికి దాదాపు రెండున్నర గంటలకు పైగా సమయం పట్టింది. ఎలాంటి ఇబ్బందులు లేకపోవడం, అలాగే రక్తస్రావం కూడా వీలైనంత తక్కువగానే ఉండడంతో రోగి చాలా త్వరగా కోలుకున్నారు. శస్త్రచికిత్స తర్వాత కూడా అంతా బాగుండడం, మూత్రవిసర్జన సాధారణం కావడంతో రోగిని నాలుగు రోజుల తర్వాత డిశ్చార్జి చేశాం. ఇలాంటి సంక్లిష్టమైన యూరాలజీ సమస్యలలో లాప్రోస్కాపిక్ పద్ధతి ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. దీనివల్ల రోగికి శస్త్రచికిత్స తర్వాత నొప్పి చాలా తక్కువగా ఉంటుంది, త్వరగా కోలుకుంటారు. అత్యాధునిక యూరాలజీ సంరక్షణలో కర్నూలు కిమ్స్ ఆస్పత్రి ఎప్పటికప్పుడు సరికొత్త ప్రమాణాలను సృష్టిస్తోంది" అని డాక్టర్ వై.మనోజ్ కుమార్ వివరించారు.

# మహిళా ఐపీఎస్ అధికారికి లైంగికవేధింపులు

## ' చెన్నై జాయింట్ పోలీసు కమిషనర్ సస్పెన్షన్

చెన్నై, చీప్ బ్యూరో ఫిబ్రవరి 14పల్లె వెలుగు చెన్నై ట్రాఫిక్ పోలీసు విభాగంలో ఓ మహిళా అధికారిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారనే ఆరోపణలపై అదే విభాగంలో జాయింట్ కమిషనర్గా పనిచేస్తున్న డి.మహేష్కుమార్ సస్పెండ్ అయ్యారు. ఈ మేరకు తమిళనాడు డీజీపీ శంకర్జివాల్ గురు వారం ఉత్తర్వులు జారీ చేశారు. జేసీపీ మహేష్కుమార్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడినట్టు మహిళా ఐపీఎస్ అధికారి కొద్ది నెలల క్రితం డీజీపీకి ఫిర్యాదు చేశారు. విచారణలో ఆ మహిళ ఐపీఎస్ అధికారిపైనే కాకుండా మరికొంతమంది మహిళా కానిస్టేబుళ్లను ఆయన వేధించినట్లు తేలడంతో... సస్పెండ్ చేశారు.

# పెళ్లి పందిట్లోకి చిరుతపులి..

## ' లఖ్నవూలో ఘటన..

లఖ్నవూ, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 14 పల్లె వెలుగు బంధుమిత్రుల పలకరింపులు, మేళతాళాల మధ్య చిందులతో హడావుడిగా ఉన్న పెళ్లి పందిరిలోకి అనుకోని ఓ అతిథి ప్రవేశిం చింది. ఆ అనుకోని అతిథి ఎవరో కాదు..ఓ చిరుత పులి.. ఇంకేముంది.. ఆ చిరుతను చూసి బంధు, మిత్ర సపరివారసమేతంగా వధూవరులు పెళ్లి మండపం నుంచి బయటికి పరుగు తీశారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లఖ్నవూలోని ఓ కల్యాణమండపంలో బుధవారం రాత్రి 11 గంటలప్పుడు ఈ ఘటన జరిగింది. విషయం తెలిసి అక్కడికి చేరుకున్న అటవీ, పోలీసు శాఖ అధికారులు మూడు గంటలకు పైగా శ్రమించి చిరుతను బంధించారు.

# రక్త దానం చేసిన రిపోర్టర్ చల్లా మధు

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 14 . పల్లె వెలుగు :శిల్పా మరియు సప్త టీవీ న్యూస్ ఇంచార్జి రిపోర్టర్ చల్లా.మధు విజయ బ్లడ్ బ్యాంక్ నందు 20వ సారి రక్తాధానం చేయడం జరిగింది.రిపోర్టర్ చల్లా.మధు మాట్లాడుతూ రక్తం అనేది మరొకరికి ఇవ్వగల అత్యంత అమూల్యమైనది ఒకటి అని,ఒక వ్యక్తి జీవించడానికి రక్తం చాలా అవసరం. చాలా సార్లు ప్రమాదాలు లేదా ఇతర తీవ్రమైన అనారోగ్యాల కారణంగా, ఒక వ్యక్తికి రక్తం అవసరం కావచ్చు. మరియు ఆ సమయాల్లో, తమ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని తెలిపారు.రక్త దానం చేయండి నిండు ప్రాణాన్ని కాపాడండి.



పల్లె వెలుగు
శనివారం 15-02-2025

# ప్రజల భద్రతకు భరోసా....





**దొంగల ఆటకట్టించేందుకు ...ఆధునిక సాంకేతికతో పోలీసింగ్**
**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**
**విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత.**
**నేర నివారణే పోలీసుల ప్రథమ కర్తవ్యం.**
**నేరస్తులు, అనుమానితుల వేలిముద్రలను వేగంగా ఖచ్చితత్వంగా సేకరిస్తాం.**
**డిజిటల్ వేలిముద్రలతో నిందితులను సులభంగా కనిపెట్టేస్తాం.**

కర్నూలు పల్లె వెలుగు...సీఐడీలోని ఫింగర్ ప్రింట్స్ బ్యూరో విభాగం నుండి వచ్చిన 5 ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్స్ ను, 8 మొబైల్ సెక్యూరిటి చెక్ డివైజ్ పరికరాలను శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వీడియో కానారేన్స్ హాల్ కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పరిశీలించారు. ఈ సంధర్భంగా పలు పోలీసు స్టేషన్ పోలీసు అధికారులకు , సిబ్బందికి వాటి వినియోగం పై ఫింగర్ ప్రింట్ పోలీసు అధికారులతో కలిసి పలు సూచనలు చేశారు. ఈ పరికరాల వినియోగం పై అవగాహన కల్పించి అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు దొంగల ఆటకట్టించేందుకు , నేరాల కట్టడికి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామన్నారు. ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ల పోలీసులు వినియోగించే విధంగా అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం తో నేరస్తులు, అనుమానితుల వేలిముద్రలను వేగంగా ఖచ్చితత్వం సేకరిస్తామన్నారు. డిజిటల్ గా వేలిముద్రలను భద్రత పరుస్తామన్నారు. .విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా రాత్రి వేళల్లో, పగటి వేళల్లో జాతరలు, ఉత్సవాలు, బందోబస్తులలో , అనుమానిత ప్రాంతాలలో, గస్తీ విధులలో అనుమానితులను ఆరా తీసి , నేరస్తుల ను గుర్తించేందుకు ఈ సాంకేతికతను వినియోగిస్తారన్నారు. నేర పరిశోధనకు అనువుగా లైవ్‌స్కానర్ వంటి పరికరాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఇది వరకే దొంగతనాలకు పాల్పడిన వారి నేరాల వివరాలు, ఫోటోలు, వేలి ముద్రలు ఇప్పటికే సాఫ్ట్ వేర్‌లో పొందుపర్చారన్నారు. వీరు భవిష్యత్తులో ఎక్కడైనా ఎలాంటి నేరానికి పాల్పడినా వేలిముద్రల సాయంతో వెంటనే దొరికిపోయే అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా నేరం జరగగానే కొత్తగా పట్టుబడిన నేరస్థుల వివరాలను, అక్కడ సేకరించిన వేలిముద్రలను ఎప్పటికప్పుడు సెంట్రల్ సర్వర్‌కు అనుసంధానం చేస్తారన్నారు . ప్రస్తుతం వేల మంది వేలిముద్రల్లో నిందితుల వేలిముద్రలను సరిపోల్చుకోవడం నిముషాల వ్యవధిలోనే పూర్తవుతోందన్నారు. అనుమానితులను ఆరా తీయడంలో , విధుల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించవద్దని పోలీసు అధికారులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులల్లో నేరస్తులు కొత్త పద్ధతుల్లో చోరీలకు పాల్పడుతున్నారన్నారు. నేరాల కట్టడికి ఆధునిక సాంకేతిక విధానం మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. నేర నియంత్రణ పై పటిష్ట నిఘా ఉంచి, ప్రజల భద్రతకు భరోస్తా కల్పిస్తామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజో మూర్తి, ఫింగర్ ప్రింట్ సిఐ పవన్ కుమార్ రెడ్డి, పత్తికొండ సిఐ జయన్న, ఎమ్మిగనూరు పట్టణ సిఐ శ్రీనివాసులు, ఆలూరు సిఐ వెంకటాచలపతి ఉన్నారు.

## ఆదర్శ ప్రాయులు, స్ఫూర్తి ప్రధాత, మార్గదర్శి దామోదరం సంజీవయ్య





### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, పల్లె వెలుగు. ఆదర్శ ప్రాయులు, సూర్తేప్రదాత, మార్గదర్శి దామోదరం సంజీవయ్య అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం కీ.శే.దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందఠరేగా నంద్యాల చెక్ పోస్ట్ కూడలి వద్ద ఉన్న దామోదరం సంజీవయ్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు,పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, వివిధ సంఘాల నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు... ఈ సందఠరేగా కలెక్టర్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య గారు దేశంలోనే మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి అయి చరిత్ర సృష్టించారన్నారు.. సమాజానికి సూర్తేప్రదాత అయిన దామోదరం సంజీవయ్య గారు కర్నూలు జిల్లా, పెద్దపాడు గ్రామంలో 1921వ సంవత్సరం ఫిబ్రవరి 14వ తేదీన జన్మించడం జరిగిందన్నారు. కుల,మత,వర్గాలకు అతీతంగా దామోదరం సంజీవయ్య ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయులు, మార్గదర్శి అని కలెక్టర్ పేర్కొన్నారు... దామోదరం సంజీవయ్య గారి జీవితం ప్రతి ఒక్కరికి సూర్తేదాయకం అన్నారు.. వారు పుట్టిన 3 రోజులకే తండ్రిని కోల్పోయి మేనమామ దగ్గర ఉండి చదువుకున్నారని, అప్పట్లో ఎలాంటి వసతులు లేనప్పటికీ ఉన్నత విద్య అభ్యసించారని కలెక్టర్ పేర్కొన్నారు.. 1953 లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినపుడు మంత్రిగా, 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడినపుడు మంత్రిగా ఉన్నారన్నారు.. పెద్దపాడు గ్రామంలో జన్మించిన ఒక వ్యక్తి ఎంతో కష్టపడి చదివి రెండు సార్లు మంత్రి అయ్యారంటే, ప్రతి ఒక్కరు వారిని సూర్తేగా తీసుకొని, పేదవారికి సాయం చేసే స్థాయికి ఎదగాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు...కార్మిక శాఖా మంత్రిగా పని చేసే సమయంలో బోనస్ లను ప్రకటించారని, వ ృద్ధాప్య పెన్షన్ వ్యవస్థను కూడా ప్రవేశపెట్టారని కలెక్టర్ తెలిపారు..వివిధ సంఘాల నాయకులు తన ద ృష్టికి తీసుకొచ్చిన డిమాండ్ లను రాష్ట్ర ప్రభుత్వం ద ృష్టికి తీసుకొని వెళ్లి వాటి సాధనకు క ృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు.. కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కీర్తిశేషులు దామోదరం సంజీవయ్య పెద్దపాడు గ్రామంలో జన్మించి మన జిల్లాకి చెదరని ముద్ర వేశారన్నారు. గాజులదిన్నె ప్రాజెక్ట్ కు సంజీవయ్య శంకుస్థాపన చేశారని, ఈ ప్రాజెక్టు వల్ల మన జిల్లాకు త్రాగు, సాగు నీటికి ఇబ్బంది లేదన్నారు. సంజీవయ్య గారు ముఖ్యమంత్రి హోదాలో ఆనాడు పింఛన్లను కూడా అమలులోకి తీసుకొని వచ్చారని, భూమిలేని వారికి ఆరు లక్షల ఎకరాల బంజరు భూములను నిరుపేదలకు కేటాయించారన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి కార్మిక శాఖ మంత్రిగా ఉంటూ హైదరాబాదులో %+ఎవీజ% కి, %దీఎజూ% కంపెనీకి పునాదులు వేసింది కూడా దామోదర్ సంజీవయ్య గారే అన్నారు. అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల కొరకు ఎంతో పాటుపడ్డారన్నారు.. వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని కర్నూలు జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టు లకు పెద్దపీట వేస్తామని ఎంపీ పేర్కొన్నారు . పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య మన కర్నూలు జిల్లా వాసి అవడం చాలా గర్వకారణంగా ఉందన్నారు.. వారు నీతి, నిజాయితీకి మారు పేరు అన్నారు.. రాష్ట్రానికి మొదటి దళిత ముఖ్యమంత్రిగా పని చేయడంతో పాటు , అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడైన మొదటి దళిత నాయకుడు అన్నారు.. అదే విధంగా కేంద్ర మంత్రి గా కూడా పని చేశారన్నారు... ఎస్సీ, ఎస్టీ, బీసీ ల కొరకు ఎంతో కష్టపడ్డారని, ఎన్నో చట్టాలను కూడా తీసుకొచ్చారన్నారు.. కార్మికుల కొరకు బోనస్ తీసుకొచ్చారని, నిరుపేద ప్రజలకు ఆరు లక్షల ఎకరాల బంజరు భూములను పంచారని ఎమ్మెల్యే కొనియాడారు.. ఇరిగేషన్ కి సంబంధించి జిల్లాలో గాజులదిన్నె ప్రాజెక్ట్ ఏర్పాటు చేశారని, అందుకే ఆ ప్రాజెక్టుకు దామోదరం సంజీవయ్య ప్రాజెక్టు గా పేరు పెట్టారన్నారు. ఆ ప్రాజెక్టు ద్వారా మూడు నియోజకవర్గాలకు సాగు, త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉందన్నారు.. వ ృద్ధాప్య పెన్షన్ వ్యవస్థను కూడా తీసుకొని వచ్చారన్నారు... అటువంటి మహానీయుడి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం కీ.శే.దామోదరం సంజీవయ్య గారి అన్న కొడుకు దామోదరం రామక ృష? కి సన్మానం చేశారు... అదే విధంగా వివిధ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో గెలిచిన వారికి బహుమతులను అందజేశారు.. అంతకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి కీ.శే.దామోదరం సంజీవయ్య 104 వ జయంతి సందఠరేగా కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కలెక్టర్ పుష్పాంజలి సమర్పించి, అనంతరం కలెక్టరేట్ నుండి సి - క్యాంప్ మీదుగా నంద్యాల చెక్ పోస్ట్ వరకు నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు..కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, దూరదర్శన్ డైరెక్టర్ రంగస్వామి, వాల్మీకి సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పోతురాజు రవికుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మరియు సాంఘిక సంక్షేమశాఖ జెడి తులసి, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు...



## దామోదరం సంజీవయ్య జీవితం అందరికి స్ఫూర్తిదాయకం

**సంజీవయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకొని జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు పెద్ద పీట వేస్తాం.**
**ఎం.పి బస్తిపాటి నాగరాజు**



కర్నూలు పల్లె వెలుగు. దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకుని కర్నూలు జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు పెద్దపీట వేస్తామని ఎం.పి బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు... నగరంలోని నంద్యాల చెక్ పోస్టు సర్కిల్ లో నిర్వహించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి కీ.శే. దామోదరం సంజీవయ్య 104 వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు..ఈ సంధఠరేగా ఎం.పి మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య పెద్దపాడు గ్రామంలో జన్మించి రాష్ట్రంలో నే తొలి దళిత ముఖ్యమంత్రి గా పదవి చేపట్టి జిల్లాకి చెదరని ముద్ర వేశారన్నారు... గాజులదిన్నె ప్రాజెక్ట్ కు సంజీవయ్య గారు శంకుస్థాపన చేశారని, ఈ ప్రాజెక్టు వల్ల మన జిల్లాకు త్రాగు, సాగు నీటికి ఇబ్బంది లేదన్నారు. సంజీవయ్య గారు ముఖ్యమంత్రి హోదాలో ఆనాడు వ ృధ్యాప పింఛన్లను అమలులోకి తీసుకురవడంతో పాటు , భూమిలేని పేద ప్రజలకు ఆరు లక్షల ఎకరాల బంజరు భూములను పంపిణీ చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ...ఇక తన హయాంలోనే ఏ.సి.బి ని ప్రారంభించడంతో పాటు, ఉమ్మడి రాష్ట్రానికి కార్మిక శాఖ మంత్రిగా ఉంటూ హైదరాబాదులో జి.హెచ్.ఎం.సి కి, బి.హెచ్.ఈ.ఎల్ కంపెనీకి పునాదులు వేసింది కూడా దామోదర్ సంజీవయ్యనేనన్నారు.. అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల కొరకు ఎంతో పాటుపడ్డారన్న ఎం.పి నాగరాజు... సంజీవయ్య జీవితం అందరికి సూర్తేదాయకమని తెలిపారు.. అంతకుముందు పాణ్యం ఎం.ఎల్.ఏ గౌరు చరితతో కలిసి ఎం.పి బస్తిపాటి నాగరాజు దామోదరం సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పాణ్యం ఎం.ఎల్.ఏ గౌరు చరిత, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, దూరదర్శన్ డైరెక్టర్ రంగస్వామి, వాల్మీకి సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పోతురాజు రవికుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మరియు సాంఘిక సంక్షేమశాఖ జెడి తులసి, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు , విద్యార్థులు పాల్గొన్నారు...



## దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయం



కర్నూలు పల్లె వెలుగు దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయమైనవని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జీ.వి. క్రిష? అన్నారు. శుక్రవారం దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందఠరేగా, నగరపాలక కార్యాలయం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఎస్ఈ రాజశేఖర్, ఆరోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, గణాంకాల అధికారి చుండి ప్రసాద్, సూపరింటెండెంట్లు రామక్రిష?, స్వర?లత, తదితరులు పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్య 104 వ జయంతి.

**దామోదర సంజీవయ్య చేసిన ప్రజా సేవ ఎనలేనిది - మాల మహా నాడు.**



ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య%అ%104 వ జయంతి సందఠరేగా బేతంచెర్ల పట్టణంలో 4 వ సచివాలయంలోమాల మహానాడు నాయకుల ఆధ్వర్యంలో దామోదర సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు రాయలసీమ అధ్యక్షులు బొల్లి మద్దిలేటి, పబ్బతి రామసుబ్బయ్య మాట్లాడుతూ భారతదేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య అని అన్నారు.ఆయన రెండుసార్లు ఏఐసీసీ అధ్యక్షునిగా పనిచేశారన్నారు.ఆయన వ ృద్ధుల కోసం వ ృద్ధాప్య పింఛన్ పథకాన్ని తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.దళితులకు 6 లక్షల ఎకరాల బంజరు భూమిని పంచిపెట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. చట్టాలను సవరించి లా కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కార్మిక శాఖ,పారిశ్రామిక పదవులను ఆయన అలరించారు, ఆయన రాష్ట్ర ప్రజలకు చేసిన సేవ ఎనలేనిదని ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన జన్మదినం సందఠరేగా ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎద్దుల సుధాకర్ ,దాసరి మునిస్వామి, బాల పుల్లయ్య, నరాల నాగరాజు , ఎన్న సుధాకర్ ,బొల్లి రమేష్, మంచినీళ్ల సుమంత్, చిన్న మునుస్వామి, తోక రామక ృష?, అంబాపురం వెంకటేశ్వర్లు, ఎన్నా రమేష్, డీలర్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు



## ఏపీఎం ప్రభుత్వ ఉద్యోగినా లేక రాజకీయ నాయకుడా- సీఐటీయు

బేతంచెర్ల ఫిబ్రవరి14 పల్లె వెలుగు.) తొలగించిన వివో ఏ లను విధుల్లోకి తీసుకోవాలని బేతంచెర్ల సిఐటియు మండల నాయకులు వెంకటరమణ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం దగ్గర వివో ఏ లు,సిఐటియు నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. రాజకీయ నాయకులకు తొత్తుగా వ్యవహరిస్తున్న ఏపిఎం ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందఠరేగా సిఐటియు నాయకులు వై ఎల్లయ్య, వైబి వెంకటేశ్వర్లు, మధు శేఖర్ లు మాట్లాడుతూ మండలంలోని 15 మంది వివోఏలను తీర్మానం లేకుండా తొలగించారని, తీర్మానాలు లేకుండా ఎలా తొలగిస్తారని వారు అన్నారు. ఏపీఎం ప్రభుత్వ కార్యాలయంలో ఉంటూ రాజకీయ నాయకుడుగా వ్యవహరిస్తున్నారని, ఏపిఎం ప్రభుత్వ ఉద్యోగినా లేక రాజకీయ నాయకుడా అని వారు విమర్శించారు.ఏపీఎం ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ రాజకీయాలు చేస్తే సిఐటియుగా మేము ఊరుకోబోమని వారు హెచ్చరించారు. జిల్లా అధికారుల ప్రమేయం లేకుండానే, గ్రామాల్లో ఉండబడే రాజకీయ నాయకుల అండదండలతో, ఎటువంటి తీర్మానం లేకుండా, ఆన్లైన్లో తొలగిస్తున్నారని, అది సరైన పద్ధతి కాదని వారన్నారు.తక్షణమే వివో ఏలు తెచ్చిన తీర్మానం మేరకు,వారి పేర్లను ఆన్లైన్లో ఎక్కించాలని డిమాండ్ చేశారు.కోర్టు ఆర్డర్ ఉన్న కూడా నన్నేమి చేయలేరంటూ ధీమాగా ఏపిఎం వ్యవహరిస్తున్నారని వారన్నారు.తక్షణమే తొలగించిన వివో లను విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరోసారి ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున వెలుగు కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అంబేద్కర్ విగ్రహానికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో వివోఏలు మహేశ్వరి, లక్ష్మీదేవి, మునయ్య, లలితమ్మ, ఆదిలక్ష్మి, విజయశాంతి, శ్రీదేవి, నాగేశ్వరి, ఎల్లయ్య లు మరియు సిఐటియు నాయకులు పాల్గొన్నారు.



# ప్రత్యేక కార్య చరణతో అభివృద్ధి జిల్లా కలెక్టర్ డాక్టర్ డాక్టరు జి లక్ష్మి ష

**ప్రత్యేక కార్యాచణతో అభివృద్ధి ప్రణాళికల అమలు..**

**- ఆకాంక్షిత బ్లాకుల్లో విద్య, వైద్యం, పోషణపై ప్రత్యేక దృష్టి**

**- వంద శాతం ఫలితాలు సాధించే దిశగా అధికారుల కృషి**

**- పెనుగంచిప్రోలు క్షేత్రస్థాయిలో కలెక్టర్ డా. లక్ష్మీశ విస్తృత తనిఖీలు**

ఎన్టీఆర్ జిల్లా/(పెనుగంచిప్రోలు,) ఫిబ్రవరి 14 పల్లె వెలుగు. ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన జిల్లాలోని ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాల్లో ప్రత్యేక కార్యాచరణతో అభివృద్ధి ప్రణాళికలు అమలుచేస్తుండటంతో మంచి ఫలితాలు వస్తున్నాయని.. ఇదే స్ఫూర్తితో సమగ్రాభివృద్ధిలో ఈ రెండు బ్లాక్‌లను ముందంజలో నిలిచేలా కృషిచేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ ఆకాంక్షిత బ్లాక్ అయిన పెనుగంచిప్రోలులో క్షేత్రస్థాయిలో పర్యటించి, వివిధ సూచికల్లో ప్రగతికి అమలుచేస్తున్న కార్యక్రమాలను పరిశీలించారు. పోషణకు సంబంధించి క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యలు, వాటి అమలుతీరును పరిశీలించడంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రం ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని పరిశీలించారు. చిన్నారులతో ముచ్చటించి పూర్వ ప్రాథమిక విద్యా నైపుణ్యాలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల శారీరక, మానసిక ఆరోగ్య వికాసానికి అందుబాటులో ఉన్న వసతులు, ఇంకా అవసరమైన సౌకర్యాలను పరిశీలించారు. మెనూ ప్రకారం అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. వైద్య ఆరోగ్య రంగంలో సూచికల్లో ప్రగతికి సంబంధించి ఆరోగ్య కార్యకర్తల ద్వారా చేపట్టిన సమగ్ర ఆరోగ్య సర్వే (ఎన్‌సీడీ 3.0)లో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ముందస్తు పరీక్షలు ఆరోగ్య భద్రతకు ఎలాంటి ప్రయోజనాలు చేకూర్చుతాయనే విషయాన్ని ప్రజలకు వివరించారు. సందేహించకుండా, నిర్లక్ష్యం చేయకుండా, ఆలస్యం లేకుండా చేయించుకునే పరీక్షలతో ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

**ప్రత్యేక అవసరాలున్న చిన్నారులపై దృష్టి:** ప్రత్యేక అవసరాలున్న చిన్నారులకు మంచి భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో, విద్యా హక్కు చట్టం అమలు ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలనే నిబద్ధతతో ప్రధానంగా ఆకాంక్షిత బ్లాకుల్లో ప్రత్యేక అవసరాలున్న చిన్నారులపై అధికార యంత్రాంగం ప్రత్యేకంగా దృష్టిసారించింది. ఇందులో భాగంగా మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 79 మంది ఉపాధ్యాయులకు కేవీఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురు, శుక్రవారం నిర్వహించిన సహిత విద్య శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రత్యేక అవసరాలున్న చిన్నారులను గుర్తించడం, సైన్ లాంగ్వేజ్, బ్రెయిలీ లిపి, విద్యా హక్కు చట్టం-11 సూచికలు, అందుబాటులో ఉన్న ఉపకారవేతనాలు తదితరాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించగా, కలెక్టర్ లక్ష్మీశ శిక్షణ పూర్తిచేసుకున్న ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ప్రత్యేక అవసరాలున్న చిన్నారులకు సమాన విద్యావకాశాలు అందించినప్పుడే వారి సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, విద్యార్జనలో ఉన్న అవరోధాలను తొలగించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. పదో తరగతి విద్యార్థులతో కూడా కలెక్టర్ ముచ్చటించి, త్వరలో పరీక్షలు జరగనున్న నేపథ్యంలో వారి సన్నద్ధతను పరిశీలించారు. ప్రస్తుత సమయం చాలా కీలకమని.. ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. రూ. 300 దినసరి వేతనం ఉపాధి హామీ కూలీల హక్కు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు దినసరి సగటు వేతనం రూ. 300 హక్కుగా పొందేలా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది







సరైన ప్రణాళికతో చేపట్టాల్సిన పనులపైనా కలెక్టర్ మార్గనిర్దేశనం చేశారు. ఉపాధి హామీ కూలీలతో ఆయన ముచ్చటించారు. పెనుగంచిప్రోలు ఎత్తిపోతల పథకాన్ని కూడా కలెక్టర్ సందర్శించారు. నీటి వనరు, ఆయకట్టు, పంపింగ్ హెడ్, పంపు సెట్లు, పంపు హౌస్ తదితర వివరాలను పరిశీలించారు. క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ వెంట ఇబ్రహీంపట్నం బ్లాక్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, పెనుగంచిప్రోలు బ్లాక్ కోఆర్డినేటర్ మోహన్ సందీప్, సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు, డ్వామా పీడీ ఎ.రాము, పెనుగంచిప్రోలు ఎంపీడీవో జి.శ్రీను, తహసీల్దార్ శాంతిలక్ష్మి, ఇతర మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దామోదరం సంజీవయ్య సేవలు స్ఫూర్తిదాయకం

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 14, పల్లె వెలుగు. దామోదరం సంజీవయ్య స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతిని వెలిగించి దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తొలి దళిత ముఖ్యమంత్రిగా పని చేసిన దామోదరం సంజీవయ్య సేవలు స్ఫూర్తిదాయకం అన్నారు. అత్యున్నత వ్యక్తిత్వం, ఉన్నత విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య అందరికీ ఆదర్శప్రాయులన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో కార్మికశాఖ, విద్యాశాఖలో పలు



సంస్కరణలు చేసి, రూపొందించిన చట్టాలు వివిధ వర్గాలకు ఎనలేని మేలు చేశాయన్నారు. దామోదరం సంజీవయ్య కష్టపడి చదివి ఎన్నో ఉన్నత పదవులు నిర్వహించి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారన్నారు. కులం, పేదరికం ఉన్నత చదువులకు



అడ్డుకాదని నిరూపించిన గొప్ప వ్యక్తి అన్నారు. నేటి ప్రజలు దామోదరం సంజీవయ్యను ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో ఎవ్వరూ తక్కువ కాదని దృఢ సంకల్పం, చిత్తశుద్ధి, దీక్షాదక్షతలు ఉంటే ఎలాంటి పదవినైన అధిరోహించవచ్చునని నిరూపించిన వ్యక్తి దామోదరం సంజీవయ్య అన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తిగా తీసుకొని అందరం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.రామాంజనేయ రాజు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి జి.గణపతిరావు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి.పుష్ప రాణి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, డ్వామా పిడి డా. కె. సి హెచ్ అప్పారావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# పారామెడికల్ నర్సింగ్ కాలేజీ యాజమాన్యాల ఫీజుల దోపిడిని అరికట్టాలి

కర్నూలు పల్లె వెలుగు.

...జిల్లావ్యాప్తంగా పారామెడికల్ , నర్సింగ్ కాలేజీ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వాటిని అరికట్టాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య, ఏఐఎస్ఎఫ్, అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో డిఎం అండ్ హెచ్ఓ (%ఐవీ డుూ%) కార్యాలయ ఏవో అరుణ కుమారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమన్న, యస్. షాబీర్ భాష, జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్, నగర అధ్యక్షులు అభి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర అధ్యక్షులు నాగరాజులు పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీనివాసులు, యస్. షాబీర్ భాష లు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పారామెడికల్ నర్సింగ్ కాలేజ్ యాజమాన్యాలు కన్వీనర్ కోట ద్వారా ఫీజు రియంబర్స్మెంట్ అర్హులైన విద్యార్థుల నుండి కూడా కోర్స్ ఫీజు కట్టాలని బలవంతం చేయడమే కాకుండా కాలేజీ ఫీజు మొత్తం చెల్లిస్తేనే పరీక్ష ఫీజులు కట్టడానికి అనుమతి ఇస్తామంటూ బలవంతంగా విద్యార్థుల నుండి కోర్స్ ఫీజు వసూలు చేస్తున్నారని ఇలాంటి యాజమాన్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారి డిమాండ్ చేశారు పారామెడికల్, నర్సింగ్ కాలేజీలు ప్రభుత్వం నిర?యించిన ఎగ్జామ్ ఫీజు వందల్లో ఉంటే యాజమాన్యాలు వేళల్లో వసూలు చేస్తున్నాయి అన్నారు పరీక్షల ఫీజు ఎక్కువ వసూలు చేస్తున్న విషయం బయటికి రాకుండా ఉండేందుకు పరీక్షల ఫీజు ఆన్ లైన్ చెల్లింపులకు అనుమతి ఇవ్వకుండా కేవలం నగదు మాత్రమే చెల్లించాలని విద్యార్థుల పైన ఒత్తిడి తెస్తున్నారని ఆ ఆవేదన వ్యక్తం చేశారు కొంతమంది విద్యార్థులు ప్రభుత్వం నిర?యించిన ఫీజు తక్కువగా ఉందని యాజమాన్యాల నిలదీస్తే మా చేతిలో ఇంటర్నల్ మార్క్స్ ఉంటాయి అని సంగతి మర్చిపోవద్దని విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కావున ఇలాంటి యాజమాన్యాల పైన సమగ్ర విచారణ జరిపించి ఎక్కువ ఫీజులు వసూలు చేసే యాజమాన్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేసి వారి కళాశాల గుర్తింపును రద్దు చేయాలని వారి డిమాండ్ చేశారు . నర్సింగ్ కాలేజీ హాస్టల్లో కనీసం మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక అవస్థలు పడతా ఉన్నారని వేలకు వేలు ఫీజులు చెల్లించినప్పటికీ వారికి సరైన మౌలిక వసతులు నాణ్యమైన ఆహారం అందించకుండా ఇష్టాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి అన్నారు ప్రవేట్ నర్సింగ్ హాస్టల్స్ లో సరైన భోజనాలు లేక విద్యార్థులు అవస్థలు పడడంతో పాటు వైద్య కోర్సులు చదివే విద్యార్థులు పేషెంట్లుగా మారుతున్నారని కావున ఇలాంటి యాజమాన్యాల పైన చర్యలు తీసుకొని విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని వారి డిమాండ్ చేశారు పారామెడికల్ నర్సింగ్ కాలేజీ నిర్వహణపైన వైద్యాధికారుల సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ప్రవేట్ కాలేజీ యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని కావున వైద్య విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం విడనాడి ఎప్పటికప్పుడు పారామెడికల్, నర్సింగ్ కాలేజీ అక్రమాల పైన మౌలిక వసతుల పైన పర్యవేక్షించాలని లేనిపక్షంలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.



# కోళ్లకు శాస్త్రీయ పద్ధతిలో ఖననం చేయడం జరిగింది జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి






భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 14, పల్లె వెలుగు.

కోళ్ళు పూడ్చివేత పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. వేల్పూరు గ్రామములోని రెడ్ జోన్ పరిధిలోని 6 కోళ్లఫారంలలో 21907 కోళ్లకు శాస్త్రీయ పద్ధతిలో ఖననం చేయడం జరిగినదన్నారు. ఫిబ్రవరి 14న వేల్పూరు రెడ్ జోన్ లోని కృష?నందం పౌల్ట్రీ కోళ్లఫారంలలో ఉన్న 7,591 గ్రుడ్లు, 5,020 కిలోల మొక్కజొన్న, 3 వేల కిలోల ప్రొటీన్ ఫీడ్, 8 వేల కిలోల షెల్ గ్రిడ్, 10,074 కిలోల నూకల తౌడును శాస్త్రీయ పద్ధతిలో భూమిలో నిక్షిప్తం చేయడం జరిగిందన్నారు. కోళ్ళ షెడ్లను కెమికల్స్ తో డిస్ఇన్ ఫెక్సన్ చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే సూర్య రమణ పౌల్ట్రీ కోళ్లఫారంలలో ఉన్న గ్రుడ్లు 17,078, 4860 కిలోల మొక్కజొన్న, 72,600 కిలోల నూకల తౌడు, 13 వేల కిలోల షెల్ గ్రిడ్ లను కూడా శాస్త్రీయ పద్ధతిలో పశు వైద్య సిబ్బంది, రెవెన్యూ, పౌర సరఫరా శాఖ సిబ్బంది సమక్షములో భూమిలో శాస్త్రీయ పద్ధతిలో నిక్షిప్తం చేయడం జరుగుచున్నదన్నారు. ఇనాక్షన్ జోన్ లోని కోళ్ల ఫారం రైతులు తమ కోళ్ళ ఫారములను పశు వైద్య సిబ్బంది సమక్షములో పూర్తి స్థాయిలో పూర్తి భాద్యతతో శుభపరచుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# మినీ లారీ యూనియన్ కార్యాలయంలో 36వ జాతీయ రోడ్డు భద్రత అవగాహన సదస్సు,

## ఆర్టీవో భరత్ చవాన్,



కర్నూలు పల్లె వెలుగు... కర్నూలు నగరం కోడుమూరు రోడ్ లోని మినీ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ కార్యాలయంలో 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి ఆదేశాల మేరకు. ఆర్టీవో భరత్ చావన్ పర్యవేక్షణలో, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, రవీంద్ర కుమార్, ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా 6 చక్రాల లారీ అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష?, మినీ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు బ్రహ్మాండం గౌడ్ హాజరయ్యాడు, అనంతరం ఆర్టీవో భరత్ చావన్ మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జరగబోయే రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలపై లారీ మరియు మినీ లారీ వాహనాదారులకు, డ్రైవర్ల కు సూచనలను తెలియజేశారు. లారీ యజమానులకు డ్రైవర్లకు మరియు ఇతర వాహనాదారులకు రోడ్డు భద్రత పై అవగాహన గూర్చి తెలియజేస్తూ, లారీ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి వాహనాలు నడపాలన్నారు. ఈ కార్యక్రమానికి హెల్మెట్ ధరించి వచ్చిన వారికి ఆర్టీవో బహుమతులు ఇచ్చారు. డ్రైవర్ అనే పదానికి అర్థాన్ని వివరిస్తూ డి, అంటే డిస్ప్లేన్ ( క్రమశిక్షణ ) ఆర్ అంటే రెస్పెక్ట్ ( గౌరవం ) ఐ అంటే ఇంటలిజెంట్, (తెలివైన ) వి అంటే విజన్ ( దృష్టి ) ఈ అంటే ఎఫిషియన్సీ ( సమర్థత ) ఆర్ అంటే రెస్పాన్సిబిలిటీ ( బాధ్యత ) అని డ్రైవర్ పదానికి చక్కగా వివరించారు. ప్రమాదాలపై నూతనంగా క్యాబినెట్లో తీసుకున్న నిర?యం, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని ఆర్టీవో తెలిపారు. డ్రైవర్లు భార్యా పిల్లలన్ని కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని కుటుంబాన్ని గుర్తు చేసుకుంటూ వాహనాలు జాగ్రత్తగా నడపాలన్నారు, ముఖ్యంగా డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు, మద్యం సేవించినప్పుడు డ్రైవర్లు వాహనం ఎక్కకూడదని డ్రైవర్లకు ఆర్టీవో తెలియజేశారు. భారీ వాహనాలను డ్రైవర్లు హైవే రోడ్డుపై నిలపరాదని తెలిపారు. భారీ వాహనాలకు కేటాయించిన పార్కింగ్ స్థలంలోనే నిలుపుకోవాలని ఆయన అన్నారు. హైవేపై భారీ వాహనాల వెనుక వస్తున్న చిన్న వాహనాదారులు ఆరన్ కొట్టినప్పుడు వారికి సైడ్ ఇవ్వాలని డ్రైవర్లకు తెలిపారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్ నాగరాజ నాయక్ మాట్లాడుతూ ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే 2023, 24 లోనే 18, వేల మందికి యాక్సిడెంట్ జరిగాయి, చాలామంది ఆక్సిడెంట్ బారినపడ్డారు దీంట్లో 8 వేల మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. కర్నూలు జిల్లాలోనే 20, వేల మంది ప్రాణాలు కోల్పోయారు. కర్నూలు జిల్లాలో మూడు రకాల రోడ్లు ఉంటాయి అవి ఏమిటంటే నేషనల్ హైవే స్టేట్ హైవే గ్రామీణ రోడ్లు ఉంటాయి, ఆక్సిడెంట్ అంటే ఒకటి రోడ్డు రెండు వాహనము మూడు మనుషులు, యాక్సిడెంట్ డ్రైవర్ పైనే ఆధారపడి ఉంటుందని అన్నారు. ద్విచక్ర వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను ధరించాలి, మద్యం సేవించి వాహనాలు నడపరాదు. అతివేగం రేష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమన్నారు. ముఖ్యంగా వాహనదారులు, డ్రైవర్లు, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ఎంతో ప్రమాదకరమన్నారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి బుక్, ఇన్సూరెన్స్, పర్మిట్, పొల్యూషన్, సర్టిఫికెట్ తప్పనిసరిగా వాహంలో ఉంచుకొని వాహనాలు నడపాలని ఇన్స్పెక్టర్లు తెలియజేశారు. అనంతరం వాహనదారులు మరియు డ్రైవర్లతో రహదారి భద్రత 0నియమాలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మినీ లారీ మరియు సిక్స్ వీలర్ లారీ అసోసియేషన్ అధ్యక్షులు రామకృష?, బ్రహ్మండగౌడ్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బాబు కిషోర్,, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ విజయ భాస్కర్ చలపతి మరియు హోంగార్డులు, లారీ అసోసియేషన్ నాయకులు లారీ యజమానులు, మరియు లారీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు 25 వీల్చైర్ల కేటాయింపు

## ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు



కర్నూలు పల్లె వెలుగు.... కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్, డీఆర్ ఓలు సంయుక్తంగా 25 వీల్చైర్లు కేటాయించారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల సందర్భే గా ఈ వీల్చైర్లను దివ్యాంగులు, వృద్ధుల కోసం ఉన్నతాధికారులు తెప్పించారు. ఇవి ప్రజలకు ఉపయోగ పడేలా నిర?యం తీసుకుని ఆసుపత్రికి కేటాయించారు. ఈ మేరకు శుక్రవారం వీటిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె.వెంకటేశ్వర్లు కి అందజేశారు.

తక్షణమే ఇందులోని పది వీల్ చైర్లను క్యాజువాలిటీకి, మరియు న్యూ డయాగ్నస్టిక్ విభాగానికి పంపించాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఇతర విభాగాలకు ఎవరికైనా అవసరమైతే ఇన్డిపెండెంట్డెంట్గా తెప్పించుకుని అందజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఆర్ఎంఓ డా.బి.వెంకటేశ్వరరావు, ఎమర్జెన్సీ విభాగపు హెచ్ ఓ డి, డా.రామ్ శివ నాయక్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్, డా.కిరణ్ కుమార్, పాల్గొన్నారు.



# ప్రతి వైద్యుడు రోగులు ఎడల మానవత్వంతో వ్యవహరించాలి





**కర్నూలు పల్లె వెలుగు**....ప్రతి వైద్యుడు రోగులు ఎడల మానవత్వంతో వ్యవహరించాలని వైద్య వ ృత్తిలో క్యారెక్టర్ కు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని డాక్టర్ల కి ఎథిక్స్ పై అవగాహన కార్యక్రమము లో కార్డియోథరాసిక్ విభాగాధిపతి డాక్టర్ సి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కర్నూలు మెడికల్ కళాశాలలో హౌస్ సర్జన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు వైద్య వ ృత్తిలో ఎథిక్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి వైద్యుడు ఏపీ మెడికల్ కౌన్సిల్లో రిజిస్ట్రేషన్ విధిగా చేసుకోవాలని ప్రాక్టీస్ చేసే ప్రతి వైద్యుడు తన రిజిస్టర్ నంబర్, డిగ్రీ లను చేయాలని బోర్డు పై చూపాలని తన ప్రిస్క్రిప్షన్లో మందు యొక్క పేరును రాయాలని కంపెనీ పేరు కాదని తెలిపారు.. అత్యవసర పరిస్థితుల్లో ఏ రోగైనా తన వద్దకు వస్తే విధిగా వారికి సేవ చేయాలని తన విభాగం కాదని వెనక్కి పంపి రాదని ప్రథమిక చికిత్స చేసి నిర్దేశిత విభాగానికి పంపాలని తెలిపారు. ప్రతి వైద్యుడు వైద్య సేవలు రికార్డును కనీసం మూడు సంవత్సరాలు మెయింటైన్ చేయాలని రోగికి తన వైద్య సేవల రికార్డును పొందే హక్కు ఉంటుందని రోగి అడిగిన 72 గంటల లోపుల అతని రికార్డు తనకు ఇవ్వాల్సివుంటుంది అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ మాట్లాడుతూ ప్రతి వైద్యుడు విలువలతో కూడిన వైద్యం చేయాలని రోగులు ఎడల గౌరవభావం ఉండాలని అన్నారు. రోగులకు అందించిన వైద్య సేవలు విషయంలో ప్రతి సేవలు రికార్డు చేయడం ఎంతో అవసరమని అది అత్యవసర సమయాల్లో వైద్యులకి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైద్యులు రోగికి సేవలు అందించే విషయం ప్రతిదీ తెలియచేయాలని అది వారి హక్కుని అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో రోగి బంధువులకు వాస్తవ విషయాలు తెలియజేయాలని వారి అనుమతితోనే తదుపరి చర్యలకు ముందుకు వెళ్లాలన్నారు. కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరి చరణ్ మాట్లాడుతూ వైద్య సేవలో విలువలు చాలా ముఖ్యమని ప్రతి వైద్యుడు తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌస్ సర్జన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు పాల్గొన్నారు.



# సాఫ్ట్వేర్ ఇంజనీరు హత్య కేసును చేధించిన తెర్లాం పోలీసులు







## – విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

**విజయనగరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 14 పల్లె వెలుగు.**

నెమలాం గ్రామం వద్ద హత్య చేసి, రహదారి ప్రమాదంగా నిందితులు చిత్రీకరించినట్లుగా వెల్లడించిన జిల్లా ఎస్పీ పక్కా ప్రణాళికతో హత్యకు రూపకల్పన చేసిన నిందితులు హత్య కేసు మిస్టరీని చేధించిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రధానం చేసిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, తెర్లాం మండలం నెమలాం గ్రామ శివార్ల వద్ద ఫిబ్రవరి 10న జరిగిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ కోనారి ప్రసాద్ (28సం.లు) హత్య మిస్టరీని చేధించి, హత్యకు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఫిబ్రవరి 14న వెల్లడించారు. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ ఫిబ్రవరి 10న నెమలాం గ్రామానికి చెందిన కోనారి ప్రసాద్ (సాఫ్ట్వేర్ ఇంజనీరు) హత్య కేసును చేధించి, అదే గ్రామానికి చెందిన (ఎ-1) కోనారి అచ్చుతరావు (ఎ-2) కోనారి శివక ృష? లను అరెస్టు చేసినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. మ ృతుడు తండ్రి కోనారి సన్యాసిరావు ఏ సన్యాసి (48సం.లు) ఇచ్చిన ఫిర్యాదుపై తెర్లాం పోలీసులు కేసు నమోదు చేసారన్నారు. ఈ కేసును తీవ్రంగా పరిగణించిన పోలీసులు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యారెడ్డి, బొబ్బిలి రూరల్ సిఐ కే.నారాయణరావుల ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారన్నారు. విచారణలో నిందితులు (ఎ-1) కోనారి అచ్చుతరావు (32 సం.లు), (ఎ-2) కోనారి శివక ృష? (27 సం.లు) మరియు మరణించిన కోనారి ప్రసాద్ దగ్గరి బంధువులన్నారు. (ఎ-1) కోనారి అచ్చుతరావు భార్య వెంకటలక్ష్మితో మ ృతుడు కోనారి ప్రసాద్ కు వివాహేతర సంబంధం ఉన్నట్లుగా తెలిసిందన్నారు. మ ృతుడు కోనారి ప్రసాద్ తరుచూ (ఎ-1) కోనారి అచ్చుతరావు ఇంటికి వస్తూ, అతని భార్యతో మాట్లాడడం, ఫోనులు చేసుకోవడం చేస్తుండేవారన్నారు. (ఎ-2) కోనారి శివక ృష? వదిన వెంకటలక్ష్మి ప్రవర్తనపై అనుమానంతో, ఆమె వాట్సాప్ చాట్స్ ను వెబ్ ద్వారా లాగిన్ అయి, వెంకటలక్ష్మి మరియు మ ృతుడు కోనారి ప్రసాద్ మధ్య కొన్ని వాట్సాప్ అశ్లీల సందేశాలను జరుగుతున్నట్లుగా గుర్తించి, వాటిని స్క్రీన్ షాట్స్ తీసి, తన అన్నయ్య (ఎ-1) కోనారి అచ్చుతరావుకు చూపి, వారిరువురి మధ్య వివాహేతర సంబంధం ఉన్నట్లుగా నిర్ధారణకు వచ్చి, కోనారి ప్రసాద్ ను ఎలాగైనా హత్య చేయాలని నిర?యించుకొని, సమయం కోసం వేచి చూసారన్నారు. ఈ క్రమంలో బెంగుళూరులో సాఫ్ట్వేర్ ఇంజనీరుగా పని చేస్తున్న కోనారి ప్రసాద్ ఫిబ్రవరి 7న గ్రామంలోకి వచ్చినట్లుగా (ఎ-1) కోనారి అచ్చుతరావు విశాఖపట్నంలో ఉంటున్న తన తమ్ముడు (ఎ-2) కోనారి శివక ృష?కు ఫోనులో సమాచారం తెలపగా, శివక ృష? ఫిబ్రవరి 9న నెమలాం గ్రామానికి వచ్చాడన్నారు. మ ృతుడు కోనారి ప్రసాద్ (ఎ-1) కోనారి అచ్చుతరావు ఇంటికి వచ్చి ఫిబ్రవరి 10న తన మేనమామ ఇంటికి బూరిపేట గ్రామం వెళ్ళుతున్నట్లుగా నిందితులకు తెలపగా, తిరుగు ప్రయాణంలో తమకు సమాచారం ఇచ్చినట్లయితే తాము గ్రామ శివార్లలోని పొలాల వద్ద కలుద్దామని తెలిపారన్నారు. మ ృతుడు కోనారి ప్రసాద్ బూరిపేట గ్రామానికి వెళ్ళి ఫిబ్రవరి 10న తిరిగి నెమలాం గ్రామానికి బయలుదేరినట్లుగా ఎ-1 కోనారి అచ్చుతరావుకు సాయంత్రం 6-28 గంటల సమయంలో ఫోను చేసి తెలిపాడన్నారు. అనంతరం, తోటపల్లి కాలువ వద్దకు చేరుకొని మరోసారి ఫోను చేయగా, తాము రేవడి పొలాల్లో ఉన్నట్లుగా తెలపగా, కోనారి ప్రసాద్ అక్కడకు చేరుకొని, వారిని కలిసారన్నారు. నిందితులులు (ఎ-1) కోనారి అచ్చుతరావు, (ఎ-2) కోనారి శివక ృష? లు ముందుగా వేసుకున్న ప్లాన్ ప్రకారం కోనారి ప్రసాద్ తలపై కర్రతో కొట్టగా, ప్రసాద్ పరిగెత్తుకొంటూపారిపోతూ, కాలువలో పడిపోగా, మళ్లీ నిందితులు అక్కడకు చేరుకొని, కోనారి ప్రసాద్ తలపై కర్రలతో మోది, హత్య చేసారన్నారు. అనంతరం, ఆధారాలు లభించకుండా చేయాలన్న ఉద్దేశ్యంతో మ ృతుడు కోనారి ప్రసాద్ మొబైల్ ఫోను, వ్యవసాయ బావిలో పడేసారన్నారు. అనంతరం, మ ృతుడు ప్రసాద్ శవాన్ని నిందితులు ఇరువురు రహదారి మీదకు తీసుకొని వచ్చి పడవేసి, అతని ప్రక్కగా అతను డ్రైవ్ చేస్తూ వచ్చిన మోటారు సైకిలును డ్యామేజ్ చేసి, రహదారిపై పడేసి, రోడ్డు ప్రమాదంలో మ ృతి చెందినట్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేసారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో బొబ్బిలి డిఎస్పీ జి. భవ్య రెడ్డి, బొబ్బిలి రూరల్ సిఐ కే.నారాయణరావు, తెర్లాం ఎస్ఐ బి.సాగర్ బాబు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది క్రియాశీలకంగా పని చేసి, హత్య కేసు కొద్ది రోజుల వ్యవధిలోనే మిస్టరీని చేధించారన్నారు. ఈ కేసులో కోనారి ప్రసాద్ ను హత్య చేసిన (ఎ-1) కోనారి అచ్చుతరావు (ఎ-2) కోనారి శివక ృష? లను అరెస్టు చేసి, ఇరువురి మొబైల్ ఫోనులను, బావిలో పడేసిన మ ృతుడి మొబైల్ ఫోను, మరియు హత్యకు వినియోగించిన కర్రలను సీజ్ చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

ఈ కేసులో సమర్ధవంతంగా పని చేసి, కేసు మిస్టరీని చేధించుటలో క్రియాశీలకంగా పని చేసిన డిఎస్పీ జి.భవ్యరెడ్డి, బొబ్బిలి రూరల్ సిఐ కె.నారాయణరావు, తెర్లాం ఎస్ఐ బి.సాగర్ బాబు, కానిస్టేబుళ్ళు నాగరాజు, ప ృద్వీరాజ్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రధానం చేసారు.






## సంపన్నుల బడ్జెట్ వద్దు సామాన్యుల సంక్షేమ బడ్జెట్ కావాలి

**కొత్తపల్లి పల్లె వెలుగు.** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 దేశ ఆర్థిక బడ్జెట్ సామాన్యుల పై భారాలు వేసి సంపన్నులకు లాభాలు దోచి పెట్టే విధంగా ఉందని బడ్జెట్ ను సవరించి సామాన్యుల సంక్షేమ బడ్జెట్ ప్రవేశపెట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.యేసురత్నం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీ సభ్యుడు సోమల సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సికిందర్ భాష, సామాజిక కార్యకర్త బొల్లు ప్రసాద్ బాబు యాదవ్లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఫిబ్రవరి 1వ తేదీన పార్లమెంటులో రూ.50.65,345 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. సామాన్య ప్రజలు. రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, మహిళలు, దళిత, గిరిజనుల సంక్షేమానికి కేటాయించిన నిధులు గత బడ్జెట్ కంటే తగ్గిపోయాయన్నారు వ్యవసాయానికి రూ.17వేల కొట్లు తగ్గించారని ఎద్దేవా చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఒక్క రూపాయి కూడా పెంచకపోవడం బాధాకరమన్నారు. ఎస్సీల సంక్షేమానికి 16 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా 3.4 శాతం కేటాయించడం, ఎస్టీల సంక్షేమానికి 8 శాతం కేటాయించాల్సి ఉండగా 2,6 శాతం నిధులు కేటాయించడం హేయమైన చర్యఅన్నారు. దేశ ప్రజల కు రక్షితమంచినీరు ఇవ్వడానికి ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్కి గతంలో రూ.70 వేల కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్లో రూ.67,000 కోట్లకు కుదించడం దురద ృష్ట కరమన్నారు. గత బడ్జెట్లో ఎస్సీల స్కాలర్షిప్లకు రూ. 6050 కోట్లు కేటాయించి రూ.4,500 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం ఏంటని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా 24 కోట్ల రేషన్ కార్డులపై రూ.84 కోట్ల మంది ఆధారపడిన నిరుపేదల ఆహారభద్రతకు ఈ బడ్జెట్ లో నిధులు తగ్గించడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు భీమ లింగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దిలేటి. అతావుల్లా, కెవిపిఎస్ జిల్లా నాయకులు పి. భాస్కర్, ఎం సంపత్ సిహెచ్ అంకిరాజు, రైతు సంఘం నాయకులు ఎన్ గోపాల్, ఎం జ్ఞాన సూర్యుడు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులుఏం దేవకుమార్, ధర్మరాజు సంసోన్. పాల్గొన్నారు.



## పీలేరులో యువతిపై ప్రేమోన్మాది దాడిని ఖండించిన సీఎం చంద్రబాబు

### నిందితునిపై కఠిన చర్యలకు ఆదేశం




**అమరావతి చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 14 పల్లె వెలుగు.** అన్నమయ్య జిల్లా, గుర్రంకొండ మండలం, పేరంపల్లి గ్రామంలో యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడిని సీఎం చంద్రబాబు ఖండించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధిత యువతికి, ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

## పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ




**కర్నూలు పల్లె వెలుగు....** పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమములో భాగంగా శుక్రవారం పాణ్యం నియోజవర్గము లోని కల్లూరు మండలం పెద్దపాడు ఎ.పి. మోడల్ స్కూల్ నందు పంపిణీ కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమం లో పెద్దపాడు గ్రామములో ద ృష్టిలోపము ఉన్న 46 మంది విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పాణ్యం నియోజక వర్గము శాసన సభ్యురాలు గౌరు చరితారెడ్డి ద్వారా పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమము లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. శాంతి కళ, జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారి డాక్టర్ %వీ%. సంధ్యా రెడ్డి , డిప్యూటీ మేయర్ రేణుక రెడ్డి , పాఠశాల ప్రిన్సిపల్ ఈరన్న రావు , పాఠశాల కమిటే అధ్యక్షులు మధు నరసింహం 36వ వార్డ్ నాయకులు తిరుమలేస్వర్ రెడ్డి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు . కర్నూలు జిల్లాలో 1.26,412 మంది విద్యార్థులకు వంటి పరీక్షలు నిర్వహించగా, 3700 మంది విద్యార్థులకు ద ృష్టి లోపము ఉన్నట్లు గుర్తించి, ఉచిత కంటి అద్దాలు పంపిణి కార్యక్రమము చేపడుసున్నట్లు జిల్లా అంధత్వ నివారణ అధికారి %ణతీ వీ%. సంధ్యారెడ్డి తెలియ జేసారు.



## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య





**ఎన్టీఆర్ జిల్లా ఫిబ్రవరి 14, 2025 పల్లె వెలుగు..** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య గారు రాష్ట్రానికి చేసిన సేవలు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాస శిరోమణి తదితరులు దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దామోదరం సంజీవయ్య గారి నిరాడంబరత, నిజాయితీ, కార్య దక్షత నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల కాలపరిమితిపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. రాష్ట్రంలోని సహకార సంఘాల కాలపరిమితిని పెంచుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర?యం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 904 సహకార సంఘాల కాలపరిమితిని పెంచింది. తొమ్మిది డీసీసీబీ చైర్మన్ల పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పాటు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పాలకవర్గ పదవీ కాలానికి ఆరు నెలల ముందే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుంది. రేపటికి గడువు ముగుస్తున్నప్పటికీ తెలంగాణ సహకార సంఘాల రిజిస్ట్రార్ నుండి ఎలాంటి ప్రకటన రాలేదు. ఈ క్రమంలో గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర?యం తీసుకుంది.

# దేశం గర్వించదగ్గ నేత... దామోదరం సంజీవయ్య







**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**
**దేశంలోనే ప్రప్రథమ దళిత ముఖ్యమంత్రిగా**
**యావత్ భారతావనికే సూర్తి**
**ఘనంగా దివంగత ముఖ్యమంత్రి**
**దామోదరం సంజీవయ్య జయంతి**
**మహోత్సవం**

**కడప, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 14 పల్లె వెలుగు** దళిత కుటుంబంలో జన్మించి.. ముఖ్యమంత్రి పదవిని అధిరోహించిన దామోదరం సంజీవయ్య యావత్ భారత దేశానికే ఆదర్శం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104 జయంతి వేడుకలు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు.. జేసీ అదితి సింగ్, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లేశ్, ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ అనిత, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతీ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేసిన నిష్కళంక, నిస్వార్థ, నిరడంబరా నేత దామోదరం సంజీవయ్య అని ప్రశంశించారు. దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ఒక దళిత కుటుంబంలో జన్మించి అత్యున్నత పదవులను అధిరోహించడం భారత దేశం మొత్తం గర్వించదగ్గ విషయం అన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి మన రాయలసీమ ప్రాంతంలోని కర్నూలు జిల్లా కేంద్రానికి సమీపంలోని పెద్దపాడు గ్రామంలో 1921 జనవరి 14న జన్మించారన్నారు. అతి చిన్న వయసులో (38 ఏళ్లలో) దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా 1960 జనవరి 11న భాద్యతలు స్వీకరించారన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా భారత ప్రజాస్వామ్య చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. లక్ష్య సాధనతోనే.. ఉన్నత స్థానాన్ని అధిరోహించగలరని, కులం, మతం, వర్గం ఇవేవీ... ప్రతిభకు ప్రమాణికాలు కావని తెలిపారు. దేశంలోనే వ ృద్ధులకు పెన్షన్ పథకాన్ని అమలు చేసిన మొట్టమొదటి ముఖ్యమంత్రిగా కూడా ఆయన ప్రసిద్ధికెక్కారన్నారు. రాష్ట్ర మంత్రిగా ఆయన సుపరిపాలనానుభవాన్ని గుర్తించిన ప్రభుత్వం వివిధ శాఖలకు ఆయనకు మంత్రిగా బాధ్యతలను రెట్టింపు చేసిందన్నారు. ఇలా అంచెలంచెలుగా ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి పదవిని అధిరోహించిన నాయకుడుగా దామోదరం సంజీవయ్య దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రాష్ట్ర మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ మల్లేశ్ మాట్లాడుతూ.. అట్టడుగు వర్గ ప్రజలపై వివక్షత అధికంగా ఉన్న ఆ రోజుల్లో అస్ప ృశ్యత వేళ్లూనుకుని ఉన్న ఆ రోజుల్లో.. ఉన్నత పదవిని అధిరోహించి పరిపాలన చేసే అవకాశం దామోదరం కు దక్కిందంటే.. ఆయనలో సుగుణాలు, సౌమ్య శీలత, నిరాడంబర తత్వం, విద్యా, వివేకం, ఉన్నత ఆశయం, లక్ష్య సాధన, నాయకత్వ లక్షణాలే.. కారణం అన్నారు. ఆయన ఆయన జీవితం దళిత సామాజిక వర్గానికే కాకుండా.. యావత్ భారతవనికే ఆదర్శం అన్నారు. ఎస్సి కార్పోరేషన్ డైరెక్టర్ అనిత మాట్లాడుతూ... నేటి విద్యార్థులు మన దేశ స్వాతంత్ర్య సమరయోధులు, శాస్త్రవేత్తలను, మహనీయులను, సమాజానికి సేవకులనందించిన ప్రతి ఒక్కరినీ స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. మానవ విలువలకు పెద్దపీట వేసిన దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య నేటి తరానికి ఎంతో సూార్తిదాయకం అని, ఆయన దళిత.ప్రజల మేల్కొలుపుకు ఆదర్శ మూర్తి ఆన్నారు. కార్యక్రమంలో ముందుగా.. వేదికను అలంకరించిన ప్రముఖులు, ప్రత్యేక అతిధులు దామోదరం సంజీవయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళు ృ అర్పించారు. తదనంతరం.. జ్యోతి ప్రజ్వలన, ప్రార్ధనా గీతంతో... సభ కొనసాగింది. కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ ఉద్యోగులు, కలెక్టరేట్ సెక్షన్ల సూపరింటెండెంట్లు, సిబ్బంది, దళిత నాయకులు, పలువురు విద్యార్థులు తదితరులు హాజరైయ్యారు.

## రోడ్డు భద్రత మనందరి బాధ్యత
## మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శిశిర దీప్తి



**ఆదోని ప్రతినిధి,పల్లె వెలుగు:ఫిబ్రవరి 14.06.2025** రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శిశిర దీప్తి అన్నారు.శుక్రవారం ఉదయం మండలంలోని పెద్దతుమలంలోని నేషనల్ స్కూల్ లో రోడ్డు భద్రత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందరరేగా శిశిర దీప్తి మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారు మాత్రమే వాహనాలు నడపాలని లేని సమక్షంలో వారి తల్లిదండ్రులకు శిక్ష తప్పదు అని పేర్కొన్నారు. అదే విధంగా ప్రతిఒక్కరు రికార్డులను తప్పకుండా చూపించాలని లేని యడల అలాంటి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.ముఖ్యంగా ప్రతిఒక్క టూవీలర్ వాహనాలు హెల్మెంట్ తప్పకుండా పెట్టుకోవాలని కోరారు..ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ క ృష్ణమూర్తి మరియు ఆర్టీఓ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాల పంపిణి



**కొత్తపల్లి : పల్లె వెలుగు** స్థానిక కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు జిల్లా అందత్వ - నివారణ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి అద్దాల పంపిణి కార్యక్రమం సర్పంచ్ లక్ష్మీదేవి, వైద్యాధికారి దీపానాగవేణిల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడంతో ద ృష్టిలోపాలను అధిగమించ వచ్చునన్నారు. ద ృష్టి లోపనివారణకు పాలు, గుడ్డు, ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవాలని సూచించారు. తొలి దశలోనే ద ృష్టి లోపాన్ని గుర్తించాలని, లోపం ఉన్నవారు కంటి ఆద్దాలను క్రమం తప్పకుండ వాడాలన్నారు. ఇంతకు మునుపు కంటి పరీక్షలు చేసి ద ృష్టి లోపం ఉన్న విద్యార్థులను గుర్తించామన్నారు. వారికి కంటి అద్దాలు రావడంతో పంపిణి చేశామన్నారు ఇక్కడే కాకుండా మండలంలోని దుద్యాల, గోకవరం, ముసలమడుగు. గువ్వలకుంట్ల కొక్కెరంచ, నాగంపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో ద ృష్టిలోపం ఉన్న విద్యార్థులకు పంపిణి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కంటివైద్యనిపుణులు షేక్షావలీ, ఉపాధ్యాయులు రామలక్ష్మి, హెల్త్ సూర్వైజర్ దేవకరుణమ్మ, టీబీ సూపర్ వైజర్ చెరుకు రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ జ్యోతి, లక్ష్మి, ఆశ కార్యకర్తలు సుజాత, సుశీల,సోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు..





**ఎమ్మెల్సీ ఎన్నికలను**
**సమర్ధవంతంగా నిర్వహించాలి..**
**ఎన్నికల నిర్వహణలో**
**నిస్పక్షపాతంగా వ్యవహరించాలి..**
**ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా**
**కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**

**ఏలూరు, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి,14 పల్లె వెలుగు** ఫిబ్రవరి 27న జరిగే తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నిక ప్రక్రియ స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేందుకు అధికారులు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై శుక్రవారం ఏలూరు కలెక్టరేట్ గౌతమీ సమావేశమందిరంలో రిటర్నింగ్ అధికారి కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి. విశ్వేశ్వరరావుతో కలిసి సమీక్షించారు. ఈనెల 27వ తేదీ పోలింగ్ రోజున అనుసరించాల్సిన విధానం, వెబ్ కాస్టింగ్, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూం కి తరలించడం, రిసెప్షన్ సెంటర్లు, రూట్ అధికారులు, పోలీస్ బంధోబస్తు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, బ్యాలెట్ పేపర్లు, ఎంసిసి,ఎంసిఎంసి, పోస్టల్ బ్యాలెట్లు, వంటి ఏర్పాట్లపై చర్చించారు. ఈనెల 27వ తేదీన పోలింగ్ కు ముందు నిర్వర్తించాల్సిన విధి విధానాలను, 27వతేదీ పోలింగ్ ప్రారంభం నుంచి చివరివరకు ఎటువంటి తప్పులకు తావులేకుండా స్వేఛ్చాయుత వాతావరణం ఎన్నిక జరిగేందుకు క ృషిచేయాలన్నారు. ఆరు జిల్లాల పరిధిలో జరిగే ఈ పట్టభద్రుల ఎన్నికల్లో మొత్తం 35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. ఏలూరు జిల్లాలో 87 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలింగ్ సిబ్బందికి నిర్ధేశించిన ప్రాంతంలో ఈనెల 26వ తేదీ ఉదయం నుంచి పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ మొదలవుతుందన్నారు. గుంటూరు, క ృషా? జిల్లా పట్టభద్రులకు సంబంధించి నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ చేపట్టాలన్నారు. పివో, ఏపివోలకు 2వ విడత శిక్షణా కార్యక్రమాన్ని ఈనెల 22వ తేదీన నిర్వహించాలన్నారు. మార్చి 3వ తేదీన నిర్వహించే కౌంటింగ్ ఏర్పాటుపై కూడా సమీక్షించారు. సమావేశంలో జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం. ముక్కంటి, డ్వామా పిడి వెంకట సుబ్బారావు, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజరు వి. శ్రీలక్ష్మి, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, ఎల్డిఎం డి. నీలాధ్రి, డిసివో శ్రీనివాస్, జిల్లా ఖజానా అధికారి టి. క ృష?, ఉద్యాన శాఖ డిడి రామ్మోహన్, ఆర్ అండ్ బి ఎస్ఇ జాన్ మోషే, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. క ృపావరం, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్య జీవితం స్ఫూర్తిధాయకం..
## ఆదర్శప్రాయులు దామోదరం సంజీవయ్య..
### జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి.




**ఏలూరు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి, 14 పల్లె వెలుగు** నిజాయితీకి, నిరాడంబరత్వానికి, విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య అందరికి ఆదర్శప్రాయులని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జన్మదినోత్సవం సందరరేగా సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందరరేగా జెసి ధాత్రిరెడ్డి మాట్లాడుతూ అత్యున్నత వ్యక్తిత్వం, ఉన్నత విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య అందరికీ ఆదర్శప్రాయులని ఆమె కొనియాడారు. రాష్ట్ర ప్రప్రధమ దళిత ముఖ్యమంత్రి సంజీవయ్య జాతికి చేసిన సేవలను కొనియాడారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని నిరోధక శాఖను ఏర్పాటు చేశారన్నారు. వారి జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం మన అందరికి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ జెడి వి. జయప్రకాష్, సెట్ వెల్ సిఇఓ ప్రభాకరరావు, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. క ృపావరం, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు



# పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు..





**మార్చి 17 నుండి 31 వరకు 10 వ**
**తరగతి పరీక్షలు..**
**జిల్లాలో 133 కేంద్రాల్లో హాజరు కానున్న**
**25,179 మంది విద్యార్థులు..**
**ఎక్కడా కాపీయింగ్ జరగకుండా**
**చర్యలు తీసుకోవాలి..**
**133 కేంద్రాల వద్ద 163-బి సిఆర్ పిసి**
**సెక్షన్ అమలు చేయాలి..**
**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**

**ఏలూరు, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి,14: పల్లె వెలుగు** పదో తరగతి పరీక్షల నిర్వహణకోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పదో తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 17 నుంచి మొదలయ్యే పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్షా పత్రాలు భద్రపర్చే కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మార్చి 17 నుండి 31 వరకు 10 వ తరగతి రెగ్యులర్ వారికీ , 17 నుండి మార్చ్ 28 వరకు ఓపెన్ స్కూల్స్ విద్యార్థులకు 10 వ తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుండి 12.45 వరకు జరుగుతాయన్నారు. రెగ్యులర్, ప్రైవేటు కలిపి జిల్లాలో 133 కేంద్రాల్లో 25,179 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఓపెన్ స్కూల్స్ నుండి 793 , మంది విద్యార్థులకు గానూ 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. . విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరీక్షల సమయంలో అవసరమగు బస్సులను నడపాలని, సంబంధిత సమయాలను ముందుగా పత్రికా ముఖంగా తెలియజేయాలని ఆర్.టి.సి అధికారులను ఆదేశించారు. ఈ పరీక్షలు కట్టుదిట్టంగా, ఎక్కడా కాపీ జరగకుండా నిర్వహించాలని తెలిపారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను, డిపార్ట్మెంటల్ అధికారిని నియమించాలని, 6 ఫ్లయింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేయాలనీ సూచించారు. అన్ని కేంద్రాల వద్ద 163-బి సిఆర్ పిసి సెక్షన్ అమలు చేయాలని, జెరాక్స్ కేంద్రాలను, నెట్ సెంటర్లను మూసి వేయాలని తెలిపారు. 11 రూట్ లను ఏర్పాటు చేసి రూట్ ఆఫీసర్లును నియమించాలన్నారు. పరీక్షా కేంద్రాలతోపాటు స్పాట్ వాల్యూయేషన్ కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులకు, తాగు నీరు, పారిశుధ్యం ఏర్పాటు చేయాలనీ మున్సిపల్ కమీషనర్లకు, డి.పి.ఓ కు ఆదేశించారు పరీక్షా కేంద్రాల వద్ద, స్పాట్ వాల్యూయేషన్ కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు లను నిర్వహించి అత్యవసర మందులను సిద్ధంగా ఉంచాలని డి.ఎం.హెచ్.ఓ కు సూచించారు. ఈ సమావేశం లో అడిషనల్ ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు, డి.ఆర్.ఓ వి. విశ్వేశ్వరరావు, డి.ఈ.ఓ వెంకటలక్ష్మమ్మ, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, ఉప రవాణా కమీషనరు షేక్ కరీమ్, జిల్లా ఖజానా అధికారి టి. క ృష?, డి.ఎం.హెచ్.ఓ డా. ఆర్. మాలిని, ఆర్.టి.సి. డిఎం. బి. వాణి, పోలీస్, విద్యుత్ శాఖల అధికారులు, ఆర్.ఐ.ఓ , పోస్టల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి



## జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

కడప, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 14 పల్లె వెలుగు జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సజావుగా, ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి.. డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప నగర కమీషనర్ మనోజ్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు నిర?యించిన షెడ్యూలు ప్రకారం.. ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం కోర్సులకు సంబంధించి మార్చి 1వ తేదీ నుండి మార్చి 20వ తేదీ వరకు పబ్లిక్ థియరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా తేదీల్లో ఉదయం 9 నుండి 12 వరకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 64 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగిందన్నారు. అన్ని ప్రయివేటు కళాశాలలను సెన్సిటీవ్ కేంద్రాలుగా గుర్తించి.. ఆయా కేంద్రాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలను అమర్చడం జరుగుతుందన్నారు. ఆయా కేంద్రాల వద్ద గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయాలనీ పోలీస్, రెవిన్యూ అధికారులకు సూచించారు. పరీక్ష ప్రారంభానికి అర్ధ గంట ముందు నుండి పరీక్ష పూర్తయ్యే వరకు విద్యుత్ నిరంతరాయంగా సరఫరా చేయాలని, విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పరీక్ష సమయాల్లో విద్యార్థులకు రవాణా వ్యవస్థ అనుకూలంగా ఉండేలా ఉదయం 6 నుండి 8 గంటల మధ్యలో బస్సులను అన్ని రూట్లలో నడపాలని, పరీక్ష పూర్తి అయ్యాక కూడా బస్సు సౌకర్యం ఉండేలా చూడాలని ఆర్.టి.సి అధికారులను ఆదేశించారు. ఆ సమయాల్లో ఎక్కడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలన్నారు. మాస్ కాపీయింగ్ కు పాల్పడే అవకాశాలు ఎక్కడా లేకుండా జాగ్రత్త వహించాలని, ఈ విషయంలో కళాశాలల యాజమాన్యం, సిబ్బంది అత్యంత జాగ్రత్త వహించాలన్నారు. ఏ చిన్నపాటి పొరపాట్లు జరిగినా.. సంబంధిత బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద తాగు నీటిని ఏర్పాటు చేయాలనీ మున్సిపల్ అధికారులకు, అత్యవసర



మందులతో పాటు ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకుని ప్రధమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఆర్.ఐ.ఓ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ.. ఈ పరీక్షల కోసం 3 ఫ్లైయింగ్, 5 పెయిర్ల సిట్టింగ్ స్క్వాడ్లను, 64 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 64 మంది డిపార్టుమెంటల్ అధికారులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా.. ముందస్తు చర్యల్లో భాగంగా పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ కేంద్రాలను పూర్తిగా మూసి వేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. పరీక్షల నిర్వహణకు రెవెన్యూ, పోలీస్ అధికారుల సహకారం ఎంతైనా అవసరం అని, అందుకోసం సంబందిత శాఖల అధికారులు సహకరించాలని ఆయన కోరారు. సమావేశంలో విద్యాశాఖ, పోలీస్, ఏపీఎస్ ఆర్.టి.సి, విద్యుత్, వైద్య శాఖల అధికారులు పరీక్షల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

## - ఎంపిడిఓ దాసరి మేరి

కొత్తపల్లి: పల్లె వెలుగు మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహించే ఆధార్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ మేరి శుక్రవారం తెలిపారు. మండలంలో దుద్యాల-2, గోకవరం సచివాలయాల పరిధిలో రెండు బృందాలను ఏర్పాటు చేసి ఆధార్ క్యాంప్లను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దుద్యాల -2 క్రింద ఎదురుపాడు 18, కొక్కెరంచ 19, దుద్యాల1 20, నందికుంట 21 తేదిలలో, గోకరవరం సెక్టార్ క్రింద ఎర్రమఠం గ్రామ పంచాయతీలో 18,19,20, ముసలిమడుగు గ్రామంలో 21 వతేదిలలో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఆధార్ కార్డులు చేర్పులు, మార్పులు, బయోమెట్రిక్ అథెంటికేషన్ చేసుకొనుటకు స్పెషల్ మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

# కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలి.



కర్నూలు పల్లె వెలుగు..కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని యస్సీ ,యస్టీ, బిసి, మైనార్టీ ,మహిళా ఐక్య వేదిక డిమాండ్ చేసింది.ఆంధ్రప్రదేశ్ మొదటి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతిని పురస్కరించుకుని యస్సి,యస్టీ,బీసీ,మైనారిటీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది.విజయలక్ష్మి స్థానిక చెక్ పోస్ట్ సర్కిల్ నందు దామోదరం సంజీవయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందరరేగా మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది.విజయ లక్ష్మి మాట్లాడుతూ నీతి నిజాయితీకి మారుపేరు దామోదరం సంజీవయ్య అని, ఇప్పటి ముఖ్యమంత్రులు దామోదరం సంజీవయ్యను ఆదర్శంగా తీసుకోవాలని ఆమె అన్నారు. కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో యస్సి,యస్టీ,బీసీ,మైనారిటీ మహిళా ఐక్య వేదిక కర్నూలు జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధా మరియు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు ఆకుతోట పద్మావతి, షేకున్ బి లు పాల్గొన్నారు.

# నిజాయితీ, నిరాడంబరత్వ విలువలకు మారుపేరైన మహనీయుడు దామోదరం సంజీవయ్య

### దామోదరం సంజీవయ్య గారి 105 వ జయంతి .

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

కర్నూలు పల్లె వెలుగు ...నిజాయితీకి, నిరాడంబరత్వానికి, విలువలకు మారుపేరైన మహనీయుడు దామోదరం సంజీవయ్య అని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మహనీయుడి చిత్రపటానికి జిల్లా ఎస్పీ పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. దామోదరం సంజీవయ్య జీవిత ప్రస్థానం ఆద్యంతం స్ఫూర్తిదాయకం, ఆదర్శనీయమన్నారు. దామోదరం సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14వ తేదీన కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలోని పెద్దపాడులో జన్మించారని, దామోదరం సంజీవయ్య చదువుతోపాటు సాహిత్య, సాంస్కృతిక రంగాలలోనూ రాణించారన్నారు.రాష్ట్ర మంత్రిగా, ఆంధ్ర రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా సేవలు అందించారని కొనియాడారు. చిన్న వయసులోనే ముఖ్యమంత్రి పదవిని అలంకరించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. వితంతువులు, వృద్ధులకు పింఛన్ ఇచ్చే విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టడానికి, ప్రజల ఇబ్బందులు తొలగించడానికి ఏ.సి.బి. వ్యవస్థను స్థాపించారన్నారు.ప్రజా సంక్షేమం అమలులో అందరి మన్ననలను పొందారన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష?మోహన్, డిఎస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# కోళ్ల వ్యర్థాల బండ్ల తనిఖీ..
# మర్రిపాడు పశుసంవర్ధక సహాయకులు.



మర్రిపాడు ఫిబ్రవరి 14 పల్లె వెలుగు.: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా మరియు కడప జిల్లా బార్డర్ సరిహద్దులో పెద్ద పోలు కుంట చెక్ పోస్ట్ వద్ద బ్లడ్ ఫ్లూ వైరస్ మీద కోళ్ల వ్యర్థాలను మరియు కోళ్ల బండ్లను ఆపి మర్రిపాడు మండల పశుసంవర్ధక సహాయకులు తనిఖీ చేయడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ చనిపోయిన కోళ్లను బండ్లను ఆపివేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా ల్యాబ్ ఏడి,కడప జిల్లా బద్వేల్ ఏడి, నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం పశుసంవర్ధక సహాయకులు,బుధవాడ పశు సంవర్ధక సహాయకులు రాచాల శ్రీనివాసులు, పడమటి నాయుడు పల్లి పశుసంవర్ధక సహాయకులు ఎస్కె ముజమిల్ పాల్గొన్నారు.




# పాఠశాలల అభివృద్ధి రివ్యూ మీటింగ్ నిర్వహించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 14 . పల్లె వెలుగు ):నంద్యాల స్థానిక కల్పనా సెంటర్ మంత్రి ఫరూక్ స్వగృహం నందు పాఠశాలల అభివృద్ధి కొరకు ఏర్పాటుచేసిన రివ్యూ మీటింగ్ లో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ విద్యా శాఖ అధికారులకు తగిన సూచనలు సలహాలు తెలియజేశారు.ఈ సందరరేగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఐన సందరరేగా విద్యాశాఖ అధికారులకు నంద్యాలలో ప్రభుత్వ జవహర్ నవోదయ స్కూల్ ను , కేంద్రీయ విద్యాలయమును , జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్ ని ఏర్పాటు చేయడానికి ప్రపోజల్స్ తయారు చేయాలని తెలియజేశారు వాటిని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి దృష్టికి తీసుకొని వెళ్లి జిల్లాకు మంజూరు అయ్యేలా చేస్తానని తెలిపారు .అదేవిధంగా నంద్యాల పలు ఏరియాలలో పెండింగ్లో ఉన్న పనులకు ప్రపోజల్స్ పంపించడం జరిగిందని అవి వచ్చిన వెంటనే ఆ పనులను పూర్తి చేస్తామని తెలియ జేశారు అలాగే గోస్పాడు మండలం నంద్యాల మండలం లలో కూడా కొన్ని స్కూళ్లలో అభివృద్ధి పనులు చేయడానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని తెలియజేశారు అలాగే అక్కడ ఉన్నటువంటి పెండింగ్ పనులను కూడా పూర్తి చేయడానికి ప్రపోజల్స్ ని విద్యాశాఖ కి పంపించడం జరిగిందని అనుమతులు వచ్చిన వెంటనే పనులను పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి ఫరూక్ తెలియజేశారు . ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు ప్రేమంత్ కుమార్ , అస్మద్దీన్ , బ్రహ్మం నాయక్ , జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు



# శాంతిరామ్ ఈఈఈ విద్యార్థులకీ ద్వితీయ బహుమతి



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 14 . పల్లె వెలుగు.:నంద్యాల శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాలలోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన షేక్ మహమ్మద్ వసీం మరియు మోహన్ అనే విద్యార్థులు ఆర్.జి.ఎం. ఇంజనీరింగ్ కళాశాలలో చెరిగిన జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం ప్రవాహ- 2 కే 25 లో పేపర్ ప్రెజెంటేషన్ ఈవెంట్ లో "వైర్ లెస్ మానిటరింగ్ అండ్ ఆటోమేటిక్ సిలిండర్ బుకింగ్ సిస్టమ్" అనే అంశం పైనా ప్రసంగించి ద్వితీయ బహుమతిని అందుకునట్టు కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.సుబ్రహ్మణ్యం తేలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.సుబ్రహ్మణ్యం విద్యార్థులను అభినందిస్తు, అందరు విద్యార్థులు ఇలాంటి సాంకేతిక విద్యావికాసాల్లో మరియు అన్నిరంగాలలోను చురుకుగా పాల్గొంటూ మర్రిన్ని విజయాలతో విజయపథంలో కొనసగలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విభాగాదిపతి డాక్టర్.ఎం.వై. వీరేష్, మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# దామోదర సంజీవయ్య 104వ జయంతి వేడుకలు

### -పేద దళిత వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య

### -దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయం

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాలి

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 14 . పల్లె వెలుగు :పేద దళిత వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య అని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి కొనియాడారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాల్లో ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 104వ జయంతి సందరాన్నే పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష? చరణ్, డిఆర్ఓ రాము నాయక్, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవికాంత్ బాబు, కాసన్న, రమేష్ నాయక్, బాల నాగన్న, మురళి దళిత సంఘాల నాయకులు కొమ్ము పాలెం శ్రీనివాస్, సతీష్ కుమార్, దండు వీరయ్య, చిటికెల సలోమి, సఫాయి కర్మచార కమిటీ సభ్యులు చెన్నమ్మ, మహేశ్వరమ్మ, రవికుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కర్నూలు జిల్లా పెదపాడు గ్రామంలో జన్మించిన తొలి రాష్ట్ర ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య దళిత పేద వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మహనీయ వ్యక్తి అని కొనియాడారు. పేద ప్రజల జీవన ప్రమాణాల పెంపుకు ఆనాడే అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి అమలుకు కృషి చేసిన దామోదరం సంజీవయ్య చిరస్మరణీయులన్నారు. కర్నూలు జిల్లాలో నీటి వనరుల సంరక్షణకు ఆరోజుల్లోనే గాజులదిన్నె ప్రాజెక్టు, వరదరాజస్వామి గుడి ప్రాజెక్టులకు రూపకల్పన చేసి సాగు, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చేశారని కలెక్టర్ వివరించారు. కార్మిక శాఖ మంత్రిగా, పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో అనేక వినూత్న సంస్కరణలను ప్రవేశపెట్టి కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయడంతో పాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమల పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి కృషి చేశారని కలెక్టర్ తెలిపారు. నీతి, నిజాయితీ, స్వశక్తితో ఉన్నత పదవులను అధిరోహించి స్ఫూర్తిదాయకమైన వ్యక్తిగా ప్రజల్లో నిలిచారన్నారు దేశ, రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేయడంతో పాటు పేద ప్రజల జీవన ప్రమాణాల పెంపుదలకు అనేక సంస్కరణలను తీసుకొచ్చారన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఉండి దేశ భవిష్యత్తు కోసం కీలకపాత్ర పోషించారని కలెక్టర్ తెలిపారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్ లో సేకరించిన భూములు పేద రైతుల సాగు కోసం మాత్రమే ఇచ్చామని క్రయవిక్రయాలు జరుపుకునేందుకు అవకాశం లేదని ఈ విషయం ప్రజల్లోకి వెళ్లే చూడాలని సంఘాల నాయకులను కలెక్టర్ కోరారు. కుల ధృవీకరణ రద్దు అంశంపై చట్ట పరంగా అనేక చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. దళిత సంఘాల నాయకులు దామోదరం



సంజీవయ్య గురించి అనే విషయాలు వెల్లడించి భావితరానికి గుర్తు చేశారని ఈ సందరరేగా కలెక్టర్ తెలిపారు.జాయింట్ కలెక్టర్ సి. విష? చరణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం వచ్చిన తర్వాత దళితుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి దామోదరం సంజీవయ్యని అన్నారు. కష్టకాలంలో విద్యాభ్యాసాన్ని కొనసాగించి అనేక సవాలను ఎదుర్కొని తొలి దళిత ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన వ్యక్తి కాకుండా భారత ప్రభుత్వంలో కార్మిక పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నత పదవులు అలంకరించి దేశానికి అనేక సేవలందించారని కొనియాడారు. అంతకుముందు దళిత సంఘాల నాయకులు దళితుల సంక్షేమం కోసం దామోదరం సంజీవయ్య చేసిన సేవలను వివరించారు.



# ఆకతాయికి 7రోజులు జైలు శిక్ష



మహానంది ఫిబ్రవరి 14 పల్లె వెలుగు. - మహానంది మండలం బుక్కాపురం గ్రామానికి చెందిన ఈశ్వర్ సింగ్ అనే యువకునికి 7 రోజులు జైలు శిక్ష విధించినట్లు మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ 12వ తేదీ రాత్రి మద్యం సేవించి,దారిలో వెళ్లే వారిపట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఉండగా సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి నంద్యాల జేఎఫ్ సీఎం కోర్టుల హాజరుపరుచగా జడ్జి 7 రోజులు జైలు శిక్ష విధించారన్నారు.మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని,చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ



**-రాష్ట న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**-కంటి చూపు మెరుగుపరుచుకోండి**

**- జిల్లా కలెక్టర్**

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 14 . పల్లె వెలుగు కంటి సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులందరికీ కంటి పరీక్షలు నిర్వహించి వక్రీభవన లోపాలు ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం కంటి అద్దాలను పంపిణీ చేస్తుందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శుక్రవారం క్రాంతి నగర్ లోని ఏపీ మోడల్ స్కూల్ లో కంటి అద్దాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డా. మాధవీలత, జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సిసీలియా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఏపీ మోడల్ స్కూల్ లో 3961 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి వక్రీభవన లోపాలున్న 44 మంది విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నామన్నారు. విద్యార్థులు టాబ్ లు, సెల్ ఫోన్లు వినియోగించి కంటి చూపుకు దూరమవుతున్నారని ఆటపాటలు చదువు మీద ఏకాగ్రత ఉంచి చూపును సంరక్షించుకో వాలన్నారు. ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వడం ఆనందంగా ఉందని అదే రీతిలో పిన్నవయసులోనే చూపు మందగించిన విద్యార్థులకు కంటి అద్దాలు ఇవ్వడం బాధాకరంగా కూడ ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19 లక్షల 60 వేల మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలు ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం కంటి అద్దాలను పంపిణీ చేస్తోందన్నారు. దాదాపు 90 వేల మంది విద్యార్థులకు కంటి అద్దాలు ఇవ్వాలని ఆంత్రోపాలజిస్ట్ సూచించారని, ఆ మేరకు ప్రభుత్వం 2.5 కోట్లు ఖర్చుపెట్టి కంటి సమస్యలు ఉన్న విద్యార్థులకు కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ తమ కళ్ళను జాగ్రత్తగా కాపాడుకునేందుకు విద్యార్థులు ఫాస్ట్ ఫుడ్ కు అలవాటు పడకుండా ఏ విటమిన్ గల ఆహార పదార్థాలు, ఆకుకూరలు, పప్పు దినుసులు, గుడ్లు, పాలు,



పండ్లు, చేపలు సేవించాలన్నారు. ఏపీ మోడల్ స్కూల్ లో కంటి సమస్యలు ఉన్న 44 మంది విద్యార్థులకు కంటి అద్దాలు ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో కంటి అద్దాలు లేకుండా ఏ విధంగా ఉండగలమో అన్న ఆలోచన ప్రతి విద్యార్థికి రావాలన్నారు. కంటి చూపు మెరుగుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సైన్సలి లిఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని ఆచరించాలన్నారు. చదువుతోపాటు ఆటపాటల్లో భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని పెంపొందించుకొని అన్ని పోటీ పరీక్షల్లో భాగస్వాములు అయితేనే జీవితంలో రాణించగలుగుతారన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన మాటలు విని చదువు పట్ల శ్రద్ధ వహించాలని కలెక్టర్ హితవు పలికారు

# జాబ్ మేళా ను ప్రారంభించిన టిడిపి రాష్ట యువనాయకుల ఎన్ఎండి ఫయాజ్



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 14 . పల్లె వెలుగు గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని టిడిపి రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ , బొమ్మల సత్రం నందు నిర్వహించిన జాబ్ మేళాకు ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 5 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని 104 ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . అందులో 52 మంది ఉద్యోగ అర్హత సాధించారన్నారు . అలాగే నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు . 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు . ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రివర్యులు నారా లోకేష్ గారు సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.శశికళ , ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న , 36వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతీ ప్రసాద్ , స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్ వలి , అయ్యలూరు త్రిలింగేశ్వర్ రెడ్డి , షేక్ మున్న మరియు ఎస్ఈఈడిఎపి సిబ్బంది పాల్గొనడం జరిగింది

# 10వ తరగతి విద్యార్థులపై శ్రద్ధ పెట్టండి

## కేజీబీవీని ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో జనార్ధన్ రెడ్డి



మహానంది ఫిబ్రవరి 14 పల్లె వెలుగు మహానంది మండలం తిమ్మాపురం గ్రామం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి పి.జనార్ధన్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. శుక్రవారం ఉదయం 7:30 కే కేజీబీవీ వసతిగృహాన్ని పరిశీలిం చారు. విద్యార్థులు తీసుకునే రాగి జావా ,అల్పాహారం గురించి ఆరా తీశారు. విద్యార్థినులతో పాటు అక్కడే ఆయన అల్పాహారం తీసుకున్నారు. వంటగది శుభ్రతను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ పరిశీలించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యాశాఖ విడుదల చేసిన 100 రోజుల ప్రణాళికను క్రమం తప్పకుండా పాటించాలని కోరారు. డీఈఓ ఆకస్మిక తనిఖీలో పాఠశాల పనితీరుపై సంత ృప్తి వ్యక్తం చేసినట్లు మహానంది మండల విద్యాధికారి రామసుబ్బయ్య తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర?త పెంచడానికి క ృషి చేయాలని ఆయన కోరారు.

# రైతు సేవా కేంద్రాలకు రైతులు పరుగులు

## యూనిక్ ఐడి నమోదు కోసం క్యూ పట్టిన రైతన్నలు



జూపాడుబంగ్లా ఫిబ్రవరి 14 పల్లె వెలుగు ప్రభుత్వ పథకాలు రాయితీలు పొందాలంటే రైతులంతా తమ పేర్లను రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకొని యూనిక్ ఐడిని పొందాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. దీంతో రైతులు తమ వివరాలు పట్టుకొని తమ గ్రామంలోని కేంద్రాలకు పరుగులు పెడుతున్నారు. ఆధార్ కార్డు తరహాలో భూమికి ఆధార్ నెంబరు(11 అంకెలతో కూడిన యూనిక్ ఐడి) ఇస్తామని ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. పీఎం కిసాన్ ,అన్నదాత సుఖీభవ, సున్నా వడ్డీ, బ్యాంకుల ద్వారా రుణాలు, పొందటానికి ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంటల బీమా పథకం, ఇన్ పుట్ సబ్సిడీలు, సబ్సిడీపై ఎరువులు విత్తనాలు, పురుగుమందులు, వంటి వాటిని సహకార సంఘాలు రైతు సేవా కేంద్రాల నుంచి పొందాలన్నా ఈ నెంబరు తప్పనిసరి చేశారు. ప్రతి రైతు సంబంధిత పాస్ పుస్తకంలో ఉన్న భూ ఆధార్ కార్డు జారీ చేయనున్నారు. ఇందుకు రైతులు ప్రస్తుతం ఉన్న ఆధార్ కార్డుతో లింక్ అయినా ఫోన్ నెంబర్ను తీసుకొని వెళ్ళాలి. ఓటిపి బయోమెట్రిక్ ఆధారంగా ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ప్రస్తుతం ఆధార్ కార్డు జిరాక్స్, భూమి పట్టాదారు పాస్ పుస్తకము, మొబైల్ నెంబర్ తో రైతు సేవా కేంద్రాలకు రావాలని అధికారులు తెలిపారు. రైతులందరూ వెంటనే ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో పేరును నమోదు చేసుకోవాలి లేని పక్షంలో ప్రభుత్వం అందించే పథకాలు ప్రయోజనాల పొందే అవకాశం కోల్పోతారన్నారు. ఇప్పటివరకు తాటిపాడు గ్రామంలో 130 మంది రైతులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. అయితే ప్రభుత్వ పథకాలు సదుపాయాలు రైతుల కోసం యూనిక్ ఐడి తీసుకోక తప్పడం లేదని రైతులు వాపోతున్నారు . ఈనెల ఫిబ్రవరి28, లోపల నమోదు చేసుకోవాలి. అని తెలిపారు.

# రోడ్డు భద్రత మనందరి బాధ్యత

## మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవి శంకర్ నాయక్



ఆళ్లగడ్డ ప్రతినిధి, పల్లె వెలుగు :ఫిబ్రవరి 14. రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్రవిశంకర్నాయక్ అన్నారు. శుక్రవారంఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్, ప్రజ్ఞ హై స్కూల్ రోడ్డు భద్రత గురించి విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు . ఈ పరీక్షలో ప్రథమ జోయల్ జస్విత్ రాజు ద్వితీయ భావన త ృతీయ నాగ మౌనిక విద్యార్థులను ఎంపిక చేశారు వీరందరికీ బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిశంకర్ నాయక్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారు మాత్రమే వాహనాలు నడపాలని లేని సమక్షంలో వారి తల్లిదండ్రులకు శిక్ష తప్పదు అని పేర్కొన్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరు రికార్డులను తప్పకుండా చూపించాలని లేని యడల అలాంటి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా ప్రతిఒక్క టూవీలర్ వాహనాలు హెల్మెంట్ తప్పకుండా పెట్టుకోవాలని ఆయన కోరారు.. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్టీఓ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# 22 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ



మహానంది ఫిబ్రవరి 14 పల్లె వెలుగు :- మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ఆర్.వెంకటరమణ ఆదేశాల మేరకు,జిల్లా అందత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శుక్రవారం జిల్లా అందత్వ నివారణ సంఘం కంటి వైద్యాధికారి జి.క ృష?మోహన్ రెడ్డి ద ృష్టిలోపం గల 22 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా 1,68, 996 పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి,వారిలో 21,969 మందికి కంటి సమస్యలు ఉన్నట్లు నిర్ధారించి,వారిలో 3,961 మందికి ద ృష్టిలోపం ఉన్నట్లు గుర్తించి, వారికి ఉచితంగా కంటి అద్దాలు సరఫరా చేయడం జరిగిందన్నారు. కంటి ద ృష్టిలోపాలు నివారించాలంటే,విద్యార్థులు 25 నుంచి 30 సెంటీమీటర్ల దూరంలో మంచి వెలుతురులో,పుస్తకాలను చదువుకోవాలన్నారు. విద్యార్థులు టీవీలు,ల్యాప్ టాప్,ఆండ్రాయిడ్ సెల్ ఫోన్స్ ,ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ లను ఎక్కువ సమయం ఉపయోగించరాదన్నారు. దీనివలన కంటిలో ఒత్తిడి పెరిగి ద ృష్టి సమస్యల ఏర్పడతాయని తెలిపారు. గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్.ఎం.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులలో కంటి సమస్యలు నివారించాలంటే,ఆకుపచ్చని ఆకుకూరలు, కూరగాయలు, పోషకాహార విలువలు కలిగిన పదార్థాలను ఆహారంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవణమ్మ,టిడిపి నేతలు గంగవరపు శశికళ కొండారెడ్డి,ఉమామహేశ్వర్ రెడ్డి,శ్రీశైలం దేవస్థానం మాజీ ధర్మకర్త రవి స్వామి,సిహెచ్ఓ నాగమల్లేశ్వరి ,ఎంపి హెచ్ ఎస్ లక్ష్మీదేవి,ఏఎన్ఎం దుర్గాదేవి,ఆశా కార్యకర్తలు,ఉపాధ్యాయులు రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్సవరణ బిల్లుకు వ్యతిరేక ధర్నా..




వెలుగోడు ఫిబ్రవరి 14 పల్లె వెలుగు వెలుగోడు పట్టణం నందు ఎస్ డి పి ఐ పార్టీ ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ బిల్లు కు వ్యతిరేకంగా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందిలి. పార్లమెంట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ సవర ణ చట్టం బిల్లును ప్రవేశపెట్టింది. కావున ప్రతి ఒక్కరూ ఈ బిల్లును వ్యతిరేకించాలని ఎస్ డి పి ఐ పార్టీ డిమాండ్ చేసింది. వెంటనే వక్ఫ్ బిల్ ను ఆపకపోతే , బిల్ కు మద్దతు ఇచ్చే వారికి ఒక్క ముస్లిం ఓటు కూడా పడకుండా ఎస్ డి పి ఐ పార్టీ నిరంతరం క ృషి చేస్తుందని ఎస్ డి పి ఐ శ్రీశైలం అసెంబ్లీ ప్రెసిడెంట్ ఆరిఫ్ హుస్సేన్ గారు తెలిపారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి "నారా చంద్రబాబు నాయుడు గారు" రాజ్యాంగ విరుద్ధమైన ఈ బిల్లు ను వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ శ్రీశైలం అసెంబ్లీ జనరల్ సెక్రటరీ గౌస్ మొహిద్దీన్ , నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ మహేబూబ్ బాష, శ్రీశైలం అసెంబ్లీ సెక్రటరీ తౌసీఫ్ , కోశాధికారి మొయిన్,పార్టీ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

# సంజీవయ్య సేవలు మరువలేనివి



కొత్తపల్లి:( పల్లె వెలుగు ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొదటి దళిత ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య చేసిన సేవలు మరువలేనివని ఇన్చార్జ్ ఈఓఆర్డీ పార్ధసారథి, సర్పంచులు నక్క విజయ్కుమార్, లక్ష్మీదేవి. పంచాయతీ కార్యదర్శులు చిన్నస్వామి, చాందీనిలు అన్నారు. శుక్రవారం సంజీవయ్య జయంతి సందర్భంగా కొత్తపల్లి, గువ్వలకుంట్ల సచివాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ప్రొవిజనల్ పార్లమెంట్ సభ్యుడుగా, మద్రాసు రాష్ట్ర శాసనసభ్యుడు. మున్సిపల్,సహకార శాఖా మంత్రిగాఆంధ్రరాష్ట్రఆరోగ్యహరిజనోద్ధరణ,పునరావాస శాఖ మంత్రి గా, రవాణా, వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగా విధులు నిర్వహించారన్నారు. అదేవిధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శ్రమ స్థానిక స్వయం పరిపాలనా శాఖ మంత్రి, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమం త్రిగా, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా, కేంద్ర శ్రమ, ఉద్యోగశాఖామంత్రి, పరిశ్రమల శాఖా మంత్రిగా విధులు నిర్వర్తించాడని కొనియాడారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉండి ఎటువంటి అవినీతికిపాల్పడకుండాపనిచేసినగొప్పవ్యక్తి అన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దామోదరం సంజీవయ్య దేశ సేవను దళిత జనోద్ధరణను స్మరించుకుందాం: సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 14 పల్లె వెలుగు నిజాయితీకి, నిరాడంబరత్వానికి, విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీఎం మాట్లాడుతూ దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా పనిచేసిన సంజీవయ్య గారి జీవిత ప్రస్థానం ఆద్యంతం సూర్తిదాయకం, ఆదర్శనీయం. ఆ మహానుభావుని జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం తెలుగుజాతికి గర్వకారణం. దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయన దేశసేవను, దళిత జనోద్ధరణను స్మరించుకుందాం - ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు

# అవసరం మేరకు యూరియా..

## అందుబాటులో ఎరువులు.. ఏఓ పవన్ కుమార్..



వెలుగోడు ఫిబ్రవరి 14 పల్లె వెలుగు : వెలుగోడు మండలం స్థానిక రైతు సేవా కేంద్రం మరియు సొసైటీ నందు యూరియా పంపిణీని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పర్యవేక్షించారు. వారు మాట్లాడుతూ.. వెలుగోడు మండలం సాధారణ విస్తీర?ం 9600 ఎకరాలు మించి 10560 ఎకరాలు రైతులు సాగు చేశారు, బీడు భూములో సైతం వరి పంట సాగు చేశారు కావున మండలానికి కేటాయించిన ఎరువులు అవసరం మేరకే యూరియాని వాడాలని అతిగా యూరియా వేసిన పంటకు చీడ పురుగులు తెగుళ్లు సోకి నష్ట కలుగుతుందని రైతులకు ఏవో తెలిపారు. ఇప్పటివరకు మండలానికి 1280 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు పంపిణీ చేయడమైనది. ఇంకా 110 మెట్రిక్ టన్నుల యూరియా మండలానికి రానున్నది కావున రైతులు ఆందోళన చెందవద్దని అవసరం మేరకు యూరియా అందుబాటులో ఉంటుందని ఏవో రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామక ృష? నాగమణి వెంకట శివుడు సొసైటీ సీఈఓ జంబులయ్య పలువురు రైతులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ను కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదు

## ప్యాపిలి జనసేన నాయకులు



ప్యాపిలి, ఫిబ్రవరి 14.పల్లె వెలుగు : జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ గురించి ప్యాపిలి మండలం లోని ఒక వాట్సాప్ గ్రూప్ లో పవన్ కళ్యాణ్ ను వ్యక్తిగతం గా దూషించి, కించ పరిచే విధంగా మాట్లాడిన ధనుంజయ అనే వైసిపికి చెందిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేయాలని ఎస్సై నాగార్జున కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నాయకుడు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ గడ్డం బ్రహ్మం, ప్యాపిలి మండల జనసేన నాయకులు మధు నాయుడు,సునీల్, పుల్లయ్య, రంగా రెడ్డి, జయచంద్ర, జమాల్, షాషా , ఓబులేసు, బాలు, మధవస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహానంది లో శ్రీనిధి ఎండీ పూజలు



మహానంది,ఫిబ్రవరి 14 పల్లె వెలుగు :- మహానంది పుణ్యక్షేత్రంలో రాష్ట్ర శ్రీనిధి ఎండీ హరిప్రసాద్ పూజలు నిర్వహించారు. శుక్రవారం స్వామివారి దర్శనానికి వచ్చిన ఆయనకు టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కామేశ్వరీ సహిత మహానందీశ్వర స్వామివార్లకు అభిషేకార్చనలు నిర్వహించారు. ఆలయ ఆనవాయితీ ప్రకారం కళ్యాణ మండపంలో వేదపండితులు నాగేశ్వర శర్మ వేదమంత్రోత్సరణ మధ్య కండువా కప్పి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట ఏజిఎం లు ఉమామహేశ్వర రావు,నాగ ప్రసాద్,తదితరులు ఉన్నారు.

# మహానంది దేవస్థానం ఉద్యోగులు సిబ్బందికి యూనిఫాం పంపిణీ



మహానంది ఫిబ్రవరి 14 పల్లె వెలుగు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని మహానంది దేవస్థానంలో పనిచేసే ఉద్యోగులకు,సిబ్బందికి నూతన యూనిఫాంను ఈవో శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా,మెరుగైన సేవలు అందించాలని ఉద్యోగులకు,సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం శ్రీనివాసులు,దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

# వెలుగోడు మండలంలో యూరియా కొరత...




వెలుగోడు నవంబర్ 14 పల్లె వెలుగు వెలుగోడు మండలంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కొన్ని రైతు సేవా కేంద్రాల్లో యూరియా లేకపోవడంతో బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేయవలసి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారుల కళ్ళు కప్పి కొందరు డీలర్లు యూరియా బస్తాలను పక్కదారి పట్టిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి అధికారులు స్పందించి రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచాలని రైతులకు కోరుతున్నారు..

# వర్మి కంపోస్ట్ యూనిట్ ను పరిశీలించిన డిపిఓ



బనగానపల్లె ఫిబ్రవరి 14 పల్లె వెలుగు కోవెలకుంట్ల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నడపబడుతున్న వర్మి కంపోస్ట్ యూనిట్ను డిపిఓ షేక్ జమివుల్లా శుక్రవారం పరిశీలించారు. వర్మీ కంపోస్ట్ తయారీని పరిశీలించారు అనంతరం స్వచ్ఛ కార్మికులకు పలు విధమైన సూచనలు ఇచ్చారు కార్యక్రమంలో ఈఓ పి ఆర్ డి ప్రకాష్ నాయుడు, గ్రామపంచాయతీ సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

పల్లె వెలుగు



# ఐలాపూర్ కొండయిలో జరిగే జాతరకు హాజరైన మంత్రి సీతక్క



కొండాయి గోవిందరాజులు నాగులమ్మ,సారలమ్మ జాతర కు హాజరై మొక్కులు చెల్లించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

**ములుగు జిల్లా ఫిబ్రవరి 14 పల్లె వెలుగు** కన్నాయి గూడెం మండలం లోని ఐలాపూర్ సమ్మక్క సారలమ్మ జాతర కు హాజరై అలాగే కొండయిలోని గోవిందరాజులు నాగులమ్మ,సారలమ్మ జాతరకు హాజరై మొక్కులు చెల్లించుకున్నా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివ ృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సందరరేగా మాట్లాడుతూ వన దేవతలగా కొలువబడే సమ్మక్క సారలమ్మ ల దీవెనలు ఆశీర్వాదాలు రాష్ట్ర ప్రజల పై ఈ ప్రజా ప్రభుత్వం పై ఉండాలని కోరిన కోర్కెలు తీర్చే తల్లులు సమ్మక్క సారలమ్మ జాతరల అభివ ృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి సారించింది అభివ ృద్ధి చేస్తామని మేడారం జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అదే విధంగా కొండాయి, ఐలా పూర్ బయ్యక్క పేట లో కొలువుదీరిన సమ్మక్క సారలమ్మ జాతరకు నిధులు కేటాయించడం జరిగిందని రాబోయే జాతర లోపు ఇంకా మరిన్ని నిధులు కేటాయించి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## కేజీ రోడ్డు మీదికి వచ్చిన షాపులనుప్రభుత్వ అధికారుల సమక్షంలో తొలగింపు.





**పాములపాడు ఫిబ్రవరి 14 పల్లె వెలుగు**:-పాములపాడు బస్టాండ్ లో కేజీ రోడ్డుపై ఉన్న వ్యాపార సముదాయాన్ని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఎంపీడీవో యన్.చంద్రశేఖర్, తహసిల్దార్- జి.సుభద్రమ్మ ల సమక్షంలో జెసిబి సహకారంతో తొలగించడం జరిగింది. ఈ సందరరేగా ఎంపీడీవో-ఎన్. చంద్రశేఖర్, తహసిల్దార్- జి. సుభద్రమ్మ లు మాట్లాడుతూ మండల కేంద్రమైన పాములపాడు లో కే.జీ.రోడ్డుపైకి, మెయిన్ రోడ్లపైకి వ్యాపార సముదాయాలు, తోపుడు బండ్లు,వాహనాలు పోటాపోటీగా రావడంతో తీవ్ర ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనుక వీరందరికీ స్వఛరేదంగా తొలగించుకోవాలని నోటీసులు పంపించామన్నారు. దీని కారణంగా వ్యాపారస్తులు రేకుల షెడ్లు, బంకులు వెనక్కి పెట్టుకోవడం జరిగిందన్నారు. మిగతా కట్టడాలను జెసిబి సహాయంతో తొలగించి ట్రాఫిక్ సమస్య లేకుండా చేస్తున్నామన్నారు. రోడ్డుకి ఇరువైపులా తొలగించిన స్థలంలో గ్రామ సర్పంచ్ మేకల. భాగ్యమ్మ, పంచాయతీ కార్యదర్శి పి.నాగ శేషులు, సర్పంచ్ కుమారుడు ఏం.రాజశేఖర్ ల ఆధ్వర్యంలో ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు కూర్చోవడానికి బెంచీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ ఈఓఆర్డి- రాములు నాయక్, వీఆర్వో శివన్న, పోలీస్ కానిస్టేబుల్ ఏ.ఖాజా, టావేశ్వరుడు, విలేజ్ సర్వేయర్ పక్కిరయ్య, ఉప సర్పంచ్- జీవన్ రెడ్డి, స్వఛభారత్ సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించి.-రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్

### ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు



**ఉప్పల్ పల్లె వెలుగు: ఫిబ్రవరి 14:** నేడు మరియు రేపు ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రెండు రోజుల పాటు జరగనున్న పదకొండవ ఎడిషన్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2025 టీ20 మ్యాచ్ ల సందరరేగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, వివిధ భాషల సినిమా తారలు పాల్గొనే సెలబ్రిటీ క్రికెట్ పోటీలు కావటం వల్ల భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ద్విచక్ర వాహనాలు మరియు కార్లకు విశాల ప్రాంగణంలో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందరరేగా పరిసరాల శుభ్రతకు సంబంధించిన కేంద్రప్రభుత్వ స్వఛభారత్ పథకం ను ప్రమోట్ చేస్తూ ఏర్పాటు చేసిన హెూర్డింగ్ మీద సీపీ సంతకం చేశారు.



## మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) వెల్‌నెస్ సెంటర్,



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ ఆమోదించిన నోటు మేరకు, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) వెల్‌నెస్ సెంటర్, కూకట్పల్లిలో క్రింద పేర్కొన్న డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి.

**ఖాళీల వివరాలు:** మినీ హబ్ (ఎన్ హెచ్ ఎం) డేటా ఎంట్రీ ఆపరేటర్ - 02 పోస్టులు వెల్‌నెస్ సెంటర్, కూకట్పల్లి
డేటా ఎంట్రీ ఆపరేటర్ 01 పోస్టు

**దరఖాస్తు విధానం:** దరఖాస్తు ఫారం 17.02.2025 సాయంత్రం 5:00 గంటల వరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధికారిక వెబ్‌సైట్ భర్తీ చేసిన దరఖాస్తును సంబంధిత ధ ృవపత్రాల జిరాక్స్ కాపీలను మరియు రూ.500/- డీడీ (జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పేరిట) జతచేసి %ణవీడనూ% కార్యాలయం, %ఖీ1, ×ణూజ%, అంతాయిపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చిరునామాకు సమర్పించాలి. డా. సి. ఉమా గౌరి, %వీదీదీూ, వీణ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి,మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా

## ఆరోగ్యమే మహాభాగ్యం

## కోట్లు పోసిన కొనలేనిది ఆరోగ్యం కార్పొరేటర్.



**కాప్రా ఫిబ్రవరి పల్లె వెలుగు 14:** మాధవ్ బాగ్ ఆయుర్వేదిక్ కేంద్రాన్ని ప్రారంభించిన చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంత శ్రీదేవి యాదవ్. ఆయుష్షుని పెంచేది ఆయుర్వేదం వైద్య శాస్త్రంలో ప్రాచీనమైనది ఆయుర్వేదం కావున మన ఆరోగ్యం మన చేతుల్లోనే.

కోట్లు కోసిన కొనలేనిది ఆరోగ్యం కావున మనందరం ఆరోగ్యంగా ఉండాలంటే సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆయుర్వేదం తప్పనిసరి అని. గుండె, థైరాయిడ్ ఒబెసిటీ డయాబెటిస్ సంబంధించిన వ్యాధులను పూర్తిగా కూడా ఆయుర్వేదంలో నయం చేసుకోవచ్చని ఆయుర్వేద డాక్టర్స్ శిరీష , కిషన్, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి, గోపాల్ యాదవ్, వెంకట్ రెడ్డి, విక్కీ, భాస్కర్ రెడ్డి ,ఆరోగ్య నిపుణులు కాలనీవాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



## జాతీయ రహదారిలో నిర్మిస్తున్న అండర్ పాస్ బ్రిడ్జి ఎత్తు పెంచాలని, ఇరువైపులా సర్వీస్ రోడ్డు వేయాలని కోరుతూ నిరసన





**పాములపాడుఫిబ్రవరి14 పల్లె వెలుగు::-** పాములపాడు మండలంలోని, పాములపాడు మరియు చెలిమిల్ల గ్రామాల మధ్య జాతీయ రహదారి 340 సి కు నిర్మిస్తున్న అండర్ పాస్ బ్రిడ్జి ఎత్తు పెంచాలని, ఇరువైపులా సర్వీస్ రోడ్డు నిర్మించాలని కోరుతూ చెలిమిళ్ళ,లింగాల గ్రామాల సర్పంచులు, సిపిఎం, ఏపీ కౌలు రైతు సంఘం, జనసేన పార్టీ నాయకులు ఈరోజు రైతులు, గ్రామస్థులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందరరేగా పాముల పాడు-చెలిమిళ్ళ గ్రామాల మధ్య నేషనల్ హైవే ఎన్ హెచ్ 340సి అండర్ పాస్ బ్రిడ్జి హైటు వెడల్పు పెంచాలని, హైవే రోడ్డు ఇరువైపులా సర్వీస్ రోడ్డులు కూడా వేయాలని డిమాండ్ చెలిమిళ్ళ గ్రామ సర్పంచ్ చంద్రారెడ్డి, లింగాల గ్రామ సర్పంచ్ బాల మల్లేశ్వర్ రెడ్డి, ఏపీ కౌలు రైతు సంఘం %డ% సిపిఎం నాయకులు టీ.వెంకటేశ్వరరావు, డి.స్వామన్న, ఎస్.బాలయ్య, ఎం.రాజు, డి. రంగస్వామి, జనసేన పార్టీ నాయకులు జి. సాయి క ృష?, శ్రీరాములు,లు వివిధ గ్రామాల రైతులతో కలిసి నిరసన దిశలో కూర్చోవడం జరిగింది. ఈ దీక్ష కార్యక్రమంలో లింగాల, చెలిమిళ్ళ, పాములపాడు గ్రామాల రైతులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

### డాక్టర్ సీ. ఉమా గౌరి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పల్లె వెలుగు: ఫిబ్రవరి 14:** పత్రికల్లో ప్రచురితమైన వార్తల నేపథ్యంలో, డాక్టర్ సీ. ఉమా గౌరి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా, ఆరోగ్య కేంద్రాలను సందర్శించి పరిశీలించారు

బస్తీ దవాఖానా, ఓల్డ్ విలేజ్, దమ్మాయిగూడ
బస్తీ దవాఖానా, రాజీవ్ గ్రుహకల్ప, దమ్మాయిగూడ
సబ్ సెంటర్, కీసర ఏ ప్రైమరీ స్కూల్, కీసర
ఆరోగ్య %డ% వెల్నెస్ సెంటర్, పల్లె దవాఖానా, కీసర

**సందర్శన సందరరేగా,** డాక్టర్ సీ. ఉమా గౌరి ఆయా ఆరోగ్య కేంద్రాల పనితీరును సమీక్షించారు, హాజరు రికార్డులు, అవుట్‌పేషెంట్ (ఓపీ) మరియు ఫార్మసీ రిజిస్టర్లను పరిశీలించారు. అలాగే, రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి అందిస్తున్న సేవల గురించి, మందుల లభ్యత గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. దీనితో మందుల సరఫరా తగినంతగా ఉందని నిర్ధారించబడింది. రోగులు కూడా మంచి వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు.అలాగే, రోగులతో సంభాషణ, సదుపాయాల భౌతిక పరిశీలన అనంతరం, ఆయా కేంద్రాల్లో ఎలాంటి లోపాలు లేవని స్పష్టంగా నిర్ధారించారు. తదనంతరం, డాక్టర్ సీ. ఉమా గౌరి, కీసరలో నిర్మాణంలో ఉన్న ఆరోగ్య %డ% వెల్నెస్ సెంటర్ (పల్లె దవాఖానా) స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా, కాంట్రాక్టర్ మరియు ఆర్‌అండ్‌బీ (రహదారి %డ% భవన విభాగం) సిబ్బందితో చర్చించారు. నిర్మాణ పనుల్లో పెండింగ్‌లో ఉన్న ఎలక్ట్రికల్ వర్క్స్, అలాగే బోరువెల్ అవసరాన్ని వారు తెలియజేశారు.

పరిశీలన సందరరేగా, పల్లె దవాఖానా కోసం కేటాయించిన భూభాగంలో ఆక్రమణ జరిగినట్లు గుర్తించబడింది. ఈ నేపథ్యంలో, డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, కీసర డివిజన్ మరియు పీహెచ్సీ కీసర వైద్య అధికారికి, ఈ అంశంపై సవివర నివేదిక ఇవ్వాలని సూచించారు.



## అల్వాల్ సిఐ రాహుల్ దేవ్ కు ఉత్తమ జాతీయ పోలీస్ అవార్డు

**అల్వాల పల్లె వెలుగు ఫిబ్రవరి 14:** అల్వాల్ సిఐ రాహుల్ దేవ్ కు ఉత్తమ జాతీయ పోలీస్ అవార్డును సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి చేతుల మీదుగా శుక్రవారం అందించబడింది. సిఐ రాహుల్ దేవ్ అవార్డ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ తనకు జాతీయ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, సిఐ రాహుల్ దేవ్, అన్నారు.



## అంకాళమ్మ వారికి విశేష పూజలు



**శ్రీశైలం ఫిబ్రవరి 14 పల్లె వెలుగు**: లోక కల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి (14.02.2025) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మవారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రక ృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రక ృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతురుజేలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన ఢమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కరా?భరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామ ృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేష అభిషేకం అర్చన ను నిర్వహించబడ్డాయి.

# రాష్ట్ర అభివృద్ధి అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రితోనే సాధ్యం..

## మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

బనగానపల్లె ఫిబ్రవరి 14 పల్లె వెలుగు  ఈ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యమని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ముదిగేడు సంజామల మధ్య 6 కి.మీ మేర రూ.12.58 కోట్ల నిధులతో 2 వరుసల ఎన్ డీ బి రహదారి నిర్మాణానికి బీసీ జనార్దన్ రెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు మూడు నెలల కాలపరిమితిలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నిర్వాకం వల్ల ఎన్ డి బి రోడ్ల పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాని పరిస్థితి నెలకుందని అయితే అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3000 కి.మీ ఎన్ డి బి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. చంద్రబాబు నాయకత్వాన్ని నమ్మి పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఎన్నికల ముందు మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా విడతల వారీగా చంద్రబాబు ఆధ్వర్యంలో పూర్తి చేస్తామని తెలిపారు. నేడు రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా పరిపాలన సవ్యంగా సాగాలన్నా, పరిశ్రమలు రావాలన్నా, టూరిజం పెరగాలన్నా అది అనుభవం గల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం లోనే సాధ్యమవుతుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాలు శాఖ అధికారులు, కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# ఊయల సేవ



శ్రీశైలం ఫిబ్రవరి 14 పల్లె వెలుగు )లోకకల్యాణం కోసం దేవస్థానం (14.02.2025) సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర?మి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయల సేవ జరిపించ బడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

# విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలి,..... ఐటీడీఏ పీవో శివప్రసాద్,

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్నులు పంపిణీ,



ఆత్మకూరు ఫిబ్రవరి 14 పల్లె వెలుగు  ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టంతో కష్టపడి చదివితే అనుకున్న ఫలితాలు సాధించి ఉజ్వల భవిష్యత్తును పొందవచ్చని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కెవి శివప్రసాద్ అన్నారు, శుక్రవారం మండలంలోని బైర్లూటి గూడెం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను ఐటిడిఏ పిఓ సందర్శించి వసతులను పరిశీలించడంతోపాటు పదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేస్తూ పరీక్ష ప్యాడ్లు పెన్నులు నోటు పుస్తకాలను 28 మంది విద్యార్థినీలకు అందజేశారు, ఈ సందరరేగా పిఓకేవి శివప్రసాద్ మాట్లాడుతూ విద్య అనేది కేవలం ధనికులకే కాదని పేద మధ్య తరగతి అడవి బిడ్డలతో పాటు అన్ని వర్గాలకు కూడా న్యాయమైన విద్యనందించాలనే సంకల్పంతో గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు, వీటి ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వసతులను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు, ప్రధానంగా పదవ తరగతి పరీక్షలు సమీపిస్తుండడంతో విద్యార్థులు అధైర్య పడకుండా ఆలోచనతో చదవాలని సూచించారు, పదవ తరగతి పరీక్షలు అంటేనే విద్యార్థులు భయాందోళన చెందకుండా ఇచ్చిన నష్టపత్రాలన్నీ చదివి వచ్చిన వాటికి సమాధానం రాయాలంటూ పలు సూచనలు చేశారు, కష్టం అను కోకుండా ఇష్టంతో కష్టపడి చదివితే అనుకున్న ఫలితాలు సాధించవచ్చు అన్నారు, కార్పొరేట్ పాఠశాలలకు దీటు నాణ్యమైన విద్యతో పాటు వసతి పౌష్టికాహారం గురుకుల పాఠశాలలో అందించడం జరుగుతుందన్నారు, ఉపాధ్యాయులు కూడా 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి 100% ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది షేక్ ఖజా,రాజేశ్వరి, పాల్గొన్నారు,

# సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ కిషోర్



ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 14 పల్లె వెలుగు సమాచార హక్కు చట్టం 2005 గురించి అవగాహన సదస్సు కార్యక్రమం శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జరిగింది ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ పి కిషోర్ హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి క్లుప్తంగా వివరంగా వివరించారు ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టం 2005 అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ మే బర్లు మరియు సచివాలయం సిబ్బంది మున్సిపల్ సిబ్బందికి తెలిపారు ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి సమాచార చట్టం గురించి వివరించారు ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రాణమ్మ అకౌంటెంట్ నాగేంద్ర ఇన్చార్జి మేనేజర్ జిలాని మరియు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఆళ్లగడ్డ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## పాల్గొనున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఆళ్ళగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 14, పల్లె వెలుగు ఆళ్ళగడ్డ మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక శనివారం స్థానిక టిడ్కో గృహ సముదాయంలో నిర్వహిస్తున్నారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పాల్గొంటారు. ఉదయం 10. 30 నిమిషముల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వ్యక్తిగత సిబ్బంది తెలిపారు.

# డోన్ డివిజన్ ఉపవిద్యాశాఖాదికారిగా విధులలో చేరిన వెంకట రామిరెడ్డి



డోన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 14 డివిజన్ఉపవిద్యాశాఖాదికారిగా కోయిలకుంట్ల మండల విద్యాశాఖాధికారిగా పనిచేస్తున్న కే . వెంకట రామిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందరరేగా డోన్ మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్, మండల విద్యాశాఖాధికారి 2 రామనరసప్ప, సంజామల మండల విద్యాశాఖాధికారి రాజన్న , కోయిలకుంట్ల మండల విద్యాశాఖాధికారి 2 వెంకట సుబ్బయ్య ,నెహ్రూ నగర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు, పాత పేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డితో పాటు యూటీఎఫ్ నాయకులు ఎన్ ఎస్ బాబు ,మాణిక్యం శెట్టి, లక్ష్మీ నాయక్, బివై సుబ్బారాయుడు, తదితరులు శాలువా కప్పి పూలమాలతో సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ 17.3.2025 నుండి జరుగబోయే 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని, 100 రోజుల యాక్షన్ ప్లాన్ సక్రమంగా అమలు చేయాలని, క్లస్టర్ మీటింగ్ లకు ఉపాధ్యాయులు 100 శాతం హాజరు కావాల్సిందిగా, ఎప్పటి సిలబస్ పూర్తి చేయాలని, 1నుండి 9తరగతుల విద్యార్థులకు కూడా వార్షిక పథకం ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని తెలిపారు.

# శిరస్త్రాణం భారం కాదు... బాధ్యత...

### శిరస్త్రాణం ప్రాణం కాపాడే అస్త్రం ..
### "హెల్మెట్ పెట్టు చాక్లెట్ పట్టు "
### వినూత్న శైలిలో శిరస్త్రాణ అవగాహన




విజయవాడ, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 14: పల్లె వెలుగు శిరస్త్రాణం ధరించటం భారం కాదని, అది బాధ్యతని, ప్రాణాలు కాపాడడంలో హెల్మెట్ అస్త్రం వంటిదని ఉప రవాణా కమిషనర్ ఎ. మోహన్ అన్నారు. స్థానిక బందరు రోడ్డులోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం సమీపంలోని పెట్రోల్ బంకు దగ్గరలో వాహనదారుల భద్రత కోసం రవాణాశాఖ అధికారులు శిరస్రాణం ధారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ప్రారంభించారు. విభిన్న శైలిలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో హెల్మెట్ ధరించిన ప్రతి ఒక్కరికి అధికారులు చాక్లెట్లను పంపిణీ చేశారు. "హెల్మెట్ పెట్టుకో చాక్లెట్ పట్టుకో అని నినాదంతో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉప రవాణా కమిషనర్ ఎ. మోహన్ హాజరయ్యారు. ఈ సందరరేగా ఎ. మోహన్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, తద్వారా ప్రమాదాల కొని తెచ్చుకుని వ్యక్తిగతంగా కుటుంబపరంగా ఇబ్బందులు పడటం చేయొద్దన్నారు. ఒక చిన్న నిర్లక్ష్యం వాహనదారులతోపాటు కుటుంబ సభ్యుల జీవితాలను సైతం అస్తవ్యస్తంగా మారుస్తుందన్నారు. డ్రైవింగ్ సమయంలో హెల్మెట్ ధరించకపోవడంతో రోడ్డు ప్రమాదాలకు గురైన వారిలో సంవత్సరానికి వందల సంఖ్యలో మృత్యువాత పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం వలన ప్రాణాలకు ఒక రక్షణ కవచంగా ఉంటుందన్నారు. ప్రమాద సమయంలో మన ప్రాణాలకు అస్త్రంలా ఉపయోగపడుతుందన్నారు. చాలామంది వాహన చోదకులు తమకు ఎటువంటి ప్రమాదం జరగదని భావిస్తుంటారని కానీ మీరు సక్రమమైన విధానంలో వాహనం నడుపుతున్నప్పటికీ ఎవరైనా నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలలో సైతం ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. సమాజంలో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయినప్పుడు తమ సంతానం విద్యకు దూరమై ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఘటనలు ప్రతి ఒక్కరం వింటున్నామన్నారు. అటువంటి విపత్కర పరిస్థితులు వాహన చోదకుల కుటుంబాలకు ఏర్పడకూడదంటే ప్రతి ఒక్కరూ తమ కుటుంబం కోసమైనా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు తనను నమ్ముకున్న వారికి జీవితాంతం తోడుగా ఉండి వారి భవిష్యత్తు జీవితం ఉన్నత స్థాయిలో చూడాలనుకుంటే హెల్మెట్ ధారణ తప్పనిసరిగా పాటించాలన్నారు. హెల్మెట్లు అసౌకర్యాన్ని కలిగిస్తాయి, హెల్మెట్ పెట్టుకోవడం వల్ల జుట్టు చిట్లిపోతుంది వంటి అసంబద్ధ వాదనలను నమ్మకుండా ప్రతి ఒక్కరూ తమ ప్రాణం తెలుసుకోవాలన్నారు. ప్రమాదం జరిగినప్పుడు మీ తలను రక్షించుకోవడం హెల్మెట్ యొక్క ప్రాథమిక విధి అన్నారు. ప్రమా దంలో వాహనదారుడు రోడ్డుపై పడిపోవడం లేదా ఢీకొన్నప్పుడు కలిగే ప్రభావాన్ని తట్టుకు నేలా హెల్మెట్ ఉపయోగపడుతుందన్నారు. తల పుర్రె పగుళ్లు లేదా మెదడు దెబ్బతినడం వంటి తీవ్రమైన తల గాయాల కాకుండా కాపాడుతాయన్నారు. మీరు ధరించే హెల్మెట్ వలన మీ కుటుంబ సభ్యులను కూడా రక్షిస్తుందనే నిజాలను దృష్టిలో పెట్టుకో వాలన్నారు. హెల్మెట్ ధరించని వాహనదారులకు రోడ్ల పైకి ప్రవేశం లేదని చెప్పారు. హెల్మెట్ ధరించని వాహన చోదకులపై కేసులు నమోదు చెయ్యడం లైసెన్స్ రద్దు చేయడం జరుగు తుందన్నారు. ఆర్టీవోలు ఆర్ ప్రవీణ్, కే వెంకటేశ్వరరావు, వాహన తనిఖీ అధికారులు వి. పద్మాకర్, ఎ. ఉదయ శివప్రసాద్, డీవి రమణ, బి. శ్రావణి, గీతాంజలి, ప్రియదర్శిని, కెవి రవిగోపాల్, బి ఉమ మహేశ్వరరావు, లాజర్ బాబు, రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు యం. రాజుబాబు, కార్యాలయ పరిపాలన అధికారులు సత్యనారాయణ, గవర్న మెంట్ నర్సిం గ్ కాలేజ్ ఎన్. ఎస్. ఎస్. కోఆర్డినేటర్ శ్రీదేవి మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు ప్లేట్లు గ్లాసులు అందజేసిన లెక్చలర్ సురేష్ బాబు.



నందికొట్కూర్ ఫిబ్రవరి 14 పల్లె వెలుగు నందికొట్కూరు పట్టణంలోని ఏబీఎన్ పాలెం నందు ఉన్న 20వ అంగన్వాడి కేంద్రం నందు శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్న భాస్కరపురం గ్రామానికి చెందిన సురేష్ బాబు అంగన్వాడి కార్యకర్త బి వెంకటమ్మ సమక్షంలో 20 మంది చిన్నారులకు ప్లేట్లు గ్లాసులు అందజేశారు. అనంతరం ఆయన చిన్నారులతో ముచ్చటిస్తూ కేంద్రం నందు అందుతున్న పౌష్టిక ఆహార విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా చిన్నారులు ఆంగ్ల పదములు ఉపయోగిస్తూ చెప్పే పదాలను చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. బాగా చదువుకోవాలని, టీచర్లు చెప్పింది వినాలని, క్రమం తప్పకుండా కేంద్రాలకు రావాలని చిన్నారులకు ఆయన సూచించారు. అనంతరం అంగన్వాడి టీచర్ వెంకటమ్మ మాట్లాడుతూ తమ కేంద్రం నందు చిన్నారులకు గ్లాసులు ప్లేట్లు ఇవ్వడం అభినందించ తగిన విషయమని, అందుకు అంగన్వాడి చిన్నారుల తరపున ఆమె లెక్చరర్ సురేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నిమ్మకాయల మోహన్, నాయకులు అడివప్ప, తెలుగు యువత పట్టణ నాయకులు ప్రేమ్ కుమార్, లాలు ప్రేమ్, చిన్న వంశీ, గుండెపోగు ప్రకాశం అంగన్వాడి ఆయా నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

# బెల్లపు ఊట ధ్వంసం.... కేసు నమోదు,

## మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన,





ఆత్మకూరు ఫిబ్రవరి 14 పల్లె వెలుగు  నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి బట్టీలతో పాటు తయారీకి సిద్ధంగా ఉన్న బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సీఐ కిషోర్ కుమార్ తెలిపారు, ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని సిద్దాపురం గ్రామ సమీప అడవి ప్రాంతంలో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించడం జరిగిందన్నారు, ఈ దాడుల్లో నాటు సారా బట్టితో పాటు తయారీకి సిద్ధంగా ఉన్న 1200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి కేసు నమోదు చేశామన్నారు, అలాగే మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలపై పట్టణంలోని పద్మావతి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు, విద్యార్థులు మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాల మోజులో పడి బంగారు లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు, విద్యార్థులు మత్తు మాదకద్రవ్యాల వినియోగాన్ని ఫ్యాషన్ హుందాతనంగా భావిస్తూ విచ్చలవిడిగా వాడుతూ మత్తులో మునిగి తేలుతున్నా రాని అన్నారు, మత్తు మాదక ద్రవ్యాల పై వాడకం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కలిగి ఉండి వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు వివరించామన్నారు, ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది పద్మావతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

# నిస్వార్థ ప్రజా సేవకుడు దామోదరం సంజీవయ్య

## ఎమ్మెల్యే గిత్త జయసూర్య



నందికొట్కూరు ఫిబ్రవరి 14 పల్లె వెలుగు బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ కోసం కృషి చేసిన నిస్వార్థ పాలకుడు దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శుక్రవారం నందికొట్కూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందరరేగా నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య ఆయన చిత్ర పటానికి పులమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అని అన్నారు. ఆయన రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి దళిత, బడుగు బలహన వర్గాల ప్రజలకు అండగా నిలిచారన్నారు. ఆయనను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్రమణ్యం శర్మ, మున్సిపల్ కమిషనర్ బేబీ, తాసిల్దార్ శ్రీనివాసులు, ఏవో షేక్షావలి ,రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు మాంఢ్ర సురేంద్రనాథ్ రెడ్డి, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, భాస్కర్ రెడ్డి, మైనార్టీ నాయకులు షకీల్ అహ్మద్, టిడిపి నాయకులు రుద్రవరం ఆర్,సురేష్ , నిమ్మకాయల మోహన్ ,పగడం సోమశేఖర్, తెలుగు యువత నాయకులు ప్రేమ్ కుమార్, ప్రేమ్ లాల్ ,చిన్న వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మానంద ఆచారి కి అంబేద్కర్ సేవా రత్న పురస్కారం

బనగానపల్లె ఫిబ్రవరి 14 పల్లె వెలుగు  పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పి ఎస్ ఎస్ సొసైటీ అధ్యక్షుడు బత్తుల సంజీవరాయుడు నిర్వహించిన కార్యక్రమంలో జె కె ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా రత్న పురస్కారంతో సత్కరించారు త ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మొహమ్మద్ గౌస్ పిఎస్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు బత్తుల సంజీవరాయుడు లెక్చరర్స్ రామకృష? ఉమామహేశ్వర్ రెడ్డి వరలక్ష్మి బనగానపల్లె సీనియర్ న్యాయవాది ఏం రఘురాం రెడ్డి జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు అమిర్ భాష మొదలగువారు బ్రహ్మానంద చారిని ఘనంగా సన్మానించారు తనకు పురస్కారం ఇచ్చిన సంజీవరాడికి బ్రహ్మానంద చారి కృతజ్ఞతలు తెలిపారు బ్రహ్మానంద చారి మాట్లాడుతూ నేను చదివినప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పురస్కారం అందడం చాలా సంతోషమని ప్రజల విద్య ఆరోగ్యసంక్షేమముసంబంధించి1200సేవాకార్యక్రమాలుచేసినట్లు బ్రహ్మానంద చారి తెలిపారు




# మున్సిపల్ కమిషనర్ను కలిసిన మన్నె సుబ్బారెడ్డి



పల్లె వెలుగు ఫిబ్రవరి 14 డోన్ పట్టణంలో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు వారి కార్యాలయం నందు డి ఈ ని, ఏ ఈ ని అదేవిధంగా మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కమిషన్ ని మరియు మున్సిపల్ చేర్మెన్ సప్తశైలా రాజేష్ ని సంబంధిత అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి నిన్నటి రోజు జరిగిన శ్రీశ్రీశ్రీ షిరిడి సాయిబాబా మందిరం సాయిబాబా విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవమునకు సహకరించినందుకు వారికి అభినందనలు తెలిపిన శ్రీ షిరిడి సాయిబాబా కమిటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళీకృష? గౌడ్, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, కందుకూరు పార్థసారథి , కొండా సురేష్ , అడ్వకేట్ ఆలా మల్లిఖార్జున రెడ్డి , ఈ.శ్రీరాములు

# నాటు సారా స్వాధీనం వ్యక్తి అరెస్ట్.

## ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు.



నందికొట్కూర్ ఫిబ్రవరి 14 పల్లె వెలుగు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాబడిన సమాచారం మేరకు శుక్రవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో నందికొట్కూరు సర్కిల్ ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు మరియు జిల్లా ఎనోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ కృష? జరిపిన ముక్కుమ్మడి దాడిలో నాటు సారా కలిగి విక్రయిస్తున్న స్వాములు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద పది లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు . అతనిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సిఐ రామాంజనేయులు తెలిపారు. ఈ దాడుల్లో జిల్లా ఎనోర్స్మెంట్ మరియు నందికొట్కూర్ ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ సిబ్బందిపై క్రమ శిక్షణ చర్యలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

వైయస్సార్ జిల్లా, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 14:పల్లె వెలుగు జిల్లాలో నాలుగు డివిజన్ల పరిధిలోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న రెవెన్యూ సిబ్బంది పై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడుతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ సంబంధిత విషయాలు,మ్యుటేషన్, తదితర సమస్యలు పరిష్కరించడంలో ఆర్ఐలు, వీఆర్వోలు, సర్వేయర్లు అవినీతికి పాల్పడుతున్నట్లు ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులు అందిన మేరకు ఈ క్రింది తెలిపిన 20 మంది సచివాలయ రెవెన్యూ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. వారిపై క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

1.బద్వేల్ మండలం, తిప్పనపల్లి సెక్రటేరియట్, విఆర్ఓ సాలమ్మ 2. చక్రాయపేట మండలం,సురభి సెక్రటేరియట్, సర్వేయర్ విజయ్ కుమార్ 3. దువ్వూరు మండలం, దువ్వూరు, వీఆర్వో కే మునిస్వామి 4. దువ్వూరు మండలం, ఇడమదాక,విఆర్ఓ టి. హరి యాదవ్ 5. జమ్మలమడుగు మండలం ,బి బొమ్మపల్లి, వీఆర్వో ఏ భీమన్న 6. కడప మండలం, మామిళ్ళపల్లి,విఆర్ఓ ఎస్ జహీర్ అబ్బాస్

7. కడప మండలం, హుక్కాయిపల్లి,విఆర్ఓ శ్రీనివాసులు

8. కలసపాడు మండలం, ఇ.రామాపురం, వీఆర్వో ఎ కొండయ్య 9. కలసపాడు మండలం, పిడుగుపల్లి, విఆర్ఓ ఆనందరావు 10. కలసపాడు మండలం, పిడుగుపల్లి, ఆర్ఐ కె చంద్రశేఖర రావు 11. కమలాపురం మండలం, కోగటం, ఆర్ఐ అర్జున్ 12. కమలాపురం మండలం, లేతపల్లి, విఆర్ఓ బి చిన్న వెంకట రామన్న 13. మైదుకూరు మండలం, ఆదిరెడ్డిపల్లి, విఆర్ఓ బి మధు దేవిడ్ 14. మైలవరం మండలం, తలమంచి, పట్నం వీఆర్వో టి ఓబులేసు 15 రాజుపాలెం మండలం, టంగుటూరు,వీఆర్వో సరళ 16. వల్లూరు మండలం, వల్లూరు, వీఆర్వో ఖాజా మొహిద్దీన్ 17. వేంపల్లి మండలం,రామిరెడ్డిపల్లి, విఆర్ఓ ఓభయ్య 18. ఒంటిమిట్ట మండలం, మంటపంపల్లి, విఆర్ఓ వై శ్రీనివాసులు

19. వేంపల్లి మండలం, కథలూరు, సర్వేయర్ కె బ్రహ్మయ్య 20. వేంపల్లి మండలం, వేంపల్లి, సర్వేయర్ పి బ్రహ్మకుమారెడ్డి.

## నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా దామోదర్ సంజీవయ్య జయంతి వేడుకలు

### -పేద దళిత వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు



నంద్యాల క్రైమ్. ఫిబ్రవరి 14 .పల్లె వెలుగు :నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ గారి ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ %చీ%.యుగంధర్ బాబు గారి ఆధ్వర్యంలో దామోదర్ సంజీవయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ గారు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య జీవిత ప్రస్థానం ఆద్యంతం స్ఫూర్తిదాయకం, ఆదర్శనీయమన్నారు. దామోదరం సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14వ తేదీన కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలోని పెద్దపాడులో జన్మించారని, దామోదరం సంజీవయ్య చదువుతోపాటు సాహిత్య, సాంస్కృతిక రంగాలలోనూ రాణించారన్నారు. రాష్ట్ర మంత్రిగా, ఆంధ్ర రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా సేవలు అందించారని కొనియాడారు. చిన్న వయసులోనే ముఖ్యమంత్రి పదవిని అలంకరించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. వితంతువులు, వృద్ధులకు పింఛన్ ఇచ్చే విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టడానికి, ప్రజల ఇబ్బందులు తొలగించడానికి ఏ.సి.బి. వ్యవస్థను దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏపీ లో స్థాపించారన్నారు. నిజాయితీగా ప్రజలకు సేవలందిస్తూ ప్రజాహిత పాలన కోసం అనేక సంస్కరణలు అమలు చేశారని వివరించారు. ప్రజా సంక్షేమం అమలులో అందరి మన్ననలను పొందారన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తో పాటు రిజర్వు ఇన్స్పెక్టర్ మంజునాథ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్మరనీయుడు దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య

### తహశీల్దార్ శ్రీనివాసులు

నందికొట్కూరు ఫిబ్రవరి 14 పల్లె వెలుగు : రాష్ట్రంలో అగ్రవరా?ల కూడా అభిమానించే విధంగా మార్చుకున్న నాయకుడు, రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్మరనీయుడుగా నిలిచిపోయిన నాయకుడు దామోదరం సంజీవయ్య అని నందికొట్కూరు తహశీల్దార్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో దివంగత ముఖ్యమంత్రి, దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దామోదరం సంజీవయ్య 104 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ అగ్రవరా?ల నాయకులను కూడా రాజకీయంగా ఎదిగేలా చేసి వారు కూడా అభిమానించే నేతగా మలుచుకున్న నాయకుడు దామోదరం సంజీవయ్య అని పేర్కొన్నారు. 1955 లో దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రి గా పని చేశారన్నారు. ఈయన రాష్ట్రంలో దళితులకు భూమి పంపిణీ పథకానికి ఆయన శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎస్సి, ఎస్టీ, బీసీ లకు హాస్టల్స్, కార్పోరేషన్ లను ఏర్పాటు చేశారన్నారు. నేడు ఆయన చేసిన కృషి వల్లనే ఎస్సిలను సమాజంలో ఎదిగేలా చేశారన్నారు. సమర్ధత, నిజాయితీ, ఇతరులపట్ల చూపించిన నాయకుడు ఆయనే అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకొని దళితుల అభివృద్ధి కి పాటుపడాలన్నారు. నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రమణ్యం, అర్బన్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డిలు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తోళ్ల పల్లి రవి, దేవి శ్రీ ప్రసాద్, నాయకులు రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్ , రాజు, జయరాముడు, బండి జయరాజ్, తమ్మడపల్లి ఏసేపు, తమ్మడపల్లి విక్టర్, అశోక రత్నం, లాలూ రవిశంకర్ వరప్రసాద్, టీడీపీ రాష్ట్ర మైనార్టీ నేత షకీల్ అహ్మద్, అడ్వకేట్ బర్న బస్, డా వనజ, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## మాజీ సిఎం సంజీవయ్య ఆదర్శప్రాయుడు

### - ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.తులసిరెడ్డి



వేంపల్లె .పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 14:-: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం దామోదరం సంజీవయ్య ఆదర్శప్రాయుడని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ సంజీవయ్య అసలు సిసలైన కాంగ్రెస్ వాది అన్నారు. 38 ఏళ్ల ప్రాయంలోనే ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినట్లు తెలిపారు. కాంగ్రెస్ దళిత పక్షపాతి అని చెప్పేందుకు సంజీవయ్య ఉదంతమే చక్కటి నిదర్శనమన్నారు. నిజాయితీ, నిరాండబరుడని తులసిరెడ్డి కొనియాడారు. ద్రువకుమార్ రెడ్డి, సుబ్రమణ్యం, రామకృష?, బాబు, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, వేమారాజా, వేమయ్య, వెంకటేష్, బాషా, రవి, రమణ, నాగరాజు, మదార్, వినయ్, బద్రీనాథ్ పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో ప్రత్యేక ఏర్పాట్లకు చర్యలు

### -విద్యుత్, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, భద్రత ఏర్పాట్లపై మార్గదర్శకాలు
### -రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



అమరావతి . ఫిబ్రవరి 14 .పల్లె వెలుగు

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నెల రోజులపాటు ఉపవాస దీక్షలకు, ప్రార్థనలకు సంబంధించి మసీదులు, ఈద్గాలు, తదితర ముస్లిం ప్రార్థన మందిరాల వద్ద ప్రత్యేకమైన ఏర్పాట్లకు సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. అమరావతిలో శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులకు,వక్ఫ్ బోర్డు, అన్ని ప్రభుత్వ శాఖల విభాగాల అధిపతులకు జారీ చేయబడిన మార్గదర్శకాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. రంజాన్ మాసంలో ప్రభుత్వం నిర?యించిన మేరకు మార్చి 2వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రభుత్వ శాఖల్లో పని చేసే ముస్లిం ఉద్యోగులందరూ సాయంత్రం ఒక గంట ముందుగానే మతపరమైన ఆచారాలను నిర్వహిం చుకోవడం కోసం బయటకు వెళ్లేందుకు సడలింపు ఉత్తర్వును అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్యం, భద్రతా చర్యలలో భాగంగా పురపాలక శాఖ, పంచాయతీరాజ్ శాఖ విభాగాలు సంయుక్తంగా ఆరోగ్య జాగ్రత్తలు అమలు చేయాలని, పారిశుద్ధ్యం, భద్రతా ప్రమాణాలు పాటించాలని మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందన్నారు. మసీదులు, ఈద్గాలు, ముస్లింలు నివసించే ప్రాంతాలలో నిరంతరాయంగా మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా ఉండేటట్టుగా క్షేత్రస్థాయిలో పగడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందన్నారు. రంజాన్ సందర్భంగా నెల రోజుల వ్యవధిలో జరిగే శుభరాత్రులు, సహేరీ సమయాలలో దుకాణాలు, కూరగాయల మార్కెట్లు, హెూటళ్లను తెరిచి ఉంచేందుకు అనువుగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడం కోసం పోలీస్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. జిల్లాల స్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ఏర్పాట్ల కల్పనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేసేందుకు మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మసీదులో ఏర్పాట్లకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని మార్గదర్శకాలను ప్రభుత్వం తరపున పంపించడం జరిగిందని, రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిమ్ సమాజానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అన్ని సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి ఫరూక్ తెలిపారు

## కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట

### - ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తాం
### - టిడిపి నేత రఘునాథ్ రెడ్డి

వేంపల్లె పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 14: రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు ఆ పార్టీ మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీవృషభాచలేశ్వర స్వామి దేవస్థానం తారు రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపాగ్ని నది ఒడ్డున వెలసిన శ్రీవృషభాచలేశ్వర స్వామి దేవస్థానానికి వెళ్లేందుకు తారురోడ్డు నిర్మాణం కోసం ఈప్ గ్రాంట్ కింద రూ.కోటి 19 లక్షల మేర నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. వేగవంతంగా పనులను పూర్తి చేసి, దేవస్థానానికి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన అభివృద్ధి పనులను తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ డీఇ సుధాకర్ రెడ్డి, ఏఇ శ్రీనివాసులు, ఆలయ ఇఓ విశ్వనాథరెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్డి, సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, వెంకట్రామిరెడ్డి, జగన్నాథరెడ్డి, పివి రమణ, ఎద్దుల కొండ్రాయుడు, యువనేత రజనీకాంత్ రెడ్డి, నాయకులు బాలకృషా?రెడ్డి, వేమాకుమార్, మడక శ్రీను, షరీఫ్, బిజెపి నాయకురాలు సుష్మా, అర్చకులు హరిప్రవీణ్, శేషగిరిరావు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీతి నిజాయితీకి మారుపేరు

### -దామోదరం సంజీవయ్య
### -వృద్ధులకు పింఛన్ పథకం తీసుకొచ్చిన మహనీయుడు
### -కర్నూల్ జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు నామకరణం చేయాలి
### -దామోదరం సంజీవయ్య పేరుతో శృతి వనం ఏర్పాటు చేయాలి
### -జె లక్ష్మీ నరసింహ యాదవ్

కర్నూలు ప్రతినిధి. ఫిబ్రవరి 14 . .పల్లె వెలుగు :శుక్రవారం పాణ్యం నియోజకవర్గ నంద్యాల చెక్ పోస్ట్ సమీపంలో ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి వర్యులు అధ్యక్షులు దామోదర సంజీవయ్య జయంతి సందర్భంగా నంద్యాల చెక్ పోస్ట్ నందు ఉన్న సంజీవయ్య విగ్రహానికి నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు జె.లక్ష్మీనరసింహ యాదవ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం నంద్యాల డీసీసీ లక్ష్మీనరసింహ యాదవ్ మాట్లాడుతూ అయన జయంతిని పురస్కరించుకొని శిరిడిసాయి వృద్ధాశ్రమం లో జయంతి వేడుకలను వృద్ధుల సమక్షంలో జరుపుకోవడం జరిగింది. దామోదర సంజీవయ్య నీతి నిజాయితీ కి నిలువుటద్దంలాంటివాడు. వృద్దశ్రమంలో ఉన్న వారు తన తల్లిలాగ ఎవరు బాధపడకూడదని కోరుకొనే వ్యక్తి దామోదర సంజీవయ్య . పింఛన్ పథకాన్ని తీసుకోచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఈరోజు వృద్దులు పింఛన్ తీసుకుంటున్నారంటే ఆయన పుణ్యమే. దామోదర సంజీవయ్య ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు తన తల్లి ఎంతో బాధపడుతుందని వృద్దులకు పింఛన్ సౌకర్యం దూర దృష్టితో ఈ పథకాన్ని తీసుకురావడం జరిగింది. అదే విధంగా పేదలందరికి మరియు కార్మికులకు కూడ ఎన్నో చట్టాలు తీసుకురావడం జరిగింది. ఎస్సీ ఎస్టీ మైనారిటీ వారికి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకోని వచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. అయన చేసిన సేవలను ఈరోజు మనమందరం కొనియాడాలి. ఈరోజు ఆయన ఇంటిని మనం గమనిస్తే బాధకలుగుతుంది. ఈరోజుల్లో ముఖ్యమంత్రి అయ్యిన వారిని గమనిస్తే వందల కోట్లతో ఇల్లు నిర్మించుకోవడం మనం చూస్తున్నాము. ఈరోజు మనం దామోదర సంజీవయ్యని గమనిస్తే ఎంత నిజాయితీ పరుడో అర్థమవుతుంది. కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు అయన మీద కొంతమంది ఆరోపణలు చేస్తున్నప్పుడు ఒక నిజానిర్ధరణ కమిటీ వేసినప్పుడు తన ఊరికీ వచ్చినప్పుడు తన తల్లి కట్టెల పొయ్యిమీద వంట వండుతుంటే ఇంటికి వచ్చిన వారిని చూసి తన తల్లి తన కొడుకుకు పెద్ద ఉద్యోగం వచ్చిందా లేకపోతే గ్యాస్ పొయ్యి ఏమైనా కొనిస్తారని అని నిజానిర్ధారణ కమిటి వారిని అడగడం జరిగింది. అలాంటి వ్యక్తిని ఈరోజు మనం మరచిపోయే కాలం వచ్చింది. నీతి నిజాయితీ కలిగిన అలాంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని అయన సిద్ధంతాల కోసం మనమందరం కలిసి పని చేయాలి. అయన యొక్క వారసులమైన మనం కూడ అయన యొక్క విలువలను సిద్దాంతాలను మనం కాపాడాలి ఈరోజు లాస్ట్ కు దామోదర సంజీవయ్యను కేవలం దళిత వర్గానికి మాత్రమే చిత్రికరించడం జరిగింది. అయన ఒక దళిత వర్గానికే కాకుండా ఈ దేశానికి మరియు అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గా రెండు సార్లు పని చేసాడు.ఇటువంటి వ్యక్తిని ఒక వర్గానికి మాత్రమే చిత్రికరించడం చాల బాధగా ఉందన్నారు. ఈదేశం యాయత్తు ప్రపంచమంత అయన సేవలను అందించిన వ్యక్తిగా ఈరోజు మనం ఆయనను కొనియాడాలి.అలాంటి వ్యక్తి కి ఆంధ్రప్రదేశ్ లో స్మృతి వనం 10 ఎకరాలలో కర్నూల్ లో ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. అదే విధంగా కర్నూల్ జిల్లాకు కూడ దామోదర సంజీవయ్య పేరు పెట్టాలని ఎప్పటి నుంచో లక్ష్మీనరసింహ యాదవ్ డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కర్నూల్ కు దామోదర సంజీవయ్య పేరును నామకరణం చేయాలని నంద్యాల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. అదే విధంగా తన స్మృతి వనం ఉంటే తన సొంత ఇల్లు కూడ కట్టుకోలేని స్థితి లో ఉన్నపుడు ప్రభుత్వం అలాంటి నీతి నిజాయితీ పరులకు ఒక గుర్తింపు ఇస్తే భవిష్యత్ లో యువతరం వారు కూడ ఆదర్శం గా తీసుకొనే అవకాశం ఉంటుందని లక్ష్మీనరసింహ యాదవ్ గారు అయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నావారు.జిల్లా ఉపాధ్యక్షులు ఉన్నిగొండ్ల జనార్దన్,పీసీసీ మెంబర్ బాలస్వామి, మైనారిటీ జిల్లా అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రజాక్ వలి, అసంఘటీత కార్మికుల జిల్లా అధ్యక్షులు పఠాన్ అభిబ్ ఖాన్, ఓర్వకల్ మండలం అధ్యక్షులు విశ్వేశ్వర్ రెడ్డి కల్లూరు మండలం అధ్యక్షులు చిన్నయ్య, మధు, ఖాజ భాష, పాల్గొన్నారు.



## మేడారం జాతరలో చైన్ స్నాచర్స్ దొంగలు హల్ చల్



ములుగు జిల్లా బ్యూరో: ఫిబ్రవరి 14 పల్లె వెలుగు మేడారం జాతరలోచైన్ స్నాచర్లు రెచ్చిపోతున్నారు. మినీ మేడారం జాతరకు వచ్చే భక్తులను టార్గెట్ గా చేసుకొని చైన్ స్నాచర్లు భక్తుల బంగారంపై కన్నేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధాప్యంలో ఉన్న ముసలివారిని టార్గెట్ గా చేసుకొని వారి మెడలోని బంగారాన్ని అపహరిస్తున్నారు. అటువంటి ఘటనే గురువారం రోజున వనదేవతల గద్దెల వద్ద చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రోల్లకల్లు గ్రామానికి చెందిన సోల్తీ పుష్మమ్మ (70) అమ్మవార్ల దర్శనానికి క్యూలైన్లో నిల్చని ఉండగా అకస్మాత్తుగా వెనుక నుండి తన మెడలోని పుస్తెల తాడును ఒక మహిళ కత్తిరించి దొంగతనానికి పాల్పడింది. అయితే వెంటనే అప్రమత్తమైన పుష్మమ్మ ఆమెను పట్టుకోగా ఆ మహిళకు సంబంధించిన మరొక వ్యక్తి వచ్చి ఆమెను బలవంతంగా విడిపించడంతో దొంగతనానికి పాల్పడిన మహిళా పారిపోయింది. అయితే అక్కడే ఉన్న కొంతమంది భక్తులు దొంగతనానికి పాల్పడిన మహిళను తప్పించడానికి సాయపడిన వ్యక్తిని పట్టుకొని స్థానిక కంట్రోల్ రూమ్ లో అప్పచెప్పారు. అయితే పుష్మమ్మ తన మెడలోని మూడు తులాల బంగారు తాడులో కొంత పోయినట్టుగా ఆ మహిళ రోధించింది. మహా జాతరలో మాత్రమే దొంగల తనాలు జరుగుతాయ నే నమ్మకంతో భక్తులు మెడలో బంగారము వేసుకొని రావడంతో అది గమనించిన దొంగలు అదను చూసి ఈ బీభత్సవానికి పాల్పడ్డారు.కానీ మినీ మేడారం జాతరలో కూడా దొంగలు దొంగతనానికి పాల్పడుతుంటుంటే భక్తులు భయాందోళనకి గురవుతున్నారు.

## ప్రజల నివాసాల మధ్య ఏర్పాటు చేసిన దుకాణాన్ని వేరే చోటికి మార్చాలి.

### తాసిల్దార్, ఎక్సైజ్ కార్యాలయాల ముందు కాలనీవాసులు ధర్నా
### ప్రజలకు ఇబ్బందిగా మారిన మద్యం దుకాణాన్ని మార్చాలి.
### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురామమూర్తి.

నందికొట్కూర్ ఫిబ్రవరి 14 పల్లె వెలుగు మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు కాలనీ వాసులు మరియు పట్టణ వ్యాపార సముదాయ నిర్వాహకులు మరియు కాలనీ ప్రజలు తమ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని ఎత్తివేసి మరొక చోటికి తరలించాలని శుక్రవారం పట్టణంలోని ఎక్సైజ్ మరియు తాసిల్దార్ కార్యా లయం ముందు కాలనీవాసులు సిపిఐ నాయకులు వి రఘు రామ్మూర్తి తో కలిసి ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, సిపిఐ నాయకులు రఘురామమూర్తి నిత్యం ప్రజల రాకపోకలు మరియు దేవాలయాలు మరియు మసీదులు పాఠశాల చెంతన నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తక్షణమే అక్కడి నుంచి తరలించాలని వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విచారించి పరిశీలించి ఉన్నతాధికల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని ఎక్సైస్ సీఐ రామాంజనేయులు, తహశీల్దార్ శ్రీనివాసులు కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## మహా కుంభమేళాలో పాల్గొన్న మల్కాజ్గిరి శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి మమత దంపతులు

మల్కాజ్గిరి పల్లె వెలుగు ఫిబ్రవరి 14: యూపీలో జరుగుతున్న మహా కుంభమేళా లో మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మమతా దంపతులు మరియు మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి లో పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com